www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

2లో. | బుధవారం 28- 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 252 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

అవినీతిలో మునిగిన

## బిఆర్ఎస్ నేతలు

నీతులు పలికితే
జనం నమ్మరు
లీక్కర్ కవిత ఎవరికి నీతులు
చెబుతారు
మండిపడ్డ బిజెపి నేత
ఎన్విఎస్‌వీస్ ప్రభాకర్

2వ పేజీలో..

TV3 CHANNEL

అసత్య ప్రచారాల్లో

## ఆరితేరిన పాక్

2లో.

తెలుగు రాష్ట్రాలకు

## కొత్త జడ్జిలు



**హైదరాబాద్,(నినాదం):** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదిలీకి సుప్రీంకోర్టు జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం ప్రతిపాదించింది. మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు బదిలీ కొలీజియం ప్రతిపాదించింది. కర్నాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుమలత, జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు బదిలీ ప్రతిపాదించింది. పట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని, తెలంగాణ హైకోర్టు జడ్జి సుజయ్ పాల్ కల్‌కత్తా హైకోర్టుకు బదిలీ కొలీజియం సిఫారసు చేసింది.

05

## పహల్గాంలో క్యాబినెట్ మీట్..

### ఉగ్రదాడిని ఖండిస్తూ ఒమర్ పోస్ట్



02

# అక్రమార్కులను కఠినంగా శిక్షిస్తాం

## నేరస్థులు ఎక్కడున్నా వదిలి పెట్టం

### ఆలస్యమైనా శిక్ష నుంచి తప్పించుకోలేరు

- మహిళా సాధికారతకుప్రత్యేక కృషి
- నిజాయితీ రాజకీయాలే తెలుగుదేశం ఆస్తి
- ఏపార్టీలో అయినా టిడిపి వర్సిటీ విద్యార్థులే
- మహానాడు వేదికగా ఘాటు హెచ్చరికచేసిన చంద్రబాబు







**కడప, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారని, తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఏపీలో నేరస్తులకు చోటు లేదని, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామన్నారు. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం అని, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ అవినీతి, అక్రమాలపై రాజీలేని పోరాటం చేశాం అని.. అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. మూడు రోజుల పాటు మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఈ రాష్ట్ర దశ దిశా మార్చే కార్యక్రమాలు చేపడతాం. తండ్రి ఆస్తిలో బాలికలకు హక్కు దగ్గర నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకు మహిళలకు పెద్దపీట వేశాం. రాజకీయ పాఠశాలలో నేను కూడా నిత్య విద్యార్థినే. నేను ఒక సైనికుడిని, నిరంతరం పోరాటం చేస్తా. మీరు, నేను కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయ గలుగుతాం. తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తుంది. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాటం చేశాం. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏ పార్టీలో చూసినా టీడీపీ పార్టీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారు. కేంద్రంలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. దేశంలోనే అన్ని పార్టీలు మనల్ని చూసి బీసీలను గుర్తించేలా వచ్చారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలలో టీడీపీ కీలక పాత్ర పోషించింది. కడపలో జరుగుతున్న ఈ మహానాడు ఒక చరిత్రను తిరగరాస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. జల హారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడం కోసమే నదులు అనుసంధానం చేపట్టాం. హైటెక్ సిటీతో హైదరాబాదులో ఆనాడు నేను ఐటీని

2

18 మంది మావోయిస్టుల

## లొంగుబాటు



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో పోలీసుల ఎదుట 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీఎల్‌జీఏ(పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) బెటాలియన్‌లో చురుకుగా ఉన్న నలుగురితో సహా 18 మంది లొంగిపోయారు. వారిలో 10 మందిపై గతంలో మొత్తం రూ.38లక్షల రివార్డు ప్రకటించారు. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ముందు వీరు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న నక్సల్ రహిత గ్రామ పంచాయతీ పథకం కింద సాధించిన విజయంగా దీన్ని ఎస్పీ పేర్కొన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో పెద్దఎత్తున మావోయిస్టులను భద్రతాదళాలు మట్టుబెట్టాయి. ఈ నేపథ్యంలో వీరు లొంగిపోయినట్లు తెలుస్తోంది

ప్రశ్నించే వారిపై కేసులు

## పరిపాటిగా మారింది

నిర్బంధం ఇలాగే కొనసాగితే..
ప్రజలే తిప్పి కొడతారు
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హెచ్చరిక



2

ఉగ్రవాద ముల్లు

# ఏరిపడేస్తాం



1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాక్‌ది ఉగ్రబాటే



- పీవోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది
- రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ

భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు.

02

-గాంధీనగర్, (నినాదం):



20కోట్ల అప్పు

## తీర్చలేక అవస్థలు

### వ్యక్తి సహా ఏడుగురు కుటుంబ సభ్యుల ఆత్మహత్య

**న్యూఢిల్లీ, (నినాదం):** హర్యానాలోని పంచకులలో ఏడు మంది విషం తాగి కారులో బలవన్మరణానికి పాల్పడిన విషయం కలకలం రేపింది. ప్రవీణ్ మిట్టల్ అనే వ్యక్తికి చెందిన కుటుంబం ప్రాణాలు కోల్పోయింది. అయితే ఆ ఫ్యామిలీ సుమారు 20 కోట్ల అప్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రవీణ్ మిట్టల్‌తో పాటు– ఆయన భార్య, తల్లిదండ్రులు, ముగ్గురు పిల్లలు కారులో సామూహిక ఆత్మహత్యకు పాల్పడ్డారు. సూసైడ్ నోట్ రాసి వదిలినట్లు– గుర్తించారు. అంత్యక్రియలను సందీప్ అగర్వాల్ నిర్వహించాలని కోరుతూ ఆ నోట్‌లో తెలిపారు. అయిదు రోజుల క్రితం ఆ వ్యక్తితో ప్రవీణ్ మిట్టల్ ఫోన్‌లో మాట్లాడినట్లు– తేల్చారు.వివరాల్లోకి వెళ్తే.. ప్రవీణ్ మిట్టల్ కొన్నేళ్ల క్రితం హిమాచల్ ప్రదేశ్‌లోని బద్దిలో చెత్త ఫ్యాక్టరీ పెట్టాడు. రుణం తీర్చని కారణంగా ఆ షాపును బ్యాంకు వాళ్లు కొన్నాళ్లకు సీజ్ చేశారు. తీవ్రమైన అప్పుల్లోకి వెళ్లిన మిట్టల్.. పంచకుల నుంచి డెహ్రాడూన్‌కు వెళ్లాడు. ఆరేళ్ల పాటు కుటుంబానికి దూరంగా ఉన్నాడు. ఇంటి నుంచి వెళ్లిపోయిన

రాజీవ్ యువ వికాసం

## 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి సీతక్క శుభవార్త తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు ప్రకటించారు.

నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు.

## శోభనకు పద్మభూషణ్.. మందకృష్ణకు పద్మశ్రీ

దిల్లీలో 'పద్మ' పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రదానం చేశారు.

02







## 2న కవిత కొత్తపార్టీ

షర్మిల లాగే పాదయాత్రకు సన్నాహాలు
కెసిఆర్ డైరెక్షన్‌లోనే కవిత కొత్త పార్టీ
బిజెపి ఎంపి రఘునంద్ రావు సంచలన వ్యాఖ్యలు

02

**మెదక్, (నినాదం** తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత పాదయాత్ర చేస్తారని, అలాగే జూన్ 2న కొత్త పార్టీ ప్రకటన చేస్తారని మెదక్ ఎంపి రఘునందన్ రావు తెలిపారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ రాబోతుందని, పార్టీ పెట్టి షర్మిల తరహాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనుందని అన్నారు. తుప్రాన్ లో రఘునందన్ రావు పర్యటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ లో జరుగుతున్న పరిణామాలపై జోస్యం చెప్పారు. మాజీ సిఎం కెసిఆరే కవితతో పార్టీ పెట్టిస్తున్నారని అన్నారు. తండ్రి, కుమార్తె మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. కవిత గెలిచినప్పుడు కెసిఆర్ దేవుడయ్యారని, ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారని విమర్శించారు. దెయ్యాల మధ్య పదేళ్ల రాజకీయం ఎందుకని రఘునందన్ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనమైంది

# ఆ జిల్లాలకు అలెర్ట్..

## రేపు, ఎల్లుండి భారీ వర్షాలు..

వర్షాకాలం ముందే వచ్చేసింది .రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పలు జిల్లాలకు అధికారులు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేశారు.

హైదరాబాద్,(నినాదం)



**రేపు, ఎల్లుండి భారీ వర్షాలు..**

ఆ జిల్లాలకు అలెర్ట్.. వర్షాకాలం ముందే వచ్చేసింది. రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పలు జిల్లాలకు అధికారులు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

నైరుతి రుతుపవనాలు దక్షిణ తెలంగాణలోకి విస్తరించాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ కారణంగా రేపు, ఎల్లుండి తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు 40–50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తెలంగాణలోని 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.తెలంగాణలోని పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. దీంతో రాబోవు రెండు, మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని అధికారులు సూచిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున పాత భవనాలు, చెట్ల కింద ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే నోటీసులు

కెటిఆర్‌కు నోటీసుల వెనక కాంగ్రెస్ కుట్రలు
మండిపడ్డ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



02

**సూర్యపేట,, (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. అవినీతి విషయం లోనే అద్భుత ప్రగతి సాధిస్తున్నదని ధ్వజమెత్తారు. అన్ని శాఖల్లో కమీషన్లే వారి ఎజెండా అని మండిపడ్డారు. ఏ మంత్రి ఎంత సంపాదిం చాలి, సీఎం సీటుకు ఎట్లా పోటీపడాలన్న సోయి తప్ప మరొకటి లేదన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి దోచుకునే

# ఉగ్రవాద ముల్లు ఏరిపడేస్తాం

1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూ లలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మన కు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుం డా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్ప టికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపం చంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవా లు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

## 20కోట్ల అప్పు తీర్చలేక అవస్థలు

టైంలో మిట్టల్‌కు 20 కోట్ల అప్పు ఉన్నట్లు సందీప్ అగర్వాల్ చెప్పాడు. కొన్నాళ్లు పంజాబ్‌లోని ఖరార్‌కు మకాం మార్చాడు. ఆ తర్వాత హర్యానాలోని పింజోర్‌కు వెళ్లాడు. నెల క్రితమే అతను పంచకులకు మళ్లీ వచ్చినట్లు– తెలుస్తోంది. మిట్టల్ సొంత పట్టణం హిసార్‌లోని బర్వాలా. కొన్నాళ్ల నుంచి పంచకులలోని సాకేత్రి ప్రాంతంలో ట్యాక్సీ డ్రైవర్‌గా చేస్తున్నాడు. అతని వద్ద ఉన్న రెండు ఫ్లాట్లు–, వాహనాలను ఇటీవల బ్యాంక్ సీజ్ చేసింది. డెహ్రాడూన్‌లో ఉంటున్న మిట్టల్ ఫ్యామిలీ.. సోమవారం భగేశ్వర్ ధామ్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్లారు. ఆ ఈవెంట్‌కు హాజరై ఇంటికి వస్తున్న సమయంలో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

## వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే నోటీసులు

విషయంలో పోటీపడుతున్నారని చెప్పారు. సూర్యాటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్‌కు మరోసారి నోటీసులు, సిరిసిల్ల క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడిని ఖండించారు. ప్రశ్నిస్తున్న వాళ్లకు నోటీ–సులు ఇప్పించి బయపెట్టాలని చూస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ చార్జిషీట్‌లో రేవంత్ పేరును ఈడీ పేర్కొన్నప్పటికీ.. మోదీని కలవడానికి వెళ్లాడంటేనే ఆయన బుద్ధి అర్థమవుతుంది. దీనినిబట్టి రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ దోస్తీ ఎట్లుందో తెలుస్తుంది. రేవంత్ చిల్లర చేష్టలతో రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడు. అందాల పోటీలతో ప్రపంచం ముందు తెలంగాణ పరువు తీసిండు. కేటీఆర్‌కు నోటీ–సులిస్తే బయపడతామనుకుంటున్నారా?. ఆనాడు కేటీఆర్ స్వయంగా 8 గంటలు కూర్చుని చెప్పిన విషయం మీకు గుర్తుకులేదా అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కేటీఆర్ క్రేజ్ పెరుగుతుందని రేవంత్ ఏడుస్తున్నడు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఇతర దేశాల ఆహ్వానం మేరకు వెళ్తున్నాడని తట్టుకోలేక పోతున్నారు. వాటికీ హాజరుకాకుండా ఆపాలనే అక్కసుతోనే నోటీసులు ఇచ్చారు. నోటీసులతో చిల్లర డ్రామాలు చేస్తూ మరింత నవ్వుల పాలవుతున్నారు. చిల్లర రాజకీయాలతో బీఆర్ఎస్ కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయలేరు. 18 నెలలైనా ఇంకా బీఆర్ఎస్ మీద ఏడుపు తగ్గలేదు. కేసీఆర్ కాళేశ్వరం ఎందుకు కట్టిండో కాంగ్రెస్‌కు అవగాహన లేదు. మన నీళ్లను చంద్రబాబు తీసుకెళ్తుంటే సోయిలేదు. చిల్లర చేష్టలు మానుకొని ఇకనైనా అభివృద్ధిపై దృష్టి సారిస్తే మంచిదన్నారు. ప్రోటోకాల్ చూడాల్సిన బాధ్యత ఆఫీసర్ల పని. కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ చిల్లర మూకలకు ఏంపని. కేటీఆర్ క్రేజ్ ఖండాతరాలకు వ్యాపించింది. ఆ ఏడుపుతోనే తమ నాయకుడిపై చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పనికిమాలిన చర్యలతో మరింత అభాసుపాలవుతున్నది. రేవంత్ బాసులనే తరిమికొట్టి తెలంగాణ తెచ్చినోళ్లం. ఆయన చిల్లర చేష్టలకు భయపడతామా. తస్మాత్ జాగ్రత్త.. ఒళ్ళు దగ్గర పెట్టుకుని పనిచేయండని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు సిరిసిల్ల క్యాంప్ కార్యాలయంపై దాడి ఘటనపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారని విమర్శించారు. అందాల పోటీల నిర్వహణలో విఫలమై ప్రపంచం ముందు తెలంగాణ పరువు పోగొట్టారని, కేటీఆర్ విజన్ ఖండతరాలు పాకుతుంటే ఓర్వలేకే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ చేష్టలతో త్వరలో ప్రజల్లో తిరుగుబాటు ఖాయమని, కాంగ్రెస్ పీడను ఎప్పుడు వదిలించుకోవాలని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని జగదీష్ రెడ్డి అన్నారు.

## సిఎంను కలవడానికి వెళితే అరెస్టులా

### సర్పంచ్‌ల అరస్ట్ అక్రమం: సర్పంచ్‌ల ఫోరమ్

**బచ్చన్నపేట, (నినాదం):** ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని జనగామ జిల్లా మాజీ సర్పంచ్‌ల ఫోరం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేశామని ప్రభుత్వం పేపర్ ప్రకటనకే తప్ప ఇప్పటివరకు గ్రామపంచాయతీలకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వచ్చే సర్పంచులను ఎక్కడికి అక్కడ అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించకపోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అరెస్ట్ అయినవారిలో వడ్డేపల్లి మల్లారెడ్డి, కోనేటి స్వామి, ముసిని సునీత రాజు గౌడ్, ఎండీ కలిలా బేగం ఆజాం, తాతిరెడ్డి భవాని శశిధర్ రెడ్డి, పర్వతం మధు ప్రసాద్ తదితరులున్నారు.

# 2న కవిత కొత్తపార్టీ

. ఈ లేఖపై ఇప్పటికే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతలు తమదైన శైలిలో వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అలాంటి వేళ మెదక్ ఎంపీ , బీజేపీ నేత రఘునందన్‌రావు మరోసారి స్పందించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తండ్రి, కుమార్తెల మధ్య మధ్యవర్తులెందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ రాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత పాదయాత్ర చేస్తారని ప్రకటించారు. కవిత గెలిచినప్పుడు కేసీఆర్ దేవుడయ్యారని.. మరి ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారంటూ ఎంపీ రఘునందన్ సందేహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ వరంగల్‌లో నిర్వహించారు. ఈ సభకు పార్టీ నేతలతోపాటు– కార్యకర్తలంతా భారీగా తరలి వచ్చారు. అనంతరం ఈ సభలో తన తండ్రి కేసీఆర్ ప్రసంగంతో పాటు కొన్ని అంశాలతో కూడిన లేఖను ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాశారు. అయితే ఈ లేఖ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ తర్వాత కేసీఆర్‌తో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ వరుసగా సమావేశమవుతున్నారు. మరోవైపు.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ రిజర్వాయర్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఎదుట హాజరుకావాలంటూ కేసీఆర్‌తోపాటు– హరీష్ రావు, ఈటల రాజందర్‌లకు నోటీసులు జారీ అయ్యాయి. జూన్ 5వ తేదీన కమిషన్ ఎదుట హాజరు కావాలంటూ బీఆర్ఎస్ చీఫ్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ టాపిక్ డైవర్షన్ కోసమే ఈ లెటర్ పాలిటిక్స్ అనే ఓ చర్చ సైతం రాష్ట్రంలో కొనసాగుతోంది.

## రాజకీయ వ్యవస్థలో కేటీఆర్ అజ్ఞాని

### శకుని పాత్ర పోషిస్తున్న మాజీ మంత్రి

### ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాజకీయాల్లో కేటీఆర్ అజ్ఞాని అని,మాజీమంత్రి కేటీఆర్‌పై తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ శకుని పాత్ర పోషిస్తున్నారని మెట్టు సాయి కుమార్ విమర్శించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని పొదుపుగా మాట్లాడాలని స్ట్రాం÷–రగ్ వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం గాంధీ భవన్‌లో మెట్టుసాయి మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ గురించి పది నిమిషాల పాటు ఆలోచిస్తే.. మీ పార్టీలో ఆ నలుగురు తప్ప ఎవరూ ఉండరని మెట్టు సాయి కుమార్ అన్నారు. తెలంగాణలో కేటీఆర్ భాషలోనే ఆయనకు సమాధానం చెబుతామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. డ్రగ్స్ మత్తులో తెలంగాణ భవన్‌లో కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం మీద కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. డ్రగ్స్ టెస్టుకు సిద్ధమా అని తమ నేతలు చేసిన ఛాలెంజ్‌కి కేటీఆర్ భయపడిపోయారని విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌ని విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. తెలంగాణను పది సంవత్సరాల పాటు కొరివిదెయ్యంలాగా పీల్చుకొని తిన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దెయ్యంలాంటిదని కేటీఆర్ అంటున్నా రని.. ఆయన సోదరి కవిత దెయ్యం అనే పదం వాడింది..నీ గురించా, నీ మామ గురించా మీకే తెలియాలని అన్నారు. దెయ్యం, శకుని అన్ని బీఆర్ఎస్‌లోనే ఉన్నాయని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అరాచకాలను ఇంకా తెలంగాణ ప్రజలు మర్చిపోలేదని అన్నారు. కేసీఆర్ యువజన కాంగ్రెస్ నాయకుడిగా గతంలో పనిచేశారని.. ఈ విషయం కేటీఆర్ తెలుసుకోవాలని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి కొట్టిన దెబ్బకు బీఆర్ఎస్ అధో పాతాళానికి పోయిందని విమర్శించారు. దివంగత నేత వైఎస్సార్‌ని ఆదర్శంగా తీసుకొని రేవంత్‌రెడ్డి స్వర్ణయుగం లాగా తెలంగాణను పాలిస్తున్నారనిమెట్టుసాయి కుమార్ పేర్కొ న్నారు.

# ప్రశ్నించే వారిపై కేసులు పరిపాటిగా మారింది

### నిర్బంధం ఇలాగే కొరసాగితే ప్రజలే తిప్పి కొడతారు

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్, (నినాదం):** ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారని ఆయన హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జాతీయ అంశాల మీద అనేకసార్లు స్పందించారు.. ఆదానీ బొగ్గు విషయంలో గానీ, ఢిల్లీ నిరసనలో మరణించిన ఉత్తర భారత రైతుల కుటుంబాలను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే.. ఈ తరంతో పాటు–, భవిష్యత్ తరాలకు ఇప్పుడున్న పరిస్థితులకన్నా మెరుగైన జీవనం లభించే విధంగా పాలకుల చర్యలు ఉండాలి.. లేకుంటే చరిత్రలో వారికి స్థానం ఉండదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ వైఫల్యాలు అన్ని మీడియా సంస్థల వార్తలతోనే తేలిపోయింది. అయినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. యాసంగి కోతలు పూర్తయి వానాకాలం వచ్చినప్పటికి నెలల తరబడి కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుంది. ధాన్యం కొనుగోళ్లలో అడ్డగోలుగా కోతలు విధిస్తున్నా రైతుల అభ్యంతరాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. మిల్లర్లను ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారు.. సీఎం ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదు అంటే అసలు పాలన మీద పట్టుందా..? ప్రశ్నించిన వారిని దబాయిస్తున్నారు.. వారి మీద కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రభుత్వ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో రైతులను వ్యవసాయం విషయంలో, పంటల సాగు విషయంలో ఇక్కడి వాతావరణ పరిస్థితులు వివరించి పంటల మార్పిడిని ప్రోత్సహించాం. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ వంటి పంటల సాగును ప్రోత్సహించాం. 60 లక్షల ఎకరాలలో వరి సాగు నుండి 20 లక్షల వరకు ఇతర పంటల వైపు మళ్లాలని చైతన్యం చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో 35, 40 వేలు ఎకరాలలో ఉన్న ఆయిల్ పామ్ సాగును 2 లక్షల ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగును పెంచాం. వంట నూనెల కోసం దిగుమతుల మీద ఆధారపడకుండా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తే లక్ష కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాం. ఈ దేశ విశాల ప్రయోజనాల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశాలను కేంద్రానికి వివరించాం. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపి మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు.

# కడపలో అట్టహాసంగా టిడిపి మహానాడు

### జెండా ఆవిష్కరించి ప్రారంభించిన చంద్రబాబు

### తెలుగుదేశం జెండా..జాతికి అండ అన్న అచ్చన్నాయుడు



**కడప, (నినాదం):** అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కడపలో అట్టహాసంగా ప్రారంభమైంది. కడప అంతటా పసుపుమయమయ్యింది. మూడురోజుల పాటు జరిగే మహానాడుకు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్‌తో పాటు, మంత్రులు అచ్చెన్నాయుడు, కేశవ్, అనిత తదితర నేతలుమాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. చంద్రబాబు ఫొటో ప్రదర్శన, రక్తదాన శిబిరాల్ని ప్రారంభించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి , పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జెండా.. తెలుగు జాతికి అండ అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికపై మంత్రి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. వైసీపీ భూస్థాపితం అయిపోయిన పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్ కుంభకోణాలతో జగన్ అండ్ కో టీ–మ్ ప్రజా సంపద దోచుకుందని ఆరోపించారు. వస్తున్నా మీ కోసం అని నాడు చంద్రబాబు భరోసా ఇచ్చారని.. యువగళం పేరుతో తెలుగు ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిచారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.అలుపెరగని శ్రామికుడు సీఎం చంద్రబాబు అని ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా నిలబడి పోరాడారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటే ఉన్నతస్థాయికి వెళ్లొచ్చని చెప్పారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. యువగళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని పల్లా శ్రీనివాస్ వెల్లడించారు. వైసీపీ పాలనలో పార్టీ అధ్యక్షుడి నుంచి కార్యకర్త వరకు అనేక ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. వైసీపీ మాదిరిగా గాలికి పుట్టిన పార్టీ కాదని, తమది బడుగు, బలహీనవర్గాల నుంచి పుట్టిన పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలన్నా ఎవరికీ సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న టీడీపీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పాటుతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కనబరుస్తున్నారని తెలిపారు.అధికారం ఉన్నా.. లేకున్నా.. ప్రజల కోసమే టీడీపీ రాజకీయం చేస్తున్నదన్నారు.

# అవినీతిలో మునిగిన బిఆర్‌ఎస్ నేతలు

### నీతులు పలికితే జనం నమ్మరు..లీక్కర్ కవిత ఎవరికి నీతులు చెబుతారు

### మండిపడ్డ బిజెపి నేత ఎన్విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, (నినాదం):** బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచిన బీఆర్ఎస్ ఇప్పుడు నీతి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. లిక్కర్ కేసులో జైలు నుంచి వచ్చి కవిత ఎవరికి నీతి పాఠాలు చెబుతోందని అంటూ ప్రశ్నించారు. కుంభకోణాలకు సంబంధించి కేసీఆర్, కేటీఆర్‌లకు నోటీసులు వచ్చాయని, ఇవి రాజకీయ నోటీసులు కాకుండా అవినీతి ఆరోపణలపై విచారణ నోటీసులేనని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేతగా, ఎమ్మెల్యేగా విఫలమయ్యారు. కేటీఆర్ ఇప్పటికే అనేక విచారణలకు లోనవుతున్నారు. ఇదే సమయంలో హరీష్ రావు, కవిత వంటి నేతలు కూడా అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. అందుకే ఈ నేతలు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. ఈటల రాజేందర్‌కు వచ్చిన నోటీసులపై పార్టీ స్థాయిలో చర్చించి తదుపరి కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. ఈటలపై విచారణ జరుగుతుంది. ఈ విచారణలో బీఆర్ఎస్ నేతల అవినీతి ఆరోపణలు బట్టబయలవుతాయని మేము ఆశిస్తున్నాం, అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. కవిత లేఖ బయటకు వచ్చిందన్నదే కాదు.. డీల్ బయటపడినందుకే వాళ్లకు భయం అంటూ బీఆర్ఎస్ నేతలను మరోసారి విమర్శించారు. నీతి ఆయోగ్ 10వ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రభాకర్ తెలిపారు. అయితే 9వ సమావేశానికి హాజరుకాలేదని గుర్తుచేస్తూ, అప్పుడు ముఖ్యమంత్రి ఎవరినిమిత్తం, ఎందుకోసం గైర్హాజరయ్యారనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. నీతి ఆయోగ్ సమావేశాల ఉద్దేశం రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న దానిపై కేంద్రం నమ్మకం పెట్టుకున్నదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ఫెడరల్ స్ఫూర్తితో సమావేశంలో పాల్గొనడం సానుకూల పరిణామం. కానీ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పాటించడం లేదు. కనీసం ఇప్పుడు అయినా వాటిని అమలు చేయాలని అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

## అసత్య ప్రచారాల్లో ఆరితేరిన పాక్

### కువైట్ పర్యటనలో దులిపేసిన అసద్

**న్యూఢిల్లీ, (నినాదం):** పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అందజేసిన చిత్రపటం బహుమతిపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కువైట్‌లో భారతీయ ప్రవాసులతో జరిగిన ఇంటరాక్షన్ కార్యక్రమంలో మాట్లాడిన ఓవైసీ, పాకిస్తాన్ చేస్తున్న అబద్ధ ప్రచారాన్ని ఉద్దేశిస్తూ, నకల్ కర్నేకే లియే అకల్ చాహియే‘ అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.2019లో చైనా సైన్యం నిర్వహించిన డ్రిల్‌కు చెందిన ఫోటోను ఇప్పుడు పాక్ సైన్యం ’ఆపరేషన్ బన్యాన్’ విజయంగా చిత్రీకరించి ప్రధానికి బహుమతిగా ఇస్తున్నారంటే ఎంత దిగజారిపోయారో అర్థం అవుతుందని ఆయన మండిపడ్డారు. పాకిస్తాన్ చేస్తున్న అసత్య ప్రచారాలపై ప్రజలు నమ్మకం పెట్టకూడదని, అధికారిక భారత ప్రభుత్వ ప్రకటనలకే మద్దతు ఇవ్వాలంటూ ప్రవాస భారతీయులకు ఓవైసీ సూచించారు. భారత్ అంతర్జాతీయంగా శక్తిమంతమైన దేశంగా ఎదుగుతున్న వేళ, ఇలాంటి అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలన్న ప్రయత్నాలు ఎంత సిగ్గుచేటో అని విమర్శించారు. పాక్ తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు.

# శోభనకు పద్మభూషణ్.. మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం

దిల్లీలో ‘పద్మ’ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రదానం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి



తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేయగా.. తాజాగా మరికొందరికి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సినీనటి శోభన పద్మభూషణ్ అందుకోగా.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే, ఏపీ నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంత్ నాగ్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషీ సహా పలువురు హాజరయ్యారు.

## సింగరేణి జాగృతి ఆవిర్భావం

### కోఆర్డినేటర్లను నియమించిన కవిత

**హైదరాబాద్, (నినాదం):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. మంగళవారం తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీ–బీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు– పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.

## పహల్గాంలో క్యాబినెట్ మీట్.. ఉగ్రదాడిని ఖండిస్తూ ఒమర్ పోస్ట్

జమ్మూ: పహల్గాం ఉగ్రదాడి యావద్దేశాన్ని కుదిపేసింది. 26 మంది టూరిస్టులను పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమానుషంగా కాల్చిచంపిన ఘటనను కేంద్రం, జమ్మూకశ్మీర్ ప్రభుత్వంతో సహా యావద్దేశం తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదుల చర్యకు ప్రతిగా ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌లోని ఉగ్ర సంస్థలు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు భారత బలగాలు గట్టి గుణపాఠం చెప్పాయి. ఈ క్రమంలో ఉగ్రవాదుల పిరికిపంద చర్యలను ఏమాత్రం ఖాతరు చేసేదిలేదనే సందేశాన్ని పంపుతూ ఘటన జరిగిన ప్రాంతంలోనే జమ్మూకశ్మీర్ ప్రభుత్వం మంగళవారంనాడు ప్రత్యేక క్యాబినెట్ సమావేశం జరిపింది. వేసవి రాజధాని శ్రీనగర్, శీతాకాల రాజధాని జమ్మూకు వెలుపల తొలిసారి పహల్గాం కన్వెన్షన్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఈ మంత్రివర్గ సమావేశం జరిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను సామాజిక మాధ్యమం ‘ఎక్స్’ వేదికగా ఆయన వెల్లడించారు.

## భూభారతి పేద రైతులకు చుట్టం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: భూభారతి.. పేద రైతులకు చుట్టమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భూభారతి, ఇందిరమ్మ ఇళ్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని మంత్రులు, అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలు పర్యవేక్షించాలన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణకు కమిటీలు వేయాలని ఆదేశించారు.

“ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి. ఇటుకల తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కరించాలి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి. ఈనెల 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలి. దీనికి సంబంధించిన పూర్తి నివేదికను జూన్ 1కి అందించాలి”అని సీఎం దిశానిర్దేశం చేశారు. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని, నకిలీ విత్తనాల విక్రేతలపై అవసరమైతే పీడీ యాక్ట్‌పెట్టాలని సీఎం సూచించారు.

# బెంగళూరుకు గాలి



హైదరాబాద్: ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో దోషి గాలి జనార్ధనరెడ్డిని చంచల్‌గూడ జైలు నుంచి బెంగళూరుకు తరలించారు. ఆయన్ను పీటీ వారెంట్‌పై బెంగళూరు పోలీసులు తీసుకెళ్లారు. గాలి జనార్ధనరెడ్డిపై బెంగళూరులో పలు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడలో జైలులో ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే.

## ఒక విద్యార్థి జీవితాన్ని నాశనం చేస్తారా..? బాంబే హైకోర్టు ఆగ్రహం



మహరాష్ట్రలో పుణెలోని ఒక ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతోన్న 19 ఏళ్ల విద్యార్థిని.. ఆపరేషన్ సిందూర్‌పై పోస్టు పెట్టింది. అది విమర్శనాత్మకంగా ఉండటంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. తర్వాత ఆమెను పుణెలోని ఎరవాడ జైల్లో ఉంచారు. దీనిపై ఆ విద్యార్థిని హైకోర్టును ఆశ్రయించారు. సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయని ఈ పిటిషన్‌ను వెంటనే విచారించాలని ఆమె తరఫు న్యాయవాది అభ్యర్థించారు. దీనిని పరిగణనలోకి తీసుకునేందుకు హైకోర్టు ధర్మాసనం అంగీకరించింది. ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమెను విడుదల చేయాలని ఆదేశించింది. తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసినంత మాత్రాన అరెస్టు చేయలేరని అసహనం వ్యక్తంచేసింది. “ఇదేం ప్రవర్తన..? ఒక విద్యార్థి జీవితాన్ని నాశనం చేస్తున్నారా..? ఆమెను వివరణ కోరారా..?” అని ప్రశ్నలు వేసింది. ఇక ఆమె పోలీసుల భద్రతతో పరీక్షలకు హాజరుకావొచ్చని కళాశాల తరఫు న్యాయవాది వినిపించిన వాదనను తోసిపుచ్చింది. ఆమె నేరస్థురాలు కాదని పేర్కొంది.

## అక్రమార్కులను కఠినంగా శిక్షిస్తాం

ప్రారంభించాను. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీకి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం. విజన్ ఆంధ్రతో 2047లో తీసుకొస్తాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీనే మన విధానం. 2047కు పేదరికం లేకుండా చేస్తాం. ఆర్థిక అసమానతలు తొలగించి అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే నా ధ్యేయం. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాం. టీ-డపీ అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై మనం చేసిన ఉద్యమం దేశవ్యాప్తంగా సంచలనం. వైసీపీ ప్రభుత్వంలో స్కామ్ లెక్కలు లెక్క పెడుతున్నాం. అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదు. ఏపీలో నేరస్తులకు చోటు లేదు, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తాం. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదు’ అని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్నినిలబెడుతున్నాం. ప్రజల్లో అలజడి పోయింది, అశాంతి పోయింది. కూటమి ప్రభుత్వంతో మనశ్శాంతి వచ్చింది. 64 లక్షల మందికి పెన్షన్లు పెంచాం. దీపం పథకంతో కోటి మందికి లబ్ధి చేకూర్చాం. అర్చకులు, ఇమాములు, మౌజన్‌లకు గౌరవ వేతనాలు పెంచాం. పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచి పెట్టు–డులు తెస్తున్నాం. 76 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. 10 లక్షల కోట్లు– వారసత్వ అప్పు ఉంది. పాఠశాలలు ప్రారంభించే లోపు తల్లికి వందనం ఇస్తాం. రైతుకు న్యాయం చేయడానికి టీడీపీ సిద్ధంగా ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం అని సీఎం చెప్పుకొచ్చారు.

బుధవారం । తెలంగాణ
28 మే 2025
www.ninadam.co.in

## పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



**హుజూర్ నగర్ మే 27 ( నినాదం న్యూస్) :** హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వ వార్డు గ్రీన్ వుడ్ స్కూల్ ఏరియాలో గతంలో ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్లు కొట్టుకుపోయి కంకర తేలి నడవడానికి కూడా వీలు లేకుండా వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని డ్రైనేజీ సౌకర్యం లేక వర్షపు నీరు ఇండ్లలోని మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతూ విపరీతంగా దోమలు వృద్ధి చెందుతున్నాయని ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయని హుజూర్నగర్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి అడిషనల్ కలెక్టర్ రాంబాబు కి తేదీ 26-05 25 సోమవారం గ్రీవెన్స్ డే నాడు రాతపూర్వకంగా వినతిపత్రం ఇచ్చిన పిదప ఈరోజు మే 27 మంగళవారం నాడు మున్సిపల్ ఏఈ వినోద్ గ్రీన్ వుడ్ స్కూల్ ప్రాంత పరిశీలనకు వచ్చి స్థానిక ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించినారు. వారం రోజుల్లో రోడ్లపై కాలువలలో మురుగు నీరు వర్షపు నీళ్ళు నిలవకుండా గూనలు వేసి వాటిపై మట్టిని వేసి డ్రైనేజీలను రోడ్లను శుభ్రం చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఏఈ వినోద్ సమస్యలను పూర్తిగా వివరించి ప్రజా పాలన కార్యక్రమంలో కూడా ఈ ప్రాంత వాసులు మున్సిపల్ అధికారులకు సమస్యలు తెలిపినారని అన్నారు. అలాగే ప్రభుత్వ పరంగా సిసి రోడ్లు డ్రైనేజీల సౌకర్యం ఏర్పాటు చేసేటట్లు ప్రభుత్వానికి నివేదించాలని కోరారు.

# తొలకరి పలకరింపు

- రుతుపవనాల ముందస్తు ప్రభావం
- దుక్కులు, పచ్చిరొట్ట సాగుకు అనువైన వాతావరణం
- సన్నాహాల్లో నిమగ్నమైన అన్నదాతలు

**కోదాడ,మే 27(నినాదం న్యూస్):** సాధారణంగా జూన్ 1 నాటికి కేరళను తాకే నైరుతి రుతుపవనాలు6, 7వ తేదీకల్లా తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూపిస్తాయి.కానీ ఈసారి ముందుగానే రుతుపవనాలు రానున్నాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యాన.. ఆ ప్రభావం అప్పుడే మొదలైంది. దీంతో బుధవారం నుండి వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈనెల రెండో వారం వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మూడో వారం నుంచి తగ్గుముఖం పట్టాయి.40-45 డిగ్రీల మధ్య నమోదైన ఉష్ణోగ్రతలు ప్రస్తుతం 32-37 డిగ్రీలకే పరిమితమవుతున్నాయి.

**ఇదే అదును..** ప్రస్తుత వాతావరణం దుక్కులు చేసుకోవడంతో పాటు పచ్చిరొట్ట విత్తనాలు వేసేందుకు అనుకూలిస్తుందని అధికారులు చెబుతున్నారు. మాగాణి భూముల్లో పిల్లి పెసర, జీలుగు వేసుకుని భూసారా న్ని పెంచుకోవచ్చు. విత్తనాభివృద్ధి సంస్థ 50 శాతం సబ్సిడీపై జీలుగు, జనుము పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. అలాగే, మిరప సాగు భూముల్లో పెసర పంట సాగుకు ప్రస్తుతం అనువుగా ఉందని చెబుతున్నారు. యాసంగిలో సాగు చేసిన పత్తి, మిరప వ్యర్థాలను తొలగించి వర్షాలు అదునుగా ఉన్న చోట దుక్కులు దున్నుతున్నారు.

**16ఏళ్ల తర్వాత ముందస్తు రుతుపవనాలు**

గతంలో నైరుతి రుతుపవనాలు నిర్ణీత సమయం కంటే కొన్నిరోజులు ముందుగానే కేరళను తాకిన తరువాత కొద్దిరోజులకు వాతావరణం చల్లబడేది. గడిచిన ఏళ్లలో ఇలాంటి కూల్ సమ్మర్ను చూడలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎప్పుడైనా మే నెలలో తుఫాన్లు ఏర్పడితే ఐదారు రోజులు చల్లదనం ఉండేది తప్ప ఇంతలా ఎప్పుడూలేదు. 2009లో నైరుతి రుతుపవనా లు తొమ్మిది రోజులు ముందుగా రాగా, ఆ తర్వాత కూడా కొన్నాళ్ల పాటు ఎండలు ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం ఈ ఏడాది సెప్టెంబరుకు ముందే తుపాన్లు వచ్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రుతుపవనాలు ముందుగానే ప్రవేశిస్తే మంచి వర్షాలు కురిసేందుకు అనుకూల పరిస్థితులు ఉంటాయని వాతావరణశాఖ వెల్లడిస్తోంది.

**పంట సాగు 20 లక్షల ఎకరాలకు పైనే ...**

తొలకరి పలకరించడంతో పంటలను సాగు చేసేందుకు రైతన్నలు సిద్ధమవుతున్నారు. వానా కాలం పంటలను ముందస్తుగానే



సాగుచేసేందుకు సన్నద్ధమవుతున్నారు. వరి నూర్పిడి పను లు చేసిన రైతులంతా దుక్కులు దున్ని, చేలను సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో పంట సాగు లక్ష్యం దాదాపు 20 లక్షల ఎకరాలకు పైనే సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో నల్లగొండ జిల్లాలో లక్షల ఎకరాల పంట సాగు, సూర్యాపేటలో 4.98 లక్షల ఎకరాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 4.50లక్షల ఎకరాల సాగు చేయనున్నారు. అయితే ఈ మొత్తం పంట సాగులో 8 లక్షల ఎకరాల వరకు కేవలం పత్తి పంటని సాగు చేయనున్నారు. నల్లగొండలో 5.25లక్షల ఎకరాలు, సూర్యాపేట లో 1.50లక్షలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1.15లక్షల ఎకరాల సాగు చేయనున్నారు. అయితే పత్తి పంట సాగునీటి వనరులేని ప్రాంతాలైన దేవరకొండ, ఈ పంట కేవలం వర్షాధారిత పంట మాత్రమే. ఉమ్మడి జిల్లాలో వరి పంట తర్వాత సాగయ్యే రెండో పంట పత్తి పంట మాత్రమే. అయితే మన జిల్లాలో వరి పత్తి తో పాటు కందులు, జొన్నలు , ఆముదం, పెసర్లు, చెరుకు, ఉల్లిగడ్డలు, మిర్చి, నువ్వులు, మినుము పంటలతో పాటుగా ఇతర పంటలను సాగు చేస్తున్నారు.

**నకిలీ విత్తనాలపై యంత్రాంగం ఫోకస్..**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నకిలీ విత్తనాల పట్ల అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు పేర్కొంటున్నారు. అయితే జిల్లాలో నకిలీ విత్తనాల బెడదను తప్పించేందుకు నిరంతరం అధికారులు తనిఖీలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలో ఆయా జిల్లాల కలెక్టర్ సారథ్యంలో పోలీస్, రెవెన్యూ ,వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. రెవెన్యూ డివిజన్ మండలాల పరిధిలో కూడా కమిటీలు పనిచేస్తాయి. సీజన్ ముగించే వరకు ఎరువులు , విత్తనాల షాపులను తనిఖీలు చేయడంతో పాటు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. తనిఖీలు చేసేందుకు కమిటీలు సిద్ధమవుతున్నాయి. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినమైన చర్యలు తీసుకోనున్నారు.


**यूनियन बैंक Union Bank of India** | **మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831) - మహబూబ్‌నగర్ రీజియన్,** ఫోన్: 8688794150, ఇ-మెయిల్: ubin0813834@unionbankofindia.bank.

Ref: 13831/SARFAESIA/ Possession Notice-2/55280305/2025-26 Date: 22-05-2025

**స్వాధీనతా ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))**

**(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 19.02.2025** ప్రకారము రుణగ్రహీత/లు, **రుణగ్రహీత/దరఖాస్తుదారు: మిస్ అన్నమల్ల లక్ష్మి ప్రసన్న భర్త ఎ దీపక్, చిరునామా-1:** ఇం.నెం. 5-12-651/2, ప్రభుత్వ ఐటిఐ దగ్గర, దుర్గా కాలనీ, మిర్యాలగూడ రోడ్, నల్గొండ, తెలంగాణ-508001, **చిరునామా-2:** మైత్రి కాంప్లెక్స్ ఎదురుగా, ప్రగతి జూనియర్ కాలేజ్ దగ్గర, నల్గొండ, తెలంగాణ-508001, మొబైల్: 7674083653, ఇ-మెయిల్ ఐడి: AKSHAYASIRIGLASSHOUSE450@GMAIL.COM; **సహ-దరఖాస్తుదారు: శ్రీ అన్నమల్ల దీపక్ తండ్రి అన్నమల్ల లింగయ్య, చిరునామా-1:** ఇం.నెం. 5-12-651/2, ప్రభుత్వ ఐటిఐ దగ్గర, దుర్గా కాలనీ, మిర్యాలగూడ రోడ్, నల్గొండ, తెలంగాణ-508001, **చిరునామా-2:** మైత్రి కాంప్లెక్స్ ఎదురుగా, ప్రగతి జూనియర్ కాలేజ్ దగ్గర, నల్గొండ, తెలంగాణ-508001, మొబైల్: 9493863450 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 15,77,694/- (రూపాయలు పదిహేను లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల తొంభై నాలుగు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **22 మే, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID-13831)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 15,77,694/- (రూపాయలు పదిహేను లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల తొంభై నాలుగు మాత్రమే)** + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును. రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

**శ్రీ అన్నమల్ల దీపక్ తండ్రి అన్నమల్ల లింగయ్య** కు చెందియుండి తెలంగాణ-508001, నల్గొండ జిల్లా & టౌన్, గ్రీన్ హిల్స్ దగ్గర, హిల్‌లాక్ ఏరియా, బ్లాక్ నెం. 2 (పాత బ్లాక్ నెం. 3), వార్డు నెం. 6 (పాత వార్డు నెం. 2), సర్వే నెం. 825, ప్లాట్ నెం. 77 భాగములోని నివాస గృహం యావదాస్తి. **సరిహద్దులు: డాక్యుమెంట్ ప్రకారం: తూర్పు:** ప్లాట్ నెం. 77 భాగము, **పడమర:** 30'-0" అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 30'-0" అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 83. **స్థలం ప్రకారం: తూర్పు:** ప్లాట్ నెం. 77 భాగము, **పడమర:** 30'-0" అడుగుల మోరం రోడ్డు, **ఉత్తరం:** 30'-0" అడుగుల వెడల్పు మోరం రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 83.

**తేది: 22.05.2025** — **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**ప్రదేశం: నల్గొండ** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831),**


## చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు క్షుణ్ణంగా నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్రం లోకి అక్రమంగా సన్న వరి ధాన్యం తీసుకురావొద్దు
- ఆవులు, ఎద్దులు అక్రమ రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



**కోదాడ( రూరల్),మే 27 (నినాదం న్యూస్) :** తెలంగాణ ఆంధ్రా రాష్ట్రాల అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు.కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి 65 పై రామపురం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న చెక్ పోస్ట్ ను మంగళవారం ఎస్పీ తనిఖీ చేశారు. వాహనాల తనికి పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. చెక్ పోస్ట్ ల నందు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సన్నరకం వరి ధాన్యం, అక్రమ మద్యం, గాంజా, పిడిఎస్ బియ్యం లాంటివి అక్రమంగా రవాణా జరగకుండా పని చేయాలని, అక్రమ రవాణాను నిరోధించాలని ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. అనుమానిత వ్యక్తులు జిల్లాలోకి రాకుండా ఉండడం కోసం జిల్లాలో పోలీస్, రెవెన్యూ, అగ్రికల్చర్, పశు వైద్యాధికారులు, పంచాయితీరాజ్ అధికారులతో కలిపి ఆరు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి పోలీసు సిబ్బంది మూడు విడతల్లో 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడిన, కబేళాలకు తరలించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ అవసరాల కోసం ఆవులు, ఎద్దులు రవాణా చేస్తే ఎక్కడి నుండి రవాణా చేస్తున్నారో సంబంధిత పశు వైద్యాధికారి అనుమతి తప్పనిసరిగా ఉండాలి అన్నారు. అనుమతులు ఉన్నప్పటికీ పశువులు ఇబ్బంది పడే విధంగా గాయాలయ్యే విధంగా వాహనాల్లో పరిమితికి మించి రవాణా చేయవద్దని కోరారు.ఈ తనిఖీల నందు ఎస్పీ వెంట కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి, ఎస్సై అనిల్, చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.



## ఎమ్మెల్యే బాలు నాయక్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం

**చింతపల్లి, మే 27( నినాదం న్యూస్) :** మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలో గత 50 సంవత్సరాల నుంచి ఇండ్ల మధ్యగా వెళ్తున్న 11 కె వి.విద్యుత్ తీగలను మంగళవారం విద్యుత్ అధికారులు తొలగించి, గ్రామానికి ఆవల వైపున నూతనంగా స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ తీగలను సరి చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్ గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యను స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో స్పందించిన ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశాలతో విద్యుత్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన గ్రామ మధ్యగుండా వెళ్తున్న 11 కెవి విద్యుత్ తీగలను తొలగించి, వేరే ప్రాంతానికి తరలించారు. దాంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ఎమ్మెల్యే బాలు నాయక్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాటేపాక సతీష్, కొట్టం కొండల్, పల్లపు శివ, నూనె లింగం, అశోక్, మహేందర్, లోకేష్, చక్రి, శ్రీ రాములు, నరేష్, ప్రభాకర్,యాదగిరి, సైదులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


**यूनियन बैंक Union Bank of India** | **దేవరకొండ బ్రాంచ్-(01131)-** మహబూబ్‌నగర్ రీజియన్, ఫోన్: 9949981994, ఇ-మెయిల్: ubin0801135@unionbankofindia.bank

REF: 01131/SARFAESIA/DEMAND NOTICE/43212649/2025-26 DATE: 15.05.2025

**ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 2002 చట్టం 54లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

**దిగువవారికి: రుణగ్రహీత: శ్రీమతి జూలూరి సుజాత భర్త రమేష్ జూలూరి,** ప్లాట్ నెం. 148, సర్వే నెం. 741 & 742, సాయిసూర్యాన నగర్, దేవరకొండ టౌన్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ-508248, మొబైల్ నెం. 9951627878, **సహ-దరఖాస్తుదారు: శ్రీ జూలూరి రమేష్ తండ్రి కృష్ణయ్య,** ప్లాట్ నెం. 148, సర్వే నెం. 741 & 742, సాయిసూర్యాన నగర్, దేవరకొండ టౌన్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ-508248, మొబైల్ నెం. 9951627878, **హామీదారు: శ్రీ వెంకటయ్య చింతపల్లి తండ్రి ఫ్లయ్య చింతపల్లి,** 1-27, గుంటిబావి తాండ, కొమ్మేపల్లి, దేవరకొండ టౌన్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ-508248, మొబైల్ నెం. 9440142572.

**సర్/మేడమ్,**

**విషయము: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చర్య ప్రకటన- మా బ్యాంకు వద్ద శ్రీమతి జూలూరి సుజాత భర్త రమేష్ తీసుకున్న రుణసదుపాయాలకు సంబంధించి 01.05.2025న ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి.**

**శ్రీమతి జూలూరి సుజాత (ఖాతా నెం. 011330100073012)** పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేవరకొండ (ఆఎబి) బ్రాంచ్ క్రింద మీ టర్మ్‌లోన్ శ్రీమతి జూలూరి సుజాత బకాయిలు/వాయిదాలు/వడ్డీ తిరిగి చెల్లించడములో విఫలమైనందున 01.05.2025న ఎన్‌పిఏ ఖాతాగా వర్గీకరించబడినవి. తేది: 15.05.2025 నాటికి **రూ. 3,72,965.47 (రూపాయలు మూడు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల అరవై ఐదు మరియు పైసలు నలభై ఏడు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** దిగువ చూపిన విధముగా మీ ఖాతాలో బకాయిగా ఉన్నది.

| సదుపాయ స్వభావం | పరిమితి మొత్తం రూ.లలో | వర్తించే వడ్డీ రేటు (%సంవత్సరానికి) | మొత్తం బకాయిలు (రూ. లలో) |
|---|---|---|---|
| HLPGN | 800000 | 10.95 | రూ. 3,72,965.47 + + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు |

మేము పలుమార్లు డిమాండ్ చేసినప్పటికీ మీ ఖాతాలో బకాయిగా ఉన్న దాని నిమిత్తం ఎటువంటి మొత్తాన్ని మీరు చెల్లించలేదు/మీ రుణ బాధ్యతలను తీర్చలేదు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం **రూ. 3,72,965.47 (రూపాయలు మూడు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల అరవై ఐదు మరియు పైసలు నలభై ఏడు మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలతో 28.07.2023** నుండి నెలవారి వాయిదాలతో వడ్డీతో పాటు పూర్తి రుణబకాయిని ఈ ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** అమలు పరిచిన రుణ పత్రములలోని అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం మరియు నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.

**ప్రైమరీ సెక్యూరిటీ: ఆస్తి వివరణ: శ్రీమతి జూలూరి సుజాత భర్త రమేష్ జూలూరి** కి చెంది యుండి తెలంగాణ రాష్ట్రం-508248, నల్గొండ జిల్లా, దేవరకొండ టౌన్ & మం॥, సాయిసూర్య నగర్, సర్వే నెంలు. 741 & 742, ప్లాట్ నెం. 148, ప్లాట్ ఏరియా 277.77 చ॥గ॥లు గల 2వ అంతస్తులోని నివాస భవనము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల భూమి, **పడమర:** 30' అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 147, **దక్షిణం:** ప్లాట్ నెం. 149.

**కొల్లెటరల్ సెక్యూరిటీ: ఏమీలేవు.**

1) మీరు 60 రోజులలోగా బకాయిలు తిరిగి చెల్లించుటలో విఫలమైనచో మరియు ఈ చట్టం క్రింద అన్ని హక్కులను బ్యాంక్ వినియోగించుకున్నచో మరియు సెక్యూర్డ్‌ఆస్తుల అమ్మకం రాబడుల నుండి బకాయిలు సరిపోనిచో మీ నుండి మిగిలిన మొత్తం రాబట్టుకొనుటకు లా/డెట్ రికవరీ ట్రిబ్యునల్ కోర్టులో మీపై తగిన న్యాయపరమైన చర్యలను తీసుకొనుటకు మేము ముందుకు సాగెదమని గమనించగలరు.

2) ఈ నోటీసు స్వీకరణ తరువాత సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/నిరోధించడమైనది. ఈ సెక్షన్‌ను ఉల్లంఘించినచో తీవ్ర పరిణామాలకు దారి తీయునని గమనించగలరు.

3) సదరు చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారము సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకము లేదా అసైన్‌మెంట్ లేదా లీజు ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా పబ్లిక్ నుండి టెండర్లు లేదా కొటేషన్లు కోరుతూ లేదా బహిరంగ వేలము కొరకు **నోటీసు ప్రచురణ తేదీ కన్న ముందుగా** ఏ సమయములోనైన పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తమును ధరలు, చార్జీలు మరియు మా ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములను మీరు చెల్లించుట ద్వారా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని గమనించగలరు.

**చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**


## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం
- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ, జనవరి 5(నినాదం న్యూస్):** నిరుపేదలకు అండగా, మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకోదాడ అనంతగిరి మండలాలలోని 157 మందికి మంజూరైన 50.43 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. 24 మందికి మంజూరైన 24.02 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రతి ఇంటికి కుటుంబ భారాన్ని మోసే ఇంటి పెద్దగా బాధ్యతలు నిర్వహిస్తున్నామని ఆమే అన్నారు .గత ప్రభుత్వాల మాదిరిగా అరచేతిలో స్వర్గాన్ని చూపే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకు పరిమితం కాలేదని గుర్తు చేశారు.ప్రతి కుటుంబ పేదరిక సమస్యను



ఆదుకోవడానికి పార్టీ ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని వెంకటరత్నం బాబు, సామినేని ప్రమీల, కోదాడ మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, సీతారాంరెడ్డి, తూమాటి నాగిరెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, బాల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**చింతపల్లి, మే 27( నినాదం న్యూస్) :** నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని సిఐ. డి. రాజు హెచ్చరించారు. మండలంలోని వీటి నగర్ లో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ కుమారి, స్థానిక ఎస్సై రామ్మూర్తి లతో కలిసి ఎరువుల దుకాణాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. దుకాణం దారులు రైతులను మోసగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రతి రైతు తాము తీసుకున్న విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులకు గాను విధిగా రసీదు పొందాలని ఆయన సూచించారు.

## అనంతగిరి మండల బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర



**కోదాడ (అనంతగిరి), మే 27(నినాదం న్యూస్):** ఆపరేషన్ సింధూర్ విజయం నేపథ్యంలో,పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి మద్దతుగా, దేశమంతా ఏకమై అభినందనలు తెలుపుతూ, త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి అనంతగిరి మండల కేంద్రంలో భాజపా మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్ ఆధ్వర్యంలో రామాలయం నుండి బస్టాండ్ చౌరస్త వరకు తిరంగా యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా భాజపా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి హాజరై తిరంగా యాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తిరంగా యాత్ర కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు,బిజెపి కోదాడ నియోజకవర్గ సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య,మల్లెబోయిన వెంకటేష్ యాదవ్, సాతులూరి హనుమంతరావు, తాళ్ళ నరేందర్ రెడ్డి ,కొండా హరీష్ గౌడ్,వై వెంకట్ నర్సయ్య ,వై రామారావు, పి రామారావు, సిద్దయ్య, యాకూబ్, వెంకటేష్ నాయక్, వీరేంద్రనాయక్, నవీన్, మండల బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులను తొలగించిన ఎస్ఐ బాబు, పోలీస్ సిబ్బంది



**హుజూర్నగర్ మే 27 ( నినాదం న్యూస్) :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రం ప్రధాన రహదారిపై వాహనాల రాకపోగాలకు ఇబ్బందులు కలిగిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ, ఇష్టానుసారంగా రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులను, రోడ్డు పైకి వచ్చిన షాపులను, తొలగించి రోడ్డు క్లియర్ చేయించిన మఠంపల్లి ఎస్సై బాబు, పోలీస్ సిబ్బంది రెండు గంటలసేపు శ్రమించి రోడ్డుకు ఇరువైపులా దుకాణ షాపులు ఏర్పాటుచేసుకున్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించడం జరిగింది. మఠంపల్లి యస్.ఐ బాబు మాట్లాడుతూ కిరాణా దుకాణం దారులు. ఇతర షాపులు యాజమాన్యం ఇస్తానుసారంగా రోడ్డుకు ఇరువైపులా ఫ్లెక్సీ బోర్డులు వంటివి ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరానికి ఇబ్బంది కలిగిస్తున్నారు నిత్యం భారీ వాహన తిరుగుతుంటాయి ఇలా బోర్డు రోడ్డుపై ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని. రోడ్లపై ఫ్లెక్సీ బోర్డు పెట్టవద్దని. వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈరోజు రహదారి ఇరువైపుల ఉన్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించడం జరిగిందని అన్నారు అదేవిధంగా వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ నడిరోడ్డుపై ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసి ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఆయనతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేస్తామన్నరు

**- పీఏయస్‌సీ చైర్మన్ ఇప్ప మొండయ్య**

**మల్హర్ మే 27 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచెర్ల లో సోమవారం రోజున ఉదయం 8 గం ల నుండి సాయంత్రం 3.గం ల వరకు రైతులు సహకార కేంద్రం ఆధ్వర్యంలో నడుపుతున్న వరి ధాన్యం కొనుగోలు విషయం లో ధాన్యం కొనుగోలు జాప్యం జరిగింది అని రోడ్ పైన చేసి న వంట వార్పు ధర్నా అనే కార్యక్రమం చేసినారు,వాస్తవానికి తాడిచర్ల లో కొనుగోలు కేంద్రం మొదలై 25 రోజులు గడుస్తుంది అప్పటి నుండి నిన్నటి వరకు సుమారు వెలుమలపల్లి కొనుగోలు కేంద్రం నుండి 55 లారీ ల వరి ధాన్యం తూకం వేసి మిల్లులకు పంపటం జరిగింది, భూపాలపల్లి జిల్లా లోని మిల్లుల లో వారికి కేటాయించిన వరకు తీసుకున్నారు తర్వాత కొనుగోలు కేంద్రం లో ఉన్న సుమారు పది లారీ ల ధాన్యం గురించి మంత్రి శ్రీధర్ బాబు గారి సహకారంతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ద్వారా పెద్దపల్లి మిల్లులకు అలాట్ మెంట్ ఇవ్వమని అడిగే ప్రయత్నం లో సోమవారం కాంటలు ఆపి నందుకు రైతుల ముసుగులో ఉన్న రాజకీయ స్వార్థపరులు వారి వెనుక ఒక పత్రిక విలేకరి మల్హర్ మండలం లో ఉన్న మీడియా మిత్రులు రాసిన వార్త కు ఇతను రాసిన వార్త చదివిన ప్రతి వ్యక్తి కి ఇతని కక్కుర్తి బుద్ధి కపట నాటకం అర్థం అవుతుంది, వెలుమలపల్లి పల్లి వరి ధాన్యం కొనుగోలు కేద్రం స్టాట్ అయిన రోజు నుండి నిన్నటి వరకు చైర్మన్ ఇప్ప మొండయ్య , వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, డైరెక్టర్ వోన్నం తిరుపతి రావు, సీఈఓ సంతోష్ , ఇంచార్జ్ పూప్పాల రాజు,ఆధ్వర్యంలో ఎలాంటి తరుగు పేరు తో కటింగ్ చేయకుండా తేమ శాతం పరిశీలించి తూకం వేసి సకాలంలో కొనుగోలు పూర్తి చేస్తాం ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం అవసరం లేదు సీఈఓ కేంద్రం ఇంచార్జి సమన్వయ లోపం వల్ల సోమవారం రైతులు భయభ్రాంతులకు గురైనారు, కేంద్రం లో పోసిన ప్రతి గింజను తూకం వేసి ప్రతి రైతు ఖాతాలో డబ్బులు




వచ్చేవరకు నిరంతరం రైతులకు సేవ చేస్తాము అన్నారు.

సంపాదకీయం

# కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?



విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటీల వరుసగా ఆత్మహత్యలు కలవరపెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐటి కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావాలని ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెకోతతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోట నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. అక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విద్యార్థి సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషా నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటకు వచ్చిందని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కాలనీ వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు.

ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాని దగ్గరకు వెళ్లమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్తురాలైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుంచి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిసి గది డోర్ కట్టర్‌తో కట్టరించగా, విద్యార్థిని లోపల ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే కోటలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతంల్లోని హాస్టళ్లు సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్‌తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మరణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్ కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ దిశగా పోలీసులు కూడా పెద్దగా దర్యాప్తు చేపట్టడం లేదు. సుప్రీం ఆదేశాలతో కదులుతారా లేదా అన్నది కూడా అనుమానమే. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటు అయినా విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కోటలోనే కాదు ఇంటర్, టెన్త్ ఫలితాలు తమకు అనుకూలంగా రాకున్నా విద్యార్థులు ఆత్మహత్యలకు తెగిస్తున్నారు. పరీక్షల్లో ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే ఏపిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. తెలుగు చూడని ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు.

వీరిలో అత్యధికులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పోటీ ప్రపంచంలో విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు అందుబాటులో లేకుండా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ పిల్లలను పరీక్షల ర్యాంకుల ఎదురుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు, అధ్యాపకులది ఇదే స్థితి. ఏ ప్రతిపక్షంగా కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకపోతే తమ ఉద్యోగ భద్రత పెద్దదైన పడటం భయం! ఈ భయోత్పాత స్థితి అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసనంగా మారింది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్య! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పోటీలు పడే విద్యను దూరం చేయాలి. మంచి వాతావరణంలో పాఠాలు నేర్పే ప్రయత్నాలు మొదలవ్వాలి. అప్పుడే విద్యారంగం బాగు పడుతుంది. అలాగే ఆత్మహత్యల నిరోధం తగ్గుతుంది. వారిలో ఆత్మస్థయిర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడేయాలి.

# ఎన్టీఆర్ ఓ రాజకీయ సంచలనం

## భారత రాజకీయాల్లో చెరగని ముద్ర
## ఎన్టీఆర్ చరిత్ర భవిష్యత్ తరాలకు ఆదర్శం




**విజయవాడ, (నినాదం):** భారత రాజకీయాల్లో చిరస్మరణీయమైన పాత్ర పోషించిన దురంధురుడు దివంగత నందమూరి తరాకరామావు. ఉమ్మడి ఏపిలో రాజీయ పార్టీ పెట్టి అద్భుతమైన పాలనతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అజరామరుడు ఎన్టీఆర్. ఆయన ఓ వ్యక్తి కాదు శక్తి.. ఆయన ఓ సాహస శక్తి. ఆయనొక సంచలనం, తెలుగువాడి విశ్వరూపం. ఆయన ఆత్మగౌరవ నినాదం తెలుగుజాతి గుండెల్లో నేటికీ మారుమోగుతూనే ఉంది. మనం ఎక్కడ పుట్టాం, ఎలా పుట్టామన్నది ముఖ్యం కాదు. ఆ ప్రాంతానికి, ఆ జాతికి ఏం చేశాం, వారిలో ఎంత స్ఫూర్తిని నింపామన్నది ముఖ్యం. అలాంటి కారణ జన్ముడు, యుగపురుషుడు ఎన్టీఆర్. జీవితాంతం అలానే నడిచి, నడిపించి రాజకీయాలను కొత్త మలుపు తిప్పిన అపర మేధావి. ఎన్టీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది జనహితమే... అదో సంచలనం. ఐదు దశాబ్దాలు సినీ, రాజకీయ, సామాజిక రంగాల్లో తెలుగువారి ఆశలను, ఆశయాలను బాగా ప్రభావితం చేశారు. రాజకీయ, సినీరంగంపైనే కాదు.. యావత్ తెలుగు నేలపై ఎన్టీఆర్ పేరు చెరగని సంతకం అని చెప్పక తప్పదు. ఆయన రాజకీయంగా వేసిన ప్రతి అడుగూ ఓ సంచనలమే.

పేదలకు పట్టెడన్నం పెట్టాలని తీసుకున్న నిర్ణయమే కిలో రెండు రూపాయల బియ్యం. అయితే ఎంతగా ఆయన పేదల కోసం పనిచేశారో..అంతగా సొంత మనుషుల చేతిలో దగాపడ్డారు. అల్లుడు చంద్రబాబే ఆయనకు వెన్నుపోటు పొడిచారు. అధికారాన్ని లాగేసుకున్నారు. అందుకు ఆయన తనయులను పావులుగా వాడుకున్నారు. దానికి అధికార మార్పిడి అన్న ముసుగేశారు. ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం చేసే నాటికి రాష్ట్రంలో రాజకీయ శూన్యత, అస్థిరత్వం నెలకొని ఉన్నాయి. తెలుగు జాతికి, భాషకు గుర్తింపు లేకుండా పోయింది. ఆనాటి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు ఏడాదికి నలుగురు ముఖ్యమంత్రులను మారుస్తూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని హస్తినాపురంలో అణాపైసలకు అమ్మకానికి పెట్టారు. ఆ నేపథ్యంలో 1982 మార్చి 29న న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పార్టీని ప్రకటించారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. 9 నెలల పాటు అవిశ్రాంతంగా పల్లెలు, పట్టణాలు, నగరాలు కలియ తిరిగారు. జనం మైళ్లకు మైళ్లు నడుచుకుంటూఆ యుగపురుషుడిని ఒక్కసారి చూడాలని, ఆయన ప్రసంగం వినాలని అధిక సంఖ్యలో హాజరయ్యేవారు. సామాజిక న్యాయాన్ని, సంక్షేమ రాజ్యాన్ని ఉద్బోధించి ఉగ్రూతలూగిస్తూ వారిలో ఆవేశం రగిల్చారు. నేడు దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నిటికీ ఎన్టీఆరే ఆద్యుడు. 'తెలుగుదేశం పిలుస్తోంది.. రా! కదలి రా!' అంటూ నినదించారు. చైతన్యరథమే వేదికగా జన సముద్రాలను తన ప్రసంగాలతో ఉప్పొంగిస్తూ ఊరడించేవారు. 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా' అని పిలుస్తూ ప్రజలను ఉత్సాహపరిచేవారు. తాను అధికారంలోకి రాగానే సంక్షేమ రాజ్యం స్థాపిస్తానని వాగ్దానం చేసి మాట నిలుపుకున్నారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లంటూ' నినదించారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఉద్దండులు, మరోవైపు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని అతి సామాన్య యువత ఎన్టీఆర్ తరపున ఎన్నికల రణరంగంలో నిలిచారు. ఆయన చేసిన ఈ సాహసం రాజకీయ రంగాన్ని ఒక కుదుపు కుదిపింది. 125 మంది పట్టభద్రులు, 28 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 20 మంది డాక్టర్లు, 8 మంది ఇంజనీర్లు, 47 మంది లాయర్లను తన అభ్యర్థులుగా రంగంలోకి దించారు. అభ్యర్థుల సగటు వయసు కూడా 47 సంవత్సరాల లోపే. తన సైన్యంలో యువరక్తానికి, విద్యావంతులకు, మహిళలకు, వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేశారు. 294 స్థానాలున్న అసెంబ్లీలో 202 స్థానాల్లో తెలుగుదేశం విజయఢంకా మోగించింది. కేవలం 9 నెలల్లోనే పార్టీని స్థాపించి, అధికారం చేపట్టి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకెక్కారు. ఆనాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా ఎన్టీఆర్‌ను గద్దెదించింది. దీంతో యావత్ దేశం స్పందించింది. దేశవ్యాప్తంగా ప్రజల నిరసనల హోరులో ఢిల్లీ పీఠం దద్దరిల్లింది. ఎన్టీఆర్ నెలరోజుల్లోనే తిరిగి ముఖ్యమంత్రై అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. తరతరాలుగా గ్రామాల్లో పెత్తనం చెలాయిస్తూ ప్రజలను పీడిస్తున్న మున్సబు, కరణాలు, పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడానికి మండల వ్యవస్థకు దేశంలోనే తొలిసారి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లను కల్పించారు. మహిళల కోసం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 20శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుంది. రూ.50కే హార్స్ పవర్ విద్యుత్, వృద్ధాప్య పెన్షన్, తెలుగుగంగ స్థాపన.. రూ.2కే కిలో బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం లాంటి అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు ఆయన తీసుకున్నారు. జాతీయస్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఒకతాటిపైకి తెచ్చి కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. దానికి ఎన్టీఆర్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. తెలుగు జాతి ఉన్నంతకాలం చరిత్ర పుటల్లో, జన హృదయాల్లో ఆయన చిరస్మరణీయుడుగా ఉంటారు.

# నవయుగ వైతాళికుడు సురవరం

## గోల్కొండ పత్రికతో దురాగతాలపై పోరాటం
## నేడు సురవరం జయంతి



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు వర్సిటీకి పెట్టడం ద్వారా ఆ మహనీయుడిని గుర్తించుకున్న వారం అయ్యాం. గతంలో సిఎం కెసిఆర్ సహా మంత్రులు తెలువర్సిటీకి పేరు పెడతామని ప్రకటించినా పదేళ్లుగా ఆ మహానుభావుడి గురించి చర్చించుకోలేదు. ఆయన పేరును యూనివర్సిటీకి పెడతామన్న వారు మళ్లీ మాట్లాడ లేదు. జయంతి సందర్భంగా దండలేసి చేతులు దులుపుకోవడంతోనే కాలం గడిచిపోయింది. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం ఆయన పేరును తెలుగు వర్ఇసటీకి పెట్టి ఆయనకు నివాళి అర్పించిందనే చెప్పాలి. సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న మహబూబ్‌నగర్ జిల్లా ఇటిక్యాలపాడు గ్రామంలో జన్మించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపకుల్లో ఒకరైన ప్రతాపరెడ్డి తెలుగు లిపిలో ఆవశ్యక సంస్కరణల గురించి విశేష పరిశోధన చేశారు. సాహిత్యం, చరిత్ర, సంస్కృతి మూర్తీభవించిన మహోన్నతుడు ప్రతాపరెడ్డి. తెలంగాణలో సురవరం ప్రతాపరెడ్డి 'గోల్కొండ పత్రిక' స్థాపించి ఎనలేని సేవ చేశారు. ఆనాడు హైదరాబాదులో తెలుగు మాట్లాడే వారే అరుదు. అలాంటి రోజుల్లో ధైర్యంగా తెలుగు పత్రిక స్థాపించి దాని సంపాదకుడిగా బాధ్యతలు నిర్వహించి పత్రికను క్రమం తప్పకుండా వెలువరిస్తూ ఇతోధిక సేవ చేశారు. తన శక్తినంతా ధారపోసి గోల్కొండ పత్రికను నడిపి, తెలంగాణ వాసుల్ని జాగృతం చేసిన మహానుభావుడాయన. తెలంగాణలో కవులులేరు అనే అపప్రథ పోగొట్టడానికి 354 మంది తెలంగాణ కవుల కవితలు, పద్యాలతో 'గోల్కొండ కవుల సంచిక'ను ఆయన వెలువరించారు. ఇది తెలుగు కవితా సంకలనాలలో మణిదీపంగా వెలుగొందు తోంది. తెలంగాణ కవులకు అది ఒక శంఖారావం అయింది. గ్రంథాలయోద్యమ రథసారథుల్లో ప్రతాపరెడ్డి ముఖ్యులు. ఎన్నో సారస్వత విద్యా సంస్థలను నిర్వహించారు. వాల్మీకి రామాయణాన్ని విపులంగా పరిశీలించి ప్రాచ్య, పాశ్చాత్య దృక్పథంతో ఎన్నో చారిత్రక సాంస్కృతిక అంశాలను వివరిస్తూ 'రామాయణ విశేషాలు' అన్న గ్రంథాన్ని రచించారు. అలాగే హిందువుల పండుగలు, వాటి పుట్టుపూర్వోత్తరాలు, చారిత్రక సాంఘిక ప్రాముఖ్యం, ఆచార వ్యవహారాలు, పండుగలలోని పరమార్థం తెలుపుతూ రాసిన పుస్తకం 'హిందువుల పండుగలు' విశేషాదరణ పొందింది. సురవరం ప్రతాపరెడ్డి పేరు చెప్పగానే ప్రతి తెలుగువాడికీ గుర్తుకొచ్చే పుస్తకం 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'. ఇది ఆయన అంతిమ రచన. అత్యంత ప్రశస్తమైన రచన. వేయి సంవత్సరాల సాహిత్య సంపద ఆధారంగా తెలుగు ప్రజల చరిత్రను స్ఫూర్తిదాయకంగా ఆయన వివరించారు. తెలంగాణకు, తెలుగుకు ఎంతో సేవ చేసిన సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగస్టు 25న కీర్తిశేషుడు అయ్యారు. ఆయన సేవలను స్మరించుకుంటున్నా నేటికీ గుర్తుంచుకునే కార్యక్రమం చేపట్టలేదు. తెలంగాణ ఏర్పడ్డ పదేళ్ల తరవాత తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టి స్మరించుకోవడం స్వాగతించాల్సిన విషయం. తెలుగసాహిత్య చరిత్రలో ఆయనదో పుట ఉంటుందనడంలో సందేహం లేదు.

### ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన
# వర్గాల పట్ల వివక్ష
### ఉన్నత పోస్టుల భర్తీలో మోడీ నిర్లక్ష్యం: రాహుల్



**న్యూఢిల్లీ, (నినాదం):** ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారి పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతుల చెందిన వారి పట్ల మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షను వ్యవస్థాగత వివక్షగా రాహుల్ అభివర్ణించారు. ఈ తరగతులకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులను ఎన్ఎఫ్ఎస్ (నాట్ ఫౌండ్ సూటబుల్) అని తిరస్కరిస్తు న్నారు. ఇది మనువాదం యొక్క కొత్త రూపం అని రాహుల్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతులకు చెందిన అభ్యర్థులను నాయకత్వ పాత్రల నుండి మినహాయించ డానికి కేంద్రం ఉద్దేశపూర్వకంగానే వారిని అనర్హులుగా మార్చేస్తుంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో 60 శాతం రిజర్వుడు ప్రొఫెసర్ పోస్టులు, 30 శాతం అసోసియేట్ ప్రొఫెసర్ పదవులు ఖాళీగా ఉన్నాయి. సమానత్వానికి విద్య ఒక సాధనం అనే బిఆర్ అంబేద్కర్ దృక్పథాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు చెందిన వారిని ఉద్దేశపూర్వకంగానే 'నాట్ ఫౌండ్ సూటబుల్' అని తిరస్కరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈవిధమైన చర్యలతో రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయ ద్రోహానికి పాల్పడుతోంది. ఐఐటిలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇలా అన్నిచోట్ల వీరిపై కుట్ర జరుగుతోంది. వీరు చేసే పోరాటం విద్య కోసమో, ఉపాధి కోసమో చేసే పోరాటం కాదు. ఇది హక్కులు, గౌరవం, భాగస్వామ్యం కోసం చేసే పోరాటమని' అని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాను ఢిల్లీ యూనివర్సిటీ- స్టూడెంట్ యూనియన్ (డియుఎస్‌యు) విద్యార్థులతో మాట్లాడానని.. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు అమలు చేస్తున్న రిజర్వేషన్లకు వ్యతిరేక చర్యపై పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

# విప్లవ వీరుడు...వినాయక్ దామోదర్ సావర్కర్

## వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి



వినాయక్ దామోదర్ సావర్కర్ (1883–1966) భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రాముఖ్యత గల విప్లవ వాది, రచయిత, హిందుత్వ సిద్ధాంతకర్త. ఆయన బ్రిటిష్ పాలనను వ్యతిరేకించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు. సావర్కర్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాకుండా, హిందూ జాతీయత భావనకు ప్రాతినిధ్యం వహించిన గొప్ప నాయకుడిగా కూడా గుర్తింపు పొందారు.

సావర్కర్ 1883 మే 28న మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో జన్మించారు. చిన్ననాటి నుంచే దేశభక్తితో ప్రేరితమై, బ్రిటిష్ అధికారాన్ని వ్యతిరేకిం చేందుకు సిద్ధపడ్డారు. విద్యాభ్యాసాన్ని పూణేలోని ఫెర్గ్యూసన్ కాలేజీలో పూర్తి చేసిన తరువాత, న్యాయవిద్య కోసం 1906లో లండన్‌కు వెళ్లారు. అక్కడ "ఇండియా హౌస్"లో భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని సమర్థంగా నడిపారు. 1909లో మధన్లాల్ ధింగ్రా లండన్‌లోని బ్రిటీష్ అధికారిని హత్య చేయడం సావర్కర్ ప్రభావంతోనే జరిగింది.

అభినవ భారత్ సమాజ్ భారతదేశ స్వాతంత్ర్యానికి అంకితమైన విప్లవ సంస్థను స్థాపించారు. "1857: The First War of Independence పుస్తకంలో 1857 తిరుగుబాటును మొదటి స్వాతంత్ర్య సంగ్రామంగా పేర్కొన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పనిచేసి నందుకు అరెస్టు చేసి, అండమాన్ నికోబార్ దీవుల సెల్యులార్ జైలుకు పంపించారు. విడుదలైనప్పటికీ రాజకీయ కార్యకలాపాలకు బ్రిటిష్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు.

సావర్కర్ 1923లో "హిందుత్వ" అనే గ్రంథాన్ని రచించి, హిందూ జాతీయత గురించి వివరించారు. హిందూ మతాన్ని కేవలం మతపర మైన అంశంగా కాకుండా, జాతీయ ఐక్యతకు, సంస్కృతికి కేంద్ర బిందువుగా పేర్కొన్నారు. హిందూ మహాసభను నేతృత్వం వహించి, హిందూ సంఘటనపై ప్రత్యేక దృష్టి సారించారు. 1937లో హిందూ మహాసభ అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ పాలనపై వ్యతిరేకత వ్యక్తం చేశారు. 1948లో మహాత్మా గాంధీ హత్య కేసులో నిందితుడిగా ఆరోపించ బడ్డారు, కానీ తుది విచారణలో నిర్దోషిగా ప్రకటించ బడ్డారు. ఆయన రచనల్లో...1857 భారత స్వాతంత్ర్య సంగ్రామం – 1857 తిరుగుబాటును స్వాతంత్ర్య పోరాటంగా విశ్లేషించిన పుస్తకం. హిందూత్వ –హిందూ జాతీయతపై ఆధారపడిన సిద్ధాంత గ్రంథం. కాలా పాని– అండమాన్ జైలు అనుభవాలపై రచన. సావర్కర్ 1966 ఫిబ్రవరి 26న కన్నుమూశారు. ఆయన జీవితం, హిందూత్వ సిద్ధాంతం, విప్లవ స్ఫూర్తి నేటికీ చర్చనీయాంశంగా ఉన్నాయి. వినాయక్ దామోదర్ సావర్కర్ భారత స్వాతంత్ర్య పోరాటానికి ఎనలేని సేవలు అందించిన నాయకుడు. ఆయన విప్లవ దృక్పథం, రచనలు, హిందూత్వ భావజాలం భారతదేశ రాజకీయ, సామాజిక రంగాలపై ప్రభావాన్ని చూపించాయి. దేశభక్తితో నిండిన ఆయన జీవితం కొత్త తరం ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494

# భారత జలాంతర్గాముల అసమాన సేవలు

## 1994 మే 28...ఐ.ఎన్.ఎస్. షంకుల్ (జలాంతర్గామి) భారతీయ నౌకాదళంలో చేరిన రోజు

భారతీయ నౌకా దళం భారత సాయుధ బలగాలలో ఒక శాఖ. దేశ రాష్ట్రపతి దీనికి అధిపతిగా వ్యవహరిస్తారు. 5000 మంది నౌకా వైమానిక దళ సభ్యులు, 2000 మంది నౌకా దళ కమెండోలతో సహా యుద్ధ సన్నద్ధంగా ఉండే 55,000 మంది సభ్యులు గలిగి ప్రపంచంలో 5వ పెద్ద నౌకాదళంగా వుంది. భారత నౌకా దళం 155 నౌకల్ని కలిగి ఉంది. ఆసియాలో జెట్ యుద్ధ విమానాల్ని కలిగి ఉన్న విమాన వాహక నౌకని, నడిపే ఏకైక నావికా దళం. ఐ.ఎన్.ఎస్. షంకుల్ అనేది భారత నౌకా దళానికి చెందిన డీజిల్-ఎలక్ట్రిక్ జలాంతర్గామి. ఇది భారత దేశంలో నిర్మించిన రెండవ జలాంతర్గామి. మజగావ్ డాక్ లిమిటెడ్ ద్వారా నిర్మించబడింది.1992 మార్చి 21 ప్రారంభించ బడి, 1994 మే 28న సేవలో ప్రవేశం పొందింది. ప్రస్తుతం భారత నావికా దళంలో చురుకుగా సేవలో ఉంది.

జలాంతర్గాములు... ఐ.ఎన్.ఎస్. శిశుమార్, ఐ.ఎన్.ఎస్. షంకుష్, ఐ.ఎన్.ఎస్. షల్కి కూడా ఈ తరగతికి చెందినవే. ఐ.ఎన్.ఎస్. షంకుల్, ఇతర శిశుమార్-తరగతి జలాంతర్గాములతో పాటు, భారత నావికాదళం యొక్క సముద్ర భద్రత,వ్యూహాత్మక ప్రయోజనాలలో కీలక పాత్ర పోషిస్తుంది. భారత రక్షణ వ్యవస్థలో భాగమయిన భారత నావికా దళం (ఇండియన్ నేవీ) కేవలం దేశరక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది.

ఇండియన్ నేవీలో 16 సబ్‌మెరైన్‌లు (జలాంతర్గాములు) ఉన్నాయి. ఇందులో ఎక్కువ రష్యా, జర్మనీలనుండి కొనుగోలు చేసినవి. ఇందులో ప్రధాన మయినవి సింధుఘోష్ తరగతికి చెందినవి. ఈ తరగతిలో మొత్తం 10 సబ్‌మెరైన్‌లు ఉన్నాయి. వీటి బరువు 3,000 టన్నులు. ప్రతి సబ్‌మెరైన్‌లో 220 కిమీ దూరంలోపు ఉన్న నౌకల పైన ప్రయోగించ గలిగే మిస్సైళ్ళు ఉన్నాయి. ఈ సబ్‌మెరైన్‌లు సముద్రంలో 300 మీటర్ల లోతువరకు వెళ్లగలగి, 18 నాట్ల వేగంతో 45 రోజుల పాటు సముద్ర ఉపరితలాన్ని చేరుకోకుండా ప్రయాణించ గలవు. 1985 నుండి అణు సబ్‌మెరైన్‌లను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవీ కృషి చేస్తున్నది. 2010 నాటికి 6,000 టన్నులు బరువు కలిగి, పూర్తి అణు సామర్థ్యం కలిగిన సబ్‌మెరైన్‌ను, 2010–2025 నాటికి ఇలాంటివి మరో నాలుగు నిర్మించడానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది.

భారత నౌకాదళం లోని అన్ని యుద్ధ నౌకలకు ముందు 'ఇండియన్ నేవల్ షిప్' (ఐ.ఎన్.ఎస్), జలాంతర్గాములకు ముందు 'ఇండియన్ నేవల్ సబ్ మెరైన్ (ఐ.ఎన్.ఎస్.) ' అని చేరుస్తారు.

నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. జలాంతర్గాములు అనేక రకాలైన మిషన్లను చేపట్ట గలవు. యాంటీ-సర్ఫేస్ వార్‌ఫేర్, యాంటీ- సబ్‌మెరైన్ వార్‌ఫేర్, ఇంటెలిజెన్స్ సేకరణ, మైన్ లేయింగ్, తీర ప్రాంతాల్లో నిఘా తదితర మిషన్లు చేపట్టవచ్చు.
భారత నౌకాదళంలో చేరిన కొన్ని జలాంతర్గాములు – వాటి తేదీల వివరాలు ఇలా ఉన్నాయి...ఐ.ఎన్.ఎస్.సింధుధ్వజ్... 12 జనవరి,1987, ఐ.ఎన్.ఎస్. షల్కి ...07 ఫిబ్రవరి 1992, ఐ.ఎన్.ఎస్. సింధుఘోష్ ...30 ఏప్రిల్ 1986, ఐ.ఎన్.ఎస్. షంకుల్ ....28 మే 1994, ఐ.ఎన్.ఎస్.సింధు వీర్...11 జూన్ 1988, ఐ.ఎన్.ఎస్. సింధుశస్త్ర...19 జూలై 2000, ఐ.ఎన్.ఎస్. వగ్గి ....10 ఆగస్టు 1974, ఐ.ఎన్.ఎస్. వేల ....31 ఆగష్టు 1973, ఐ.ఎన్.ఎస్. శాతవాహన... 21 డిసెంబర్1974, ఐ.ఎన్.ఎస్. షిషుమార్...22 సెప్టెంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధురాజ్ ...20 అక్టోబరు 1987, ఐ.ఎన్.ఎస్. సింధురత్న...19 నవంబరు 1988, ఐ.ఎన్.ఎస్. షంకుష్ ...20 నవంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధుకీర్తి ...09 డిసెంబరు1989, ఐ.ఎన్.ఎస్. సింధు విజయ్...17డిసెంబర్1990,



ఐ.ఎన్.ఎస్.సింధు కేసరి... 19డిసెంబర్1988, ఐ.ఎన్.ఎస్.సింధు రక్షక్ ...24 డిసెంబర్1997, ఐ.ఎన్.ఎస్ విరాట్...27 సంవత్సరాల సేవ తరువాత 2016 లో ఈ నౌకను నౌకాదళం నుండి విరమింప జేసారు. 2013 లో ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్య కమిషను కాకముందు, విరాట్‌యే భారత నౌకాదళపు ఫ్లాగ్‌షిప్ నౌక. పని విరమించే ముందు వరకూ ఇది ప్రపంచంలోనే అత్యంత పాత విమాన వాహక నౌక. 1959 లో బ్రిటిషు నౌకాదళంలో హెచ్ ఎం ఎస్ హెర్మెస్‌గా చేరిన ఈ నౌకను 1987లో భారత్ కొని, 1987 మే 12 న ఐ ఎన్ ఎస్ విరాట్‌గా పేరు పెట్టింది. ఐ.ఎన్.ఎస్వి విక్రమాదిత్య...విక్రమాదిత్య భారత్ రష్యా నుండి కొనుగోలు చేసిన విమాన వాహక నౌక. కీయెవ్ తరగతికి చెందిన అడ్మిరల్ గోర్ష్‌కోవ్ విమాన వాహక నౌకను విక్రమాదిత్యగా పునర్నిర్మించారు. ఇది 2013 లో భారతీయ నౌకాదళం లోకి ప్రవేశించింది.
ఐ.ఎన్.ఎస్. విక్రాంత్ (2013)... భారత్‌లో నిర్మించిన మొదటి విమాన వాహక నౌక. 2013 లో దీన్ని నిర్మించారు. ఇది తేలిక పాటి విమాన వాహక నౌక.

ఐ.ఎన్.ఎస్ చక్ర...అణు జలాంతర్గామి..
.ఐఎన్ఎస్ అరిహంత్ ...న్యూక్లియర్ సబ్‌మెరైన్.
న్యూక్లియర్ మిస్సైల్స్‌ను ప్రయోగించే సబ్‌మెరైన్ల కోసం ఇక్కడ సముద్ర గర్భంలో అధునాతన బెర్తులు రూపుదిద్దు కుంటున్నాయి.
విశాఖపట్నం కేంద్రంగా స్వదేశీ పరిజ్ఞానంతో తొలి న్యూక్లియర్ సబ్‌మెరైన్ అరిహంత్ నిర్మాణం జరిగింది. సముద్రంపైన, భూమిపైన యుద్ధం చేయగల ఐఎన్ఎస్ జలాశ్వతో పాటు అణు ఇంధనంతో పనిచేసే సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ చక్ర ఇక్కడి నుంచే సేవలు అందిస్తోంది.
చైనా వద్ద 56 సబ్‌మెరైన్లు ఉండగా మన దగ్గర 14 మాత్రమే వున్నాయి. చైనా ఇప్పటికే ఐదు న్యూక్లియర్ సబ్‌మెరైన్లను సమకూర్చు కోగా మనం తొలి న్యూక్లియర్ జలాంతర్గామి (అరిహంత్) నిర్మాణంలో ఉన్నాయి.

ఫ్రెంచ్ నావికాదళ రక్షణ, ఇంధన సంస్థ డీసీఎన్ఎస్ రూపొందించిన జలంతార్గములను భారత నేవీ ఫోర్స్ ప్రాజెక్ట్ 75లో భాగంగా ముంబైలోని మజగాన్ డాక్ లిమిటెడ్ (ఎండీఎల్) నిర్మిస్తోంది. ఆరు స్కార్పీన్ క్లాస్ జలాంతర్గాము ల్లోని మొదటిదైన ఐఎన్ఎస్ కల్వరిని 2017 డిసెంబర్‌లో భారత నావికాదళం లోకి ప్రవేశ పెట్టారు. ఇది డీజిల్ ఎలక్ట్రిక్ అటాక్ జలాంతర్గామి. 2017లో ప్రవేశపెట్టిన ఐఎన్ఎస్ ఖండేరి రెండవది కాగా.. మూడోది ఐఎన్ఎస్ కరంజ్ 2018 నేవీ దళంలో చేరింది. ఇక, నాల్గోది ఐఎన్ఎస్ వెలా 2019 నుంచి సేవలందిస్తుంది. శత్రు దేశాల క్షిపణులు, జలాంతర్గాముల కళ్లుగప్పే స్టెల్త్ సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రాజెక్ట్ 75లో భాగంగా రూపొందించిన ఐదో స్కార్పీన్ తరగతి జలాంతర్గామి ఇటీవలే మజగావ్ డాక్ వద్ద అరేబియా సముద్ర జలాల్లో జల ప్రవేశం చేసింది. ప్రస్తుతం సబ్‌మెరైన్ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు చర్యలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రాబోవు 30 సంవత్సరాలలో 24 సబ్‌మెరైన్‌లు నేవీ అమ్ములపొదిలో చేరబోతున్నాయి. ప్రస్తుత మార్పులను బట్టి హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అన్ని దేశలలో భారత నావికా దళం అత్యంత బలమయినదిగా తయారవుతున్నదని చెప్పవచ్చు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...
9440595494

# ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది

రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ప్రశ్నించిన కార్యకర్తలని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు. పీక కోస్తున్నా చంద్రయ్య జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలాడు. ఆయనే మనకు స్ఫూర్తి. ఆ స్ఫూర్తే పార్టీని నడిపిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా కార్యకర్తల్లో అదే జోరు. ఏవిధీ ఆశించకుండా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే విజయం సాధ్యమైందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని సీఎం తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలను గెలిచి సత్తా చాటాం అని, ఈసారి ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 'రాయలసీమలో మహానాడు అంటే తిరుపతిలో ఉండేది. తిరుమల తొలిగిడప కడపలో ఈరోజు మహానాడు చేసుకుంటున్నందుకు ఆనందంగా ఉంటున్నారు. అనంతరం సభ ప్రారంభమైంది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది. అని సీఎం చంద్రబాబు అన్నారు. ఉదయం 10 గంటల వరకు ప్రతినిధుల నమోదు కార్యక్రమం జరిగింది. సీఎం చంద్రబాబు పార్టీ సభ్యత్వాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అక్కడ ఏర్పాటు- చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారు, తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఏపీలో నేరస్తులకు చోటు లేదని, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామన్నారు. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం అని, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ అవినీతి, అక్రమాలపై రాజీలేని పోరాటం చేశాం అని.. అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. మూడు రోజుల పాటు మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఈ రాష్ట్ర దశ దిశ మార్చే కార్యక్రమాలు చేపడతాం. తండ్రి ఆస్తిలో బాలికలకు హక్కు దగ్గర నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకు మహిళలకు పెద్దపీట వేశాం. రాజకీయ పాఠశాలలో నేను నిత్య విద్యార్థిని. నేను ఒక సైనికుడిని, నిరంతరం పోరాటం చేస్తా. విరీథ, నేను కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయ గలుగుతాం. తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తుంది. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాటం చేశాం. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఏ పార్టీలో చూసినా టీడీపీ పార్టీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారు. కేంద్రంలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. దేశంలోనే అన్ని పార్టీలు మనల్ని చూసి టీసీలను గుర్తించేలా వచ్చారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలలో టీడీపీ కీలక పాత్ర పోషించింది. కడపలో జరుగుతున్న ఈ మహానాడు ఒక చరిత్రను తిరగరాస్తుంది' అని సీఎం చంద్రబాబు






అన్నారు. జల హారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడం కోసమే నదులు అనుసంధానం చేపట్టాం. హైటెక్ సిటీతో హైదరాబాదులో ఆనాడు నేను ఐటీని ప్రారంభించాను. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీకి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం. విజన్ ఆంధ్రతో 2047లో తీసుకొస్తాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీనే మన విధానం. 2047కు పేదరికం లేకుండా చేస్తాం. ఆర్థిక అసమానతలు తొలగించి అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే నా ధ్యేయం. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాం. టీ-డపీ అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై మనం చేసిన ఉద్యమం దేశవ్యాప్తంగా సంచలనం. వైసీపీ ప్రభుత్వంలో స్కామ్ లెక్కలు లెక్క పెడుతున్నాం. అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదు. ఏపీలో నేరస్తులకు చోటు లేదు, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తాం. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదు' అని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్నినిలబెడుతున్నాం. ప్రజల్లో అలజడి పోయింది, అశాంతి పోయింది. కూటమి ప్రభుత్వంతో మనశ్శాంతి వచ్చింది. 64 లక్షల మందికి పెన్షన్లు పెంచాం. దీపం పథకంతో కోటి మందికి లబ్ధి చేకూర్చాం. అర్చకులు, ఇమాములు, మౌజన్‌లకు గౌరవ వేతనాలు పెంచాం. పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచి పెట్టు-డులు తెస్తున్నాం. 76 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. 10 లక్షల కోట్లు- వారసత్వ అప్పు ఉంది. పాఠశాలలు ప్రారంభించే లోపు తల్లికి వందనం ఇస్తాం. రైతుకు న్యాయం చేయడానికి టీడీపీ సిద్ధంగా ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం అని సీఎం చెప్పుకొచ్చారు. భారతదేశంలో మళ్లీ పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. పెద్ద నోట్ల రద్దుతో దేశంలో అవినీతి తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం చలామణిలో ఉన్న రూ.500 నోట్లను కూడా రద్దు చేసి.. ఆర్థిక లావాదేవీలను డిజిటల్‌లోకి పూర్తిగా మారిస్తేనే అవినీతిని రూపుమాప వచ్చన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వాట్సప్ గవర్నర్స్ తీసుకొచ్చాం అని, ఇది ఒక గేమ్ చేంజర్ అని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం అని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కడపలో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు 2025లో సీఎం ప్రసంగించారు. అన్నదాతకు రూ.20,000 ఇస్తున్నాం. మూడు విడతలుగా రైతుల అకౌంట్లో నగదు జమ చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు శుభవార్త చెబుతూ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం. ప్రభుత్వ పనితీరు పైన కూడా ఎప్పటికప్పుడు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపడతాం. పనిచేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. దేశంలో పెద్ద నోట్లు రద్దు చేయండని, డిజిటల్ కరెన్సీ తేవాలని ప్రధాని నరేంద్ర మోడీని కోరా. అన్ని పెద్ద పెద్ద నోట్లు రద్దు చేయాలి, అప్పుడే ఈ దేశంలో పూర్తిగా అవినీతి నశిస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి పూర్తి చేస్తాం. రాయలసీమ సమగ్ర అభివృద్ధి నా బాధ్యత. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఫ్యాక్షన్‌ను అంతం చేశాం. పోయిన ఐదు సంవత్సరాలలో ఇరిగేషన్ కోసం ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. హంద్రీనీవా కాలవ పనులు ఏడదిలో పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. కడపలో కొప్పర్తి, కర్నూలులో ఓర్వకల్‌ను పారిశ్రామికవాడగా అభివృద్ధి చేస్తా. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెడతా. దేశంలో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా నిలిపేందుకు నిరంతరం పనిచేస్తాం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## అటవీశాఖ అధికారులతో టీటీడీ ఈవో, అదనపు ఈవో సమీక్ష..



**తిరుమల, మే27(నినాదం న్యూస్):** తిరుమలలోని అలిపిరి మెట్ల మార్గం, ఘాట్ రోడ్డుల వద్ద ఇటీవల కాలంలో వన్యమృగాలు, ముఖ్యంగా చిరుతపులుల కదలికలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మానవ-వన్యప్రాణి ఘర్షణల నివారణ చర్యలపై మంగళవారం గోకులం సమావేశ మందిరంలో ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం జరిగింది. టీటీడీ ఈవో జె. శ్యామల రావు (వర్చువల్), అదనపు ఈవో వెంకయ్య చౌదరి టీటీడీ అటవీ శాఖ, అటవీ శాఖ, వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు..**

- అలిపిరి మెట్ల మార్గంలో భక్తుల భద్రతకు అదనపు సిబ్బంది కేటాయింపు
- ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ ద్వారా చెత్తను తొలగించేందుకు చర్యలు
- టీటీడీ అటవీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆరోగ్య, విజిలెన్స్ శాఖలతో కలిసి అటవీ శాఖ సమన్వయంతో నడకమార్గంపై నిరంతర జాయింట్ డ్రైవ్ నిర్వహణ.
- మానవ-వన్యప్రాణి ఘర్షణ నివారణకు తక్షణ, దీర్ఘకాలిక చర్యల రూపకల్పనలో %ఔఅశ్రీసశ్రీఅటవ ×అర్‌ఈబ్వ%, అటవీ శాఖల సహకారం.
- అలిపిరి మార్గాన్ని "చిరుత రహిత ప్రాంతంగా" మార్చేందుకు కెమెరా ట్రాపులు, స్మార్ట్ స్టిక్స్, బయో ఫెసన్సింగులు, నెట్ గన్స్, హై ఫ్లాష్ టార్చులు, పెప్పర్ స్ప్రే తదితర రక్షణ పరికరాల వినియోగం.
- నిషేధిత ఆహార పదార్థాల అమ్మకంపై దుకాణదారులకు ఆంక్షలు, అవగాహన కల్పించడం.
- అలిపిరి మెట్ల మార్గంలో 2.5 కిలోమీటర్ల పొడవు ఉన్న ఏడో మైలు నుంచి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం వరకు పటిష్ట భద్రత కల్పన, నిఘా పై ప్రత్యేక దృష్టి.
- ప్రతి నెల మానవ-వన్యప్రాణి ఘర్షణలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రణాళికల పురోగతిని సమీక్షించడం. ఈ సమావేశంలో వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీనియర్ సైంటిస్ట్ డా. రమేష్ కృష్ణమూర్తి, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, డి.ఎఫ్.ఓ వివేక్ ఆనంద్, టీటీడీ డీసీఎఫ్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవోలు సోమన్నారాయణ, వెంకటేశ్వరులు, ఆరోగ్య అధికారి డా. మధుసూదన్, వీజీవో సురేంద్ర, అలిపిరి ఏవీఎస్ ఓ రమేష్ కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు కొత్తజడ్జిలు

**హైదరాబాద్, (నినాదం):** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదిలీకి సుప్రీంకోర్టు జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం ప్రతిపాదించింది. మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు బదిలీ కొలీజియం ప్రతిపాదించింది. కర్నాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుమలత, జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు బదిలీ ప్రతిపాదించింది. పట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని, తెలంగాణ హైకోర్టు జడ్జి సుజయ్ పాల్ కల్‌కత్తా హైకోర్టుకు బదిలీ కొలీజియం సిఫారసు చేసింది. కర్నాటక హైకోర్టుకు చెందిన జస్టిస్ వీ కామేశ్వరరావు ఢిల్లీ హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జమీర్ కలకత్తా హైకోర్టుకు, గౌహతి హైకోర్టుకు చెందిన జస్టిస్ మనాష్ రంజన్ పాఠక్ ఒడిశా హైకోర్టుకు, బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ నితిన్ వాసుదేయో సాంబ్రే ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రతిపాదించింది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాకు చెందిన పంజాబ్-హర్యానా హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమన్ శ్యామ్‌ను బాంబే హైకోర్టుకు, పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ప్రకాశ్ శర్మ రాజస్థాన్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ చౌదరి ఢిల్లీ హైకోర్టుకు, కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ కర్నాటక హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ మధ్యప్రదేశ్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లా ఢిల్లీ హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్ బాంబే హైకోర్టుకు, పంజాబ్-హరియానా హైకోర్టు న్యాయమూర్తి సుధీర్ సింగ్ పట్నా హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అరుణ్ కుమార్‌ను ఢిల్లీ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జయంత్ బెనర్జీ కర్నాటక హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

## 99 రూపాయలకు ఎకరా ఇచ్చినట్లు రుజువు చేస్తావా

అన్నట్టు ఉందని వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలో పరిశ్రమలను తరిమేశారని మండిపడ్డారు. లిక్కర్ కేసులో దర్యాప్తు పారదర్శకంగా సాగుతోందని మంత్రి అన్నారు. సీఎం పదవి పోయాక కూడా జగన్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. రాబోయే ఐదు దశాబ్దాలు పార్టీ భవిష్యత్ బాగుండాలని.. అందుకనే సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టామని అన్నారు. లోకేష్ పార్టీలో ఒక భాగమే అని... ఆయనే పార్టీ కాదని అన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా చేస్తానని.. పార్టీ కార్యకర్తలు ఏ పదవి అడిగినా ఇస్తామని అన్నారు. సీనియర్లు, జూనియర్లు కలిసి పని చేయాలని.. అప్పుడే పార్టీ ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. కార్యకర్తల్లో కసి ఉందని... బాగా ఆక్టివ్‌గా ఉన్నారన్నారు. అధికారంలో ఉన్నామని.. అధికారంలోకి వచ్చాక అహం ఉండకూడదని అన్నారు. ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తామని.. మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఈ గ్రూప్ ఉంటుందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి భేటీ అవుతారన్నారు. ఇందులో కార్యకర్తల సాధక బాధలు తెలుసుకుంటారని చెప్పారు. పార్టీలో ఎప్పుడు చర్చ అనేది ఉండాలని.. అప్పుడే పార్టీ వైబ్రెంట్‌గా ఉంటుందని అన్నారు. గడిచిన 11 నెలల్లో అన్ని ప్రాంతాలకు ప్రాజెక్టులు వచ్చాయన్నారు. రాయలసీమలో రెన్యువల్ పవర్‌ను తీసుకొచ్చామని తెలిపారు. సజ్జన్ జిందాల్ కడపలో స్టీల్ ఫ్యాక్టరీ పెట్టేందుకు ముందుకు వచ్చారని.. మరో 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తే ఇక విశాఖ నగరాన్ని అందుకోలేమన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో చేస్తోందని వ్యాఖ్యానించారు. మద్యం కుంభకోణంలో జగన్ వైఖరి దొంగే.. దొంగ దొంగ అన్నట్టు-గా ఉందని ఎద్దేవా చేశారు.రాష్ట్రానికి ఇక పరిశ్రమలు వస్తాయే కానీ.. ఒక్కటి కూడా బయటకు పోదని స్పష్టం చేశారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోవటానికి ఏపీలో ఇప్పుడు వైకాపా ప్రభుత్వం లేదన్నారు. పార్టీ తనకు ఏ బాధ్యత అప్పగించినా నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన అందరికీ పదవులు వస్తాయని, పదవులు రాలేదని నేతలు అలకబూనడం మానేయాలని హితవు పలికారు. తాను విద్యాశాఖ మంత్రి అయ్యాక ఏపీలో ఏ ఒక్క పాఠశాల కూడా మూసివేయలేదన్నారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని వైకాపా నేతలు కళ్లు తెరిచి చూడాలన్నారు.పార్టీ కార్యకర్తలు అందరికి ఒకేసారి న్యాయం చేయలేమని.. కానీ పార్టీ కోసం పని చేసిన చాలా మందికి పదవులు ఇచ్చామన్నారు. వన్ క్లాస్ వన్ టీచర్ పాఠశాలలు 9,800 పాఠశాలలు ఏర్పాటు- చేశామన్నారు. ఒక్క పాఠశాల కూడా మూయలేదన్నారు. ప్రధానితో రెండు గంటల సేపు కూర్చోవడం తన అదృష్టమని చెప్పుకొచ్చారు. 'నేను ప్రధానికి 20 ప్రశ్నలు వేశాను. ఆయన నాకు తండ్రిలా సమాధానం చెప్పారని అన్నారు. ప్రభుత్వానికి ఎంత సమయం కేటాయిస్తామో పార్టీకి కూడా అంత సమయం కేటాయిస్తామని వెల్లడిరచారు. ఈ సారి ప్రభుత్వం, పార్టీని రెండు బ్యాలెన్స్ చేస్తామని తెలిపారు. కుప్పంలో ఎనిమిది సార్లు చంద్రబాబు గెలిచారు కాబట్టి ఆయన మార్క్ డెవలప్‌మెంట్ కనిపిస్తుందన్నారు. ఇదిలావుంటే మహానాడు వేదికగా టీడీపీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కి కీలక బాధ్యతలు అప్పగిస్తారనే చర్చ సాగుతోంది.. మరోవైపు, లోకేష్‌ను డిప్యూటీ సీఎంను చేయాలనే అభిప్రాయం కూడా గతంలో గట్టిగానే వినిపించింది.. అయితే, ఇప్పుడు ముఖ్యమంత్రి పదవిపై మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తదుపరి సీఎం విరీరేగా అన్న విరీడియా ప్రశ్నకు లోకేశ్ సమాధానమిస్తూ.. ముఖ్యమంత్రి పదవికి అంత తొందరేముందని ప్రశ్నించారు.. సీఎం చంద్రబాబు యంగ్ అండ్ డ్కెనమిక్ నాయకులు.. ఆయన ఇంకా యువ నాయకుడే అని అభివర్ణించారు.. దేశానికి ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం చాలా అవసరం.. ప్రజలకు సేవ చేసేందుకు పదవితో సంబంధం లేదన్నారు. అధికారంలోకి వచ్చాం కాబట్టి అంతా బాగుందనే భావన సరికాదు.. క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్తేనే వాస్తవాలు తెలుస్తున్నాయన్నారు లోకేష్.. వీరయ్య చౌదరికి నివాళులర్పించేందుకు వెళ్తే పొగాకు రైతుల సమస్యలు తెలిశాయి. వెంటనే అధికారులను, మంత్రుల బృందాన్ని అప్రమత్తం చేశాం.. పార్టీకి నిరంతరం ఫీడ్‌బ్యాక్ అవసరం అనటానికి ఇదో ఉదాహరణగా పేర్కొన్నారు.. కింది స్థాయి అభిప్రాయాలపై నిరంతరం చర్చ జరగాలి.. పార్టీ బలంగా ఉండాలి.. సంస్థాగతంగా బాగుండాలని విరీడియా చిట్‌చాట్‌లో పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీ లక్ష్యం. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని కుటుంబాలకు సామాజిక సమన్యాయం చేయాలి. అందుకే ప్రతివారికి న్యాయం చేసేలా సోషల్ రీ ఇంజనీరింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు.. మనరాష్ట్రంలో బలమైన యువశక్తి ఉంది. వారికి సరైన అవకాశాలు ఇస్తే దూసుకుపోతారు. అన్నిరంగాల్లో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే యువగళం లక్ష్యంగా పేర్కొన్నారు.


## పేదలకు అండగా నిలిచింది తెలుగుదేశమే

- తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ టిడిపి
- భవిష్యత్ కోసం ఆరు శాసనాలను ప్రతిపాదించిన లోకేశ్



**కడప, మే27(నినాదం న్యూస్):** పేదలకు కడుపు నిండా భోజనం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. కడపలో నిర్వహించిన మహానాడులో ఆయన మాట్లాడారు. తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ తెదేపా అని అన్నారు. మనకు ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్త కాదు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా. అవి 1. తెలుగుజాతి విశ్వఖ్యాతి, 2. యువగళం, 3. స్త్రీశక్తి, 4. పేదల సేవల్లో సోషల్ రీఇంజినీరింగ్, 5. అన్నదాతకు అండగా, 6. కార్యకర్తలే అధినేత. అన్ని రంగాల్లో మన తెలుగువారు ప్రపంచంలోనే ముందుండాలి. పని చేసేవారిని ప్రోత్సహిస్తాం. ఎత్తిన పసుపు జెండా దించకుండా కార్యకర్తలు పార్టీకి కాపలా కాశారు. అందుకు ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నానని అన్నారు. . ఎన్టీఆర్.. పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిది. తెలుగు వాళు ఎక్కడ ఇబ్బంది పడినా స్పందించేది మన పార్టీనే. ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు ఎప్పటికప్పుడు నేతలు, కార్యకర్తలు కష్టపడాల్సిందే. ప్రణాళికలు సిద్ధం చేసి.. మహానాడులో చర్చించి నిర్ణయాలు తీసుకుందాం. తెలుగువారి ఆత్మగౌరవం పార్టీ సిద్ధాంతం అని లోకేశ్ తెలిపారు. పేదరికం లేని సమాజం టీడీపీ లక్ష్యం అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో కూడా మార్పు రావాలని, మహానాడు వేదికగా మరో 40 సంవత్సరాలు పార్టీ నడపడానికి కావలసిన అంశాలపై చర్చించాలన్నారు. 58 మంది మొదటిసారిగా గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారు. గత ప్రభుత్వంలో అసెంబ్లీ సాక్షిగా తల్లులను అవమానించారు. సొంత తల్లి చెల్లిని మెడపెట్టి గెంటేశారు. అర్థమైందా రాజా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. టీడీపీకి ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్తకాదు' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా అని మంత్రి తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా కేసు నమోదు



**పశ్చిమ గోదావరి, మే27(నినాదం న్యూస్):** భారత్‌లో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్ర, కేరళలో అధికంగా నమోదవుతున్నాయని ఇటీవల కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయి. కేంద్ర ప్రభుత్వ అలర్ట్ కారణంగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాల్లో కరోనా వార్డులను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో ప్రజలను మళ్లీ కొవిడ్ వ్యాప్తి భయాందోళనకు గురిచేస్తోంది. ఈ తరుణంలో ఏ చిన్న లక్షణం కనిపించిన ప్రజలు ఆస్పత్రులకు పరుగులు తీసి కరోనా టెస్టులు చేయించుకుంటున్నారు. దీంతో రోజు రోజుకి కొత్త కేసుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసు నమోదైంది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో కరోనా కేసు నమోదైనట్లు వైద్యులు తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఓ వ్యక్తికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. ఇటీవల గుంటూరు జిల్లాలో ఓ ఆస్పత్రిలో కరోనా కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న లక్షణం కనిపించిన వైద్యులను సంప్రదించాలని సూచించారు.

## కడపలో అట్టహాసంగా టిడిపి మహానాడు

- తెలుగుదేశం జెండా.. జాతికి అండ
- మంత్రి అచ్చన్నాయుడు



**కడప,మే27(నినాదం న్యూస్):** అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కడపలో అట్టహాసంగా ప్రారంభమైంది. కడప అంతటా వ న ు వు ు య ు వు ు య్యంది. మూడురోజుల పాటు జరిగే మహానాడుకు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్‌తో పాటు, మంత్రులు అచ్చెన్నాయుడు, కేశవ్, అనిత తదితర నేతలుమాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. చంద్రబాబు ఫొటో ప్రదర్శన, రక్తదాన శిబిరాల్ని ప్రారంభించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి , పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జెండా.. తెలుగు జాతికి అండ అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికపై మంత్రి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. వైసీపీ భూస్థాపితం అయిపోయిన పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్ కుంభకోణాలతో జగన్ అండ్ కో టీ-మ్ ప్రజా సంపద దోచుకుందని ఆరోపించారు. వస్తున్నా మీ కోసం అని నాడు చంద్రబాబు భరోసా ఇచ్చారని.. యువగళం పేరుతో తెలుగు ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిచారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.అలుపెరగని శ్రామికుడు సీఎం చంద్రబాబు అని ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా నిలబడి పోరాడారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటే ఉన్నతస్థాయికి వెళ్లొచ్చని చెప్పారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. యువగళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని పల్లా శ్రీనివాస్ వెల్లడించారు. వైసీపీ పాలనలో పార్టీ అధ్యక్షుడి నుంచి కార్యకర్త వరకు అనేక ఇబ్బందులకు గురయ్యారని వివరించారు.

వైసీపీ మాదిరిగా గాలికి పుట్టిన పార్టీ కాదని, తమది బడుగు, బలహీనవర్గాల నుంచి పుట్టిన పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలన్నా ఎవరికీ సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న టీడీపీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పాటుతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కనబరుస్తున్నారని తెలిపారు. అధికారం ఉన్నా.. లేకున్నా.. ప్రజల కోసమే టీడీపీ రాజకీయం చేస్తున్నదన్నారు.

## ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలి

- సినిమా హాళ్ల నిర్వహణపై డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కీలకఆదేశాలు




**అమరావతి, మే27(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కొత్త చిత్రాల విడుదల సమయంలో టికెట్ ధరల పెంపు కోసం నిర్మాతలు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, సినిమాలు హాళ్ల బంద్ ప్రకటనలు, తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలు, తాజా పరిణామాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పలు కీలక సూచనలు చేశారు. టికెట్ ధరల పెంపు కావచ్చు, సినిమా హాళ్ల నిర్వహణ విషయం కావచ్చు.. ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను పకడ్బందీగా చేయాలన్నారు. త్వరలో విడుదలయ్యే తన సొంత చిత్రం 'హరిహర వీరమల్లు' సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి సంప్రదింపులు చేయాలని, ఇందులో తనమన బేధాలు పాటించవద్దని స్పష్టం చేశారు.

**టికెట్ ధరలు, థియేటర్లలో పానీయాల ధరలపై దృష్టి**

ప్రేక్షకులు సినిమా హాల్ వరకు రావాలంటే, టికెట్ ధర కంటే థియేటర్లలో పాప్‌కార్న్, శీతల పానీయాలు, మంచి నీళ్ల సీసాల ధరలు భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాటి ధరలు ఎంత, ఎంతకు అమ్ముతున్నారు, వాటిలో నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ కూడా చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్‌లలో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలో గుత్తాధిపత్యం నడుస్తోందని ప్రభుత్వ దృష్టికి వచ్చిందని, దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్య పెరుగుతుందని, తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుందని, ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు. థియేటర్లలో తాగునీటి ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ అనేవి యజమానుల కనీస బాధ్యతలని, వాటిని పాటించేలా స్థానిక సంస్థలు చూసుకోవాలని పేర్కొన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, 'ఆ నలుగురు' ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనుక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనుక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలో కూడా విచారణ చేయించాలని పవన్ కళ్యాణ్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనుకగల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దని స్పష్టంగా చెప్పారు. నిర్మాతలను కావచ్చు, నటులను కావచ్చు, దర్శకులను కావచ్చు.. బెదిరింపు ధోరణిలో దారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని విషయాన్ని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి, నిర్మాతల మండలికి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, దర్శకుల సంఘాలకు తెలియజేయాలన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకురాదలచిన కాంప్రహెన్సివ్ ఫిలిం డెవలప్‌మెంట్ పాలసీలో సినిమా రంగం అభివృద్ధికి సూచనలను కూడా తెలుగు సినిమా రంగంలోని సంఘాలు, మండళ్ల నుంచి స్వీకరించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వ లక్ష్యం అదే..

- మంత్రి నాదెండ్ల కీలకవ్యాఖ్యలు



**అమరావతి, మే27(నినాదం న్యూస్):** ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సమావేశానికి ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. 2014-15లో దేశంలో 2వేల స్టాండర్స్ మాత్రమే ఉన్నాయి. ఈ ఏడాది ఈ సంఖ్య 23 వేళ స్టాండర్డ్స్‌కు చేరిందని తెలిపారు. ప్రమాణీకరణ సంఖ్యను 55 వేల వరకు పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. భారత్ తయారీ స్టాండర్డ్స్ 95శాతం హార్మోనైజ్డ్‌గా గుర్తింపు పొందాయన్నారు. హాల్‌మార్కింగ్ విషయంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతోంది. ఇప్పటి వరకు కూడా దేశవ్యాప్తంగా 371 జిల్లాల్లో బంగారం హాల్‌మార్కింగ్ అమలులో ఉందని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా విస్తరణలో భాగంగా ప్రతి జిల్లాలో హాల్‌మార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి నాదెండ్ల తెలిపారు.

## మదన్‌లాల్ మరణం వైరా నియోజకవర్గానికి తీరని లోటు



వైరా, మే 27 (నినాదం న్యూస్): వైరా రింగ్ రోడ్ సెంటర్లో మదన్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు.రింగ్ రోడ్ సెంటర్ నుండి పాత సెంటర్ వరకు భారీ ర్యాలీ వైరా మాజీ శాసనసభ్యులు వైరా నియోజకవర్గ బి ఆర్ఎస్ ఇంచార్జ్ బానోత్ మదన్‌లాల్ ఆకస్మిక మరణం వైరా నియోజకవర్గానికి తీరనిలోటని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. వైరా పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైరా రింగ్ రోడ్ సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. వైరా శాసనసభ్యులుగా బానోతు మదన్లాల్ వైరా ప్రాంత అభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేశారని అదేవిధంగా వైరా మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని. వైరా నియోజకవర్గంలో వైరా కొనిజర్ల కారేపల్లి ఏన్కూరు జూలూరుపాడు మండలాల అభివృద్ధికి తనదైన ముద్రవేశారని అన్నారు. వైరా నియోజకవర్గంలో రఘబలి తర్వాతికే వైరా నియోజకవర్గంలో ప్రజ ఒక్కరిని పేరు పెట్టి పిలిచే అంత స్థాయి నాయకుడు మదన్ లాల్ అని అన్నారు. ఆయన ఆకస్మిక మరణం వైరా నియోజకవర్గానికి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మాదినేని దుర్గాప్రసాద్, కామినేని శ్రీనివాసరావు, తన్నీరు నాగేశ్వరావు, లాల్ అహ్మద్, కారుకొండ బోస్, భక్తుల లింగారావు, భక్తుల వెంకటేశ్వర్లు, పల్లెపురము, వెంకటేశ్వరావు, ఏదునూరి శ్రీను పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు నరేష్‌కు ఆర్థికసాయం



ఖమ్మం,మే 27(నినాదం): వైఎస్ఆర్ నగర్ కు చెందిన మంచికంటి నరేష్ (55) కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయ్యి దెబ్బలు తగిలి చికిత్స పొందుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు వైఎస్ ఆర్ నగర్ లో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం చేసి మీకు మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన తోటి ఉద్యమకారుడు, బిసి సంఘ నాయకులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ వారి వెంట నాయి బ్రాహ్మణ నగర కమిటీ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ సేవలు మర్చిపోలేనివి

- ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మం,మే 27(నినాదం): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.హైదరాబాద్ లోని ఒక ప్రముఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన మదన్ లాల్ భౌతిక కాయాన్ని ఖమ్మం కవిరాజ్ నగర్ రోడ్డు నంబర్ 16లో ఉన్న ఆయన నివాసానికి తరలించారు.విషాదవార్త తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రి అజయ్ కుమార్ లు హైదరాబాద్ నుంచి బయలుదేరి ఖమ్మం చేరుకున్నారు. స్వర్గీయ మదన్ లాల్ పార్థివదేహాన్ని ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,జేడీప్ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండాల కృష్ణ (ఆర్జేసీ) తదితర ప్రముఖులు సందర్శించి పూలదండలువేసిఘనంగానివాళులర్పించారు.దివంగత నాయకుడు మదన్ లాల్ సతీమణి మంజుల, సోదరులు సుందర్ లాల్,మంగీలాల్, కుమారుడు మృగేందర్ లాల్, కూతురు మనీషా లక్ష్మిలను ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ తదితర ప్రముఖులు ఓదార్చి, పరామర్శించారు,తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన అకాల మరణం గురించి తెలిసిన బంధుమిత్రులు, బీఆర్ఎస్ శ్రేణులు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మదన్ లాల్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

## మదన్ లాల్ మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు

- మదన్‌లాల్ భౌతికఖాయానికి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర



ఖమ్మం, మే27(నినాదం): వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణోత్ మదన్‌లాల్ మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని కవిరాజ్ నగర్ నందు ఉన్న మదన్ లాల్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అన్నారు. గెలిచిన, ఓడిన ప్రజల పక్షాన నిలబడ్డారని పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మదన్‌లాల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుంచేసుకుంటూ ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా వైరా నియోజకవర్గంలో మదన్‌లాల్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఆయన ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకుడిగా పేరుగాంచారని, ఎల్లప్పుడూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండేవారని తెలిపారు. నియోజకవర్గంలో సామాజిక న్యాయం కోసం ఎంతో పోరాడిన మదన్‌లాల్, గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. చివరి దాకా పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నారని నామ తెలిపారు. మదన్ లాల్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, అనుచరులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని నామ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, దిశా కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, బత్తుల శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, ఏదునూరి శ్రీను, పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, రాంబాబు, నరేష్ తదితరులు ఉన్నారు.

# ఇందిరా మహిళ డెయిరీ కార్యాచరణ వేగవంతం చేయాలి

- ఇందిరా మహిళా డెయిరీ, రాజీవ్ యువ వికాసంపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, మే27(నినాదం): ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణ ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ, రాజీవ్ యువ వికాసం, మహిళా మార్ట్ ప్రారంభోత్సవంపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా డెయిరీ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. యూనిట్ల కొరకు పశుగ్రాసం పెంపకానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇదివరకే ఉన్న గేదెల పాల ఉత్పత్తి పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నాణ్యమైన పశుగ్రాసం పెంపకం చర్యలు తీసుకోవాలని, ఇందుకై ప్రతి గ్రామంలో రైతులను గుర్తించి వారికి పశుగ్రాసం విత్తనాలు తదితర సహకారం అందజేయాలని, లబ్ధిదారులు, పశుగ్రాస రైతులను టై అప్ చేయాలని అన్నారు. ప్రతి నెల1000 గేదెలు కొనుగోలుకు కార్యాచరణ చేయాలని, జులై నుండి కొనుగోలు ప్రారంభం కావాలని కలెక్టర్ అన్నారు. కొనుగోలుకు వారం వారిగా కార్యాచరణ చేసి, ఏ వారం ఏ ఏ లబ్ధిదారులకు అందజేస్తుంది ప్రణాళిక చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ పిదప, యూనిట్ల పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. యూనిట్లు ఉన్నవి లేనివి తనిఖీలు చేస్తూ, వాటికి కావాల్సిన చికిత్సలు, మందులు అందజేయాలని, పాల ఉత్పత్తి పెరిగేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. యూనిట్ల ఇన్సూరెన్స్ కొరకు ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించాలన్నారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల వివరాలు కార్పొరేషన్, బ్యాంకుల వారిగా సిద్ధం చేయాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులు పరిశీలన పిదప ఆయా బ్యాంకులకు అందజేయాలన్నారు. ఇప్పటివరకు 7722 ప్రతిపాదనలు బ్యాంకులకు పంపగా, 5183 లకు సమ్మతి అందినట్లు తెలిపారు. జూన్ 2 న అన్ని వర్గాలకు సంబంధించి రాజీవ్ యువ వికాసం మంజూరులు అందజేతకు చర్యలు చేపట్టాలన్నారు.ఖమ్మం నగరంలో అన్ని హంగులతో మహిళా మార్ట్ ప్రారంభోత్సవానికి సిద్ధం అయినట్లు కలెక్టర్ అన్నారు. ఇంకనూ మిగులు ఏర్పాట్లు ఉంటే బుధవారం ఉదయం లోగా పూర్తి చేయాలన్నారు.

ఈ సమీక్షలో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. శ్రీనివాస రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు

- మహిళా మార్ట్‌ను లాభాల బాటలో నడిపేలా అవసరమైన కార్యచరణ
- సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ప్రారంభ ఏర్పాటు పనులను పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం,మే 27(నినాదం): మహిళా సంఘాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఖమ్మం మహిళా మార్ట్ బుధవారం మంత్రులచే అధికారంగా ప్రారంభోత్సవంకు సంసిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వెల్లడించారు.మంగళవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులోని ఖమ్మం మహిళా మార్ట్ ను సందర్శించి మంత్రులచే ప్రారంభోత్సవ ఏర్పాటు పనులను పరిశీలించారు. మార్ట్ లో ఏర్పాటు చేయు ఆర్గానిక్ ఉత్పత్తులు, మహిళాలచే చేసిన తినుబండారాలు, బొమ్మలు, ఎక్విప్మెంట్ లపై, ప్రొడక్ట్స్, స్వయం తయారీ ఇతర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఖమ్మం బ్రాండ్ మార్క్ ను పరిశీలించారు. మార్ట్ ఆకర్షణీయంగా ఉండే విధంగా కంప్యూటరైజ్ బిల్లు, లోగోల నిర్వహణ పట్ల అధికారులను కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మహిళా మార్ట్ నిర్వహణపై మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా మహిళా సంఘాలకు ప్రత్యేక కార్యచరణ రూపొంచామని చెప్పారు. మహిళా మార్ట్ లో ఏ.సి. ఏర్పాటు ద్వారా ప్రతి నెలా కరెంట్ బిల్లు అధికంగా వస్తుందని, మహిళా మార్ట్ ప్రారంభించిన తర్వాత నిర్వహణ బాధ్యత స్వశక్తి మహిళా సంఘాలపై మాత్రమే ఉంటుందని, వీటిని పరిశీలించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా మార్ట్ ముందు భాగంలో ఉన్న ఓపెన్ స్పేస్ లో రిటైల్ బిజినెస్ క్రింద ఏర్పాటు చేస్తున్న వాటిని, వర్షం వచ్చిన కూడా ఇబ్బంది లేకుండా నీడలో కూర్చొనే విధంగా సీటింగ్ అరేంజ్మెంట్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.మహిళా మార్ట్ నిర్వహణ కట్టుదిట్టంగా ఉండాలని, సామాన్లు అందంగా పొందికగా అమర్చాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళా మార్ట్ లో పెట్టే వస్తువుల స్టాక్ నిల్వలు పకడ్బందీగా భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పీఆర్ ఈఈ మహేష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా క్లినిక్‌ను సందర్శించిన జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి



ఖమ్మం, మే 27(నినాదం): ఖమ్మం అర్బన్‌లోని పాత మునిసిపాలిటీలో ఏర్పాటుచేసిన ఆరోగ్య మహిళా క్లినిక్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి సందర్శించి మెడికల్ ఆఫీసర్, నర్సింగ్ ఆఫీసర్ మరియు వైద్యశాఖ సిబ్బంది అందిస్తున్న ఓ.పి. సేవలను పరిశీలించారు. జిల్లాలోని వివిధ పి.హెచ్.సి.లు, యూ.పి.హెచ్.సి.ల ద్వారా ప్రతి మంగళవారం డాక్టర్లచే రెఫర్ చేసి పంపించబడిన మహిళలతో డి.ఎం.హెచ్.ఓ. డా. బి. కళావతి బాయి మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రతి మంగళవారం ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో మహిళలకు నిపుణులైన వైద్యులు, వైద్య సిబ్బందిచే లాబొరేటరీ పరీక్షలు, సేవలు, మందులు మరియు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తోందని తెలిపారు. మహిళలకు అందించే 8 రకాల సేవలు ... డయాబెటిస్ (మధుమేహం ), రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలతో పాటు ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ కు సంబంధించిన స్క్రీనింగ్ టెస్టులు, థైరాయిడ్ టెస్ట్, అయోడిన్ లోపం, ఫోలిక్ యాసిడ్, ఐరన్, విటమిన్ బీ 12, విటమిన్ డి పరీక్షలు, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి తగిన మందులను అందజేస్తున్నారు. మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు, పెల్విక్ ఇన్ఫ్లమేటరీ వ్యాధులకు సంబంధిచిన టెస్టులు, చికిత్సలు, నెలసరి సమస్యలపై పరీక్షలు చేసి వైద్యం అందిస్తున్నారు. పిల్లలు కాని మహిళలకు సంతాన సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు చేసి అవగాహన కలిగిస్తూ, అవసరమైనవారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు కూడా చేస్తున్నారు. మోనోపాజ్ దశకు సంబంధించిన టెస్టులు కూడా నిర్వహించి, రిపోర్ట్స్ ఆధారంగా అవసరమైన వారికి హార్మోన్ రీప్లేస్మెంట్ థెరపీ కూడా చేస్తున్నారు. అంటువ్యాధుల పరీక్షలు చేసి, అవసరమైన వారికి వైద్యం అందిస్తున్నారు. బరువు నియంత్రణ, యోగా, వ్యాయామం వంటివాటిపై అవగాహన కలిగిస్తున్నారు. జనన నియంత్రణ, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు, రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రఫీ, అండాశయ మరియు ఇతర క్యాన్సర్ల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నారు. హార్మోన్ పరీక్షలు నిర్వహించి చికిత్సలు కూడా చేస్తున్నారు కాబట్టి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళలు ఈ ఆరోగ్య మహిళా క్లినిక్ లను సందర్శించి ఆరోగ్యాన్ని పొందాలని, ఇక్కడ ఆరోగ్యం పట్ల ఇస్తున్న ఆరోగ్యవిద్య పట్ల అవగాహనా ఏర్పరచుకొని ఆరోగ్యంగా ఉండడమే కాకుండా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నివారణ చర్యలను తెలుసుకొని పాటించాలని, ఆరోగ్యవంతమైన మహిళలు కుటుంబానికి, సమాజానికి, దేశానికి వరం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. కార్యక్రమంలో డా. దేవిశ్రీ, డా. మెహెనాజ్, గురువమ్మ తదితరులు ఈరోజు సేవలు అందించారు.తదుపరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి పల్లె దవాఖాన ' ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, కోర్టుల సముదాయంలోని ప్రభుత్వ డిస్పెన్సరిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి సంధర్శించి అందుతున్న సేవల గురించి పేషంట్లతో వాకబు చేశారు.

## రూ. 3 కోట్ల విలువైన అల్ప్రాజోలం పట్టివేత

- వివరాలు వెల్లడించిన సీపీ సాయి చైతన్య




నిజామాబాద్ ప్రతినిధి, మే 27 (నినాదం న్యూస్) : అంతర్రాష్ట్ర డ్రగ్ పెడలింగ్ రాకెట్ ముఠా గుట్టును జిల్లా పోలీసులు రట్టు చేశారు. వీరి నుంచి రూ. 3కోట్ల విలువైన అల్ప్రా జోలంను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సీపీ సాయి చైతన్య మంగళవారం పోలీసు కమిషనర్ కార్యాలయంలో వెల్లడించారు. ఈకేసులో ప్రధాన నిందితులు అమర్ సింగ్, బాబు బస్వరాజ్ లు కెమికల్ ఇండస్ట్రీ పేరిట అనుమతి తీసుకొని అల్ప్రాజోలం తయారు చేసి రవాణా చేస్తున్నారు. వీరి నుంచి లక్ష్మణ్ గౌడ్ అల్ప్రాజోలం తీసుకొని కల్లు డిపోలకు సప్లయి చేస్తున్నాడు. ఈక్రమంలో బోధన్ మండలం సాలూర గ్రామంలో 2.5 కిలోల అల్ప్రాజోలం డెలివరీ ఇస్తూ ఈనెల 15న లక్ష్మణ్ గౌడ్ పోలీసులకు పట్టుబట్టాడు. అనంతరం పోలీసులు లక్ష్మణ్ గౌడ్ తో పాటు అమర్ సింగ్, బాబు బస్వారాజ్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. విచారణపై జరిపిన పోలీసులు వీరి చెప్పిన వివరాలతో అల్ప్రా జోలం, నగదు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని ఉమెర్గా నుంచి షోలాపూర్ వరకు రూ. 3కోట్ల విలువైన అల్ప్రా జోలం స్వాధీనం చేసుకున్నారు. సతారాలో రూ12,00,000 సతారా లో ఎంఐడీసీ కంపెనీ కార్యాలయంలో రూ.4 కోట్ల విలువైన కెమికల్స్, ఓ కారును బోధన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా పోలీసులను సీపీ అభినందించారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రజలు భాగస్వాములు కావాలని సీపీ పిలుపునిచ్చారు.

## నేటినుంచి కాంగ్రెస్ ప్రత్యేక సమావేశాలు

నిజామాబాద్ ప్రతినిధి, మే 27 (నినాదం న్యూస్) : పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఈనెల 28 నుంచి 30వరకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణు తెలిపారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచనల మేరకు డివిజన్ ల వారీగా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. డివిజన్ అధ్యక్షులుగా పని చేయాలనుకునే వారితోపాటు ఇప్పటికే డివిజన్ అధ్యక్షులుగా కొనసాగుతున్న వారు తమ బయో డేటా, ఆధార్ కార్డు, ఎలక్షన్ కార్డు వెంట తీసుకొని నిర్ణీత తేదీల్లో సమావేశానికి హాజరు కావాలని వేణు సూచించారు. ప్రతి డివిజన్ నుంచి ముఖ్య కార్యకర్తలు 15 మంది హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీన కంఠేశ్వర్ హౌజింగ్ బోర్డు కాలనీలో 19,20,21,35,36,41,42,43 డివిజన్ ల, అలాగే బాబన్ సహాబ్ పహాడ్ ప్రాంతంలోని మెహబూబ్ ఫంక్షన్ హాల్‌లో 9,10,11,12, 13,14,15,27, 30,31,32 డివిజన్ ల సమావేశాలను నిర్వహించనున్నారు. 29వ తేదీన కోటగల్లీలోని గోనెరెడ్డి కల్యాణ మండపంలో 6,7,8,22,23, 24,25,26,28, 45,50 డివిజన్‌ల, కాంగ్రెస్ భవన్ లో 29,33,34,51,53,54, 55,56,57,58,59,60 డివిజన్‌ల సమావేశాలను, 30వ తేదీన బొబ్బిలి వీధిలోని మున్నూరుకాపు సంఘంలో 44,46,47,48,49 డివిజన్ ల, గౌతం నగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో 16,17,37,38,39,40 డివిజన్ ల సమావేశాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఉత్తమ నాట్య గురువు పురస్కారాన్ని అందుకున్న నవనీత గౌడ్



నిజామాబాద్ ప్రతినిధి, మే 27 (నినాదం న్యూస్) : నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ శివాని నృత్య కళాశాల గురువు తాళ్లపల్లి నవనీత గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో సిరాజ్ డాన్స్ , ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భారతీయ కళా వైభవం -2025 కార్యక్రమంలో నాట్య గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జడ్జి డా.బుర్గుల మధుసుదన్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, ప్రొడ్యూసర్, నటి డా.రాజ కౌశిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ ను చాటుకున్న వారిని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన నవనీత గౌడ్ కు ఉత్తమ నాట్య గురువు పురస్కారం అందుకున్నారు. రవీంద్రభారతిలో నవనీత గౌడ్ తన శివాని అకాడమి ఆధ్వర్యలో చిన్నారులు భరతనాట్యం, కూచిపూడిలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. నవనీత గౌడ్ శివానీ నాట్యమండలిని నెలకొల్పి చిన్నారులకు నృత్యంలో శిక్షణ ఇస్తూ వారిని జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలకు పంపి మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదివే చిన్నారులకు భరత నాట్యం , కూచి పూడి నృత్యాల తరగతులు నిర్వహిస్తూ చిన్నారులను నృత్యంలో మంచి గుర్తింపు తెస్తున్నారు. నాట్య గురువు నవనీత గౌడ్ ను రాష్ట్ర స్థాయి నాట్య గురువు పురస్కారం దక్కడం పట్ల జిల్లా ప్రజలు, ప్రముఖులు, కళాకారులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

- భవిత కేంద్రాల నిర్వహణ, బడి బాటలపై సమీక్షించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, మే27(నినాదం): జిల్లాలోని భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు, 14 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. రాబోయే 20 రోజుల్లోపు 8 భవిత కేంద్రాల్లో టాయిలెట్లు, వాష్ రూమ్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఆకర్షణీయ పెయింటింగ్ వేయాలన్నారు. కేంద్రానికి కావాల్సిన పరికరాలు సమకూర్చాలన్నారు. ఎంత మంది పిల్లలకు రవాణా సౌకర్యం కావాలో గుర్తించి, రవాణా సౌకర్యానికి రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో బడి బాట కార్యక్రమం పకడ్బందీగా కార్యాచరణ చేయాలన్నారు. జీరో నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లి, తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, బోధనపై చైతన్యం తేవాలన్నారు. పాఠశాలల్లో మిగులు వసతుల కల్పన పనులు వెంటనే చేపట్టాలన్నారు. రి పెయింటింగ్, టాయిలెట్లు, సుందరీకరణ పనులు ఉంటే బడి బాట కార్యక్రమానికి ముందే చేపట్టాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో భోజనం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రుచి శుచికరమైన భోజనం పిల్లలకు అందేలా చూడాలన్నారు. సిబ్బంది, పిల్లలతో కలిసి భోజనం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, సీఎంఓ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మదన్‌లాల్ మరణం బాధాకరం

- డాక్టర్ కాపా మురళీకృష్ణ



వైరా, 27 (నినాదం న్యూస్): వైరా మాజీ శాసనసభ్యులు బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బానోతు మదన్ లాల్ మృతి పట్ల ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైరా లయన్స్ క్లబ్బుల ప్రతినిధులు అధ్యక్షులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మదన్ లాల్ అనేక సంవత్సరాలుగా ప్రజల పట్ల నిబద్ధతతో స్నేహ దృక్పథంతో పని చేశారని రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని ఆయన నియోజవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని. ఆయన మృతి పార్టీకి కార్యకర్తలకు తమ గిరిజన సమాజానికి తీరనిలోటని మురళీకృష్ణ అన్నారు. వారి మరణం నియోజకవర్గ ప్రజలకు తీరనిలోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని అన్నారు. అనంతరం మదన్లాల్ పార్థివ దేహానికి నివాళు లర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైరా లయన్స్ క్లబ్ ల అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్, లగడపాటి ప్రభాకర్ రావు, ఉంద్రు శ్యాంబాబు, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కట్టా కృష్ణార్జునరావ్, పులి కృష్ణ అర్జునరావు, ఉయ్యూరు రామకృష్ణ, ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత, లయన్స్ క్లబ్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, రంగా సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మీనారాయణ, ఏపూరి రాజారావు, అబ్బూరి రమేష్, పుప్పాల అనంతరామయ్య, ఏడు నూతల బుచ్చి రామారావు, మిట్టపల్లి సత్యంబాబు, నూకల ప్రసాద్ రావు, నూకల శ్రీనివాసరావు, చింతోజు నాగేశ్వరరావు, తదితరులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## అమ్మనగర్ సమస్యలను పరిష్కరించాలి



నిజామాబాద్ ప్రతినిధి, మే 27 (నినాదం న్యూస్): తమ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, వీధి లైట్లు లేకపోవడంతో రాత్రి వేళలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని నగరంలోని అమ్మనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని, కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం వారిని కలిసి వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రెంజర్ల నరేశ్, బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామియాదవ్, అమ్మనగర్ సంఘం అధ్యక్షుడు యెండల కిషన్, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి కిషన్, ఉపాధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, కోశాధికారి యెండల మహేందర్, దగ్గుల మధుసూదన్, బత్తుల ప్రవీణ్ కుమార్, కత్రోజి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట నిర్వహణపై రైతులకు అవగాహన



**చింతపల్లి, మే 27( నినాదం న్యూస్) :** దేవరకొండ నియోజకవర్గం లోని గుడిపల్లి మండలం చిలక మర్రి గ్రామం లో 'ఆయిల్ పామ్ పంట నిర్వహణ – విది విధానాలపై' జిల్లా ఉద్యానవన శాఖ సహ కారంతో పతంజలి కంపెనీ వారు మంగళవారం రైతులకు భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగానల్లగొండ డి హెచ్ ఎస్ ఓ.అనంత రెడ్డి , పతంజలి కంపెనీ డి జి ఎం. యాదగిరి లు హాజరయ్యారు. ముఖ్యంగా పతంజలి కంపెనీ తరుపున నల్లగొండ జిల్లా మేనేజర్ మధుసూదన్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా రైతులకు సాంకేతిక విషయాలైన అబ్లేషన్, నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, ఆయిల్ పామ్ వీవైల్స్ ప్రాధాన్యత, చౌడు నేలల యాజమాన్యం, సస్యరక్షణ చర్యల గురించి స్పష్టంగా తెలియజేశారు. అనంతరం నల్లగొండ జిల్లా డిహెచ్ఎస్ఓ. అనంత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ పామ్ పై ఇస్తున్న వివిధ రకాల సబ్సిడీలు, ఫామ్ పాండ్ లు, మిషనరీలు, తదితర పరికరాలపై అందిస్తున్న రాయితీల గురించి క్లుప్తంగా రైతులకి వివరించారు. ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్ ఆఫ్ టైప్ మొక్కలపై రైతులకు ఉన్న అపోహలను తొలగించారు. అదేవిధంగా పతంజలి కంపెనీ డీజీఎం.యాదగిరి మాట్లాడుతూ ప్రతి మండలానికి ఒక ఫీల్డ్ అసిస్టెంట్, ప్రతి డివిజన్ కి ఒక ఆఫీసర్ నియమించామని, వారి యొక్క సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎప్పటినుండో రైతులు అడుగుతున్న పామ్ ఆయిల్ మిల్లు గురించి కూడా ప్రస్తావించి అనుముల మండలం లో భూమి తీసుకున్నామని, ఆగస్ట్ లేదా సెప్టెంబర్ నెలలో భూమి పూజ చేసి, 2026 సెప్టెంబర్ వరకు మిల్లు ప్రారంభిస్తామని రైతులకు భరోసా కల్పించా రు. కర్నాటి లింగా రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటలో, కోకో ని అంతర పంటగా వేసుకోవచ్చని సూచించారు. ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ సొసైటీ అధ్యక్షుడు గురువారెడ్డి రైతులలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యకరమానికి సుమారుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 400 మంది ఆయిల్ పామ్ రైతులు హాజరు అయ్యారు. ఆయిల్ ఫామ్ తోటను పెంచుతున్న రైతు వెంకటరెడ్డి తోటలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం లో ఉద్యానవన శాఖ అధికారులు విద్యాసాగర్, శ్వేత, రిషిత, మురళి, నసీమా,పతంజలి కంపెనీ డివిజన్ ఆఫీసర్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాగత ర్యాలీకి మాదిగలంతా తరలిరావాలే

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిరంజీవి మాదిగ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, మే 27(నినాదం):** భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకని ఈనెల 31న వరంగల్ కు వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికేందుకు నిర్వహించే ర్యాలీకి మాదిగలంతా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి ఔన్నత్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా 30 ఏళ్ల సుధీర్ఘ పోరాటాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డును ప్రకటించడం మాదిగ జాతిని తలెత్తుకునేలా చేసిందన్నారు. అదే విధంగా మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం యావత్తు మాదిగ జాతికే గౌరవంగా భావిస్తూ ప్రతి గడప నుండి మాదిగా బిడ్డ తరలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్, నాయకులు మంతెన కరుణాకర్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలే అమ్మాలి

- ఏడీఏ కే శ్రీపాల్



**మహాముత్తారం, మే 27 (నినాదం న్యూస్):** వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పంటల సాగుకు అవసరమ్యే నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే శ్రీపాల్ సూచించారు. మంగళవారం మహాముత్తారం మండలం బోర్లగూడెం రైతు వేదికలో ఫర్టిలైజర్ షాప్స్ డీలర్స్ తో ఆయన సమావేశం ఏర్పాటు నిర్వహించి పలు సూచనలు చేశారు. రైతులకు లూజు పత్తి విత్తనాలు, హాట్ కాటన్ విత్తనాలు అమ్మరాదని, ఎమ్మార్పీకి మించి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. ప్రతి దుకాణంలో స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డ్ , నేమ్ బోర్డ్, మెయింటెన్ చేయాలని, విత్తనాలు, ఎరువులు కృత్రిమ కొరత సృష్టించరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి అనూష , వ్యవసాయ విస్తరణ అధికారులు శివకృష్ణ, శశివర్ధన్, ప్రవళికతో పాటు డీలర్స్ పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో
# న్యూరో వైద్య సేవలు

- రేనోవా సెంచరీ హాస్పిటల్స్ వారిచే

**నినాదం 27 మే (నల్గొండ ప్రతినిధి) :** మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు అత్యుత్తమ న్యూరో వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామని రేనోవా సెంచరీ హాస్పిటల్ హైదరాబాద్ ప్రతినిధి టి. సాయికిరణ్ తెలిపారు. బంజర హిల్స్ లోని ప్రఖ్యాత రేనోవా సెంచరీ హాస్పిటల్ వారి సహకారంతో ప్రతినెల రెండవ నాలుగవ బుధవారాలలో స్థానిక రెడ్డి కాలనీలో గల సుపర్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ప్రఖ్యాత వైద్యులు. కన్సల్టెంట్ న్యూరో సర్జన్. ఆర్.నాగరాజు. ఎంబిబిఎస్, ఎమ్మెస్, ఎం. సి హెచ్ ( న్యూరో సర్జరీ) అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నరాలకు సంబంధించిన పక్షవాతం, మెడ, తలనొప్పి, నడుము నొప్పి, మెదడు, నరాల బలహీనత, స్పర్శ లేమి,వెన్నుముక కణతులు, జ్ఞాపక శక్తి తగ్గడం లాంటి ఎలాంటి సమస్యల కైనా పరిష్కారం లభిస్తుందని ఈ వైద్య సేవలను అందరూ వినియోగించుకోవాలని కోరారు. అపాయింట్మెంట్ కొరకు 9177880351 సంప్రదించాలన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో మహా మృత్యుంజయ హోమం



**కోదాడ/అనంతగిరి, మే 27(నినాదం న్యూస్):** తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి జాతీయ విభాగం నిర్ణయం మేరకు ప్రతి అమావాస్య సందర్భంగా నిర్వహించే మహా మృత్యుంజయ హోమం మంగళవారం నిర్వహించారు. అప మృత్యుభయం, సమస్త దోషాలు,తొలగి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని హోమం నిర్వహించినట్లుగా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. హోమంలో పాల్గొన్న దంపతులు ఎరసాని మన్మధ కుమార్, రమా దంపతులు ,తీర్థం వెంకటేశ్వర శర్మ అర్చకులు నాందాచార్యులు భక్తులో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తక్షణ సహాయం అందజేసిన మాజీ జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్



**పాలకీడు మం , మే27 (నినాదం న్యూస్ ప్రతినిధి) :** జాన్ పహాడ్ దర్గా వద్ద అగ్నికి ఆహుతైన దుకాణదారు లను, చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకుంటుందని మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ తెలిపారు. మంగళవారం బాధితులను కలిసి పరామర్శించి స్వయంగా ఆర్థిక సహాయం అందజేసిన సందర్భంగా మాట్లాడారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూజా సామాగ్రి మొత్తం దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లిందని విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలని సంఘటన స్థలం నుండే జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. ఇదే విషయమై రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. తక్షణ సహాయం క్రింద స్వయంగా బాధితులు ఎస్ కే భాష , ఎస్.కె అబ్దుల్ రహమాన్, బానోతు సైదాలకు ఒక్కొక్కరికి రూ 5 వేలు, సపావత్ నంద కు రూ 3 వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో నీమా నాయక్, షరీఫ్, బుల్లబ్బాయి, రాము శోభన్, ప్రేమ్ కుమార్, శ్రీను, కిషన్, నాగేందర్, విక్రమ్ తదితరులున్నారు.

# ఆయిల్ పామ్ తోటల సాగుతో నెలసరి ఆదాయం పొందాలి



**కోదాడ(రూరల్), మే27 (నినాదం న్యూస్) :** దీర్ఘ కాలం పంట అయినా ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి నెల నెల ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ అన్నారు. మంగళవారం కొమరబండ గ్రామం లో ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను,వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ నగేష్,పతంజలి ఆయిల్ పామ్ క్షేత్ర సహాయకులు బాలేబోయిన లక్ష్మణ్ గౌడ్,పలువురు రైతులు పాల్గొన్నారు.

# వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి

- వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్



**కోదాడ(అనంతగిరి), మే 27(నినాదం న్యూస్):** వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ కోరారు. అనంతగిరి మండల పరిధిలోని త్రిపురారం గ్రామం లో ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకంగా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు.ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ క్షేత్ర సహాయకులు మట్టపల్లి నరేష్ గౌడ్,మందడి రంగారెడ్డి,పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు.శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ (అనంతగిరి),మే 27(నినాదం న్యూస్):** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతగిరి మండలానికీ సీఎం రిలీఫ్ ఫండ్ 49, కళ్యాణ లక్ష్మి 5 చెక్కులు మంజూరైనట్లుగా తెలిపారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కొలిచలం ప్రసన్నకు మంజూరైన చెక్కును మంగళవారం ఆయన మండల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఒక రూపాయి అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు... అవినీతి రహిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మీ పథకాన్ని ప్ర వేశపెట్టి అమలు పరుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చి న హామీలను నెరవేరుస్తుందన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారథ్యంలో అనంతగిరి మండలం ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. పూర్తిస్థాయిలో రహదారులు నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. కోట్ల రూపాయల నిధులతో మండలాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,బుర్ర పుల్లారెడ్డి, బాబు నాయక్,డేగ కొండయ్య,గుర్రం వెంకటరెడ్డి,బుర్ర నరసింహారెడ్డి, రవి, ధరావత్ సైదులు,మట్టపల్లి రామకోటయ్య,కిరణ్ రెడ్డి,షేక్ దస్తగిరి, వీరన్న,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జన్మదినం పురస్కరించుకుని
# దివ్యాంగులకు అన్నదానం




**కోదాడ,మే 27(నినాదం న్యూస్):** సృష్టిలో అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు కోదాడ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సయ్యద్ బాబా పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని స్థానిక శనగల రాధాకృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమెపాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ అన్యం పుణ్యం తెలియని దివ్యాంగుల మధ్య బాబా పుట్టినరోజు జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్లు మదర్ సాహెబ్ తిప్పిరి శెట్టి సుశీల రాజు, కైలాస్వామినాయక్ కోదాడ పట్టణ ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ నజీర్, ఆశ్రమం నిర్వాహకులు శనగల రాధాకృష్ణ సిబ్బంది దివ్యాంగులు పాల్గొన్నారు

## ప్రారంభమైన సాయిబాబా
# ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**చింతపల్లి, మే 27( నినాదం న్యూస్) :** మండల కేంద్రం లోని శ్రీ షిరిడి సాయి బాబా ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో మంగళ వాయిద్య సంఘోషణ, గణపతి ప్రార్ధన, గోపూజ, భూత బలి యాగశాల ప్రవే శం, విగ్నేశ్వర పుణ్యాహవ చనం, పంచ గవ్వ ఆరాధన ప్రాశవం, విగ్రహ మార్జనలు, రుత్విక్ వరుణ దీక్షా కంకణ ధారణ, అఖండ దీపారాధన కార్యక్రమాలతో వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు తడకమళ్ల శ్రీనివాస్, కుంభం పుల్లారెడ్డి దంపతులు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు.

## నిరూపిస్తే దేనికైనా సిద్ధం



**కోదాడ,మే 27(నినాదం న్యూస్):** ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు వస్తున్న వార్తలు అ వాస్తవాలు అని మాజీ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్, కనగాల కొండయ్య లు అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1983లో 446/ఆ సర్వే నెంబర్ లో కనగాల నరసింహయ్య కు చెందిన నాలుగెకరాల 30 కుంటలు భూమినీ ఇందిరమ్మ కాలనీకి అధికారులు భూ సేకరణ చేశారు. అలాగే కనకాల వెంకటేశ్వరరావు నాలుగు ఎకరాల 30 కుంటలు భూమి ఉండగా అందులో మూడు ఎకరాల ఆరు కుంటలు భూమిలో కాలనీవాసులు ఏడు ఎకరాల 36 కుంటల్లో ఇండ్లు నిర్మించుకున్నారు. మిగిలిన ఎకరం 24 కుంటలు ధరణి, భూ భారతిలో కనగాల వెంకటేశ్వర్లు పేరుతో వస్తుంది. ఆ భూమిని కొంతమంది కబ్జా చేసేందుకు చూస్తున్నారు. మా భూమి నీ మేము బాగు చేసుకుంటున్న ఆపడం ఏంటినీ ప్రశ్నించారు. మాపై వస్తున్న వార్తలు ఆ వాస్తవం అని ఖండించారు. దీనినీ తప్పని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు. అంతేకాకుండా భూమిని కూడా వదిలేస్తామని తెలిపారు. .

# భూ భారతి దరఖాస్తులు జూన్ 2 లోపు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, మే 27 (నినాదం న్యూస్)** భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న గోపాల్ పేట మండలంలో వచ్చిన భూ భారతి దరఖాస్తులు జూన్ 2 లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాల్ పేట మండల తాహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భూ భారతిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించారు. భూ భారతిలో మొత్తం 573 దరఖాస్తులు రాగా అందులో 246 దరఖాస్తులకు నోటీసు లు జారి చేసినట్లు తహసీల్దార్ పాండు తెలిపారు. ఇందులో 155 సక్సెషన్ దరఖాస్తులు ఉండగా మిగిలినవి సాదాబైనామా దరఖాస్తులు ఉన్నాయి. స్పందించిన జిల్లా కలెక్టర్ తహసిల్దార్, ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించి మిగిలిన వాటిని కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. జూన్ 2 వరకు భూ భారతి దరఖాస్తులన్నీ పరిష్కరించి జూన్ రెండవ తేదీన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసే విధంగా చూడాలని సూచించారు. తహసిల్దార్ పాండు నాయక్, డిటి తిలక్ రెడ్డి, ఇతర సిబ్బంది సమీక్షలో పాల్గొన్నారు

## మహానాడుకు తరలినన వనపర్తి టీడీపీ నాయకులు



**వనపర్తి ప్రతినిధి, మే 27 (నినాదం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ మహానాడు భారీ బహిరంగ సభకు వనపర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయం నుండి ప్రత్యేక వాహనంలో బయలుదేరి వెళ్లారు. కడప లో నిర్వహిస్తున్న మహానాడు వేడుక ఒక ప్రత్యేకంగా చరిత్రలో నిలుస్తుందని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మహానాడు మూడు రోజులపాటు జరిగే వేడుకలు ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పండుగ లాంటిదని వారు ఆనందం వ్యక్తం చేశారు. మహానాడుకు తరలి వెళ్ళిన వారిలో టిడిపి నేతలు కొత్తగొల్ల శంకర్, డి.బాల రాజు, గంధం కృష్ణయ్య, యాదయ్య, దస్తగిరి, అబ్బాయి పల్లి బాలయ్య, గంధం రాములు, చిమన గుంటపల్లి శ్రీనివాసులు, గంధం హనుమంతు ఉన్నారు

# మిల్లర్లు వెంటనే ధాన్యాన్ని దిగుమతి తీసుకోవాలి

- మిల్లర్లు బియ్యం నాణ్యతగా ఉండేలా మర ఆడించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**హుజూర్ నగర్ మే 27 ( నినాదం న్యూస్) :** మిల్లర్లు ధాన్యం దిగుమతి వెంటనే చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సూచించారు. మంగళవారం హుజూర్నగర్ పట్టణంలోని శృతి, శ్రీదేవి రైస్ ఇండస్ట్రీస్ లను జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు వచ్చిన లారీలను ఎక్కువ సమయం ఉంచకుండా ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని వెంటనే దిగుమతి చేసుకొని లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపాలని సూచించారు. మిల్లర్లు ధాన్యం మర ఆడించేటప్పుడు బియ్యం నాణ్యతగా ఉండేలా చూడాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వెంట తహసిల్దార్ నాగార్జున రెడ్డి,డిప్యూటీ తహసిల్దార్ నాగేందర్, సివిల్ సప్లై ఆర్ఐ ప్రమోద్,రెవిన్యూ ఆర్ ఐ పాషా, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ అడుగుజాడల్లోనే రమాబాయి

- మహిళా జెఎసి అధ్వర్యంలో ఘనంగా వర్ధంతి
- పూలమాల వేసి నివాళులర్పించిన పలు సంఘాల నాయకులు






**మేడ్చల్ మల్కాజిగిరి, మే27(నినాదం న్యూస్):** హైదరాబాద్ నగరం నాచారం డివిజన్ లో మహిళా జెఎసి వ్యవస్థాపకులు విప్లవ రచయిత రాధాకృష్ణన్ అధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. పలు సంఘాల నాయకులు పాల్గొని రమాబాయి చిత్రపటానికి, గుడిపాటి వెంకట చలం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మలా రెడ్డి మాట్లాడుతూ రమాబాయి 1935లో మరణించారని, ఆమె డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (భారత రాజ్యాంగ నిర్మాత) సతీమణి. రమాబాయి అంబేద్కర్,ఆయన భర్త యొక్క సామాజిక న్యాయం సమానత్వం కోసం చేసిన పోరాటానికి మద్దతు ఇచ్చారు. ఆమెను ప్రేమతో రామాయ్ లేదా మాత రామా అని పిలుస్తారని,అలాగే గుడిపాటి వెంకట చలం ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన అతి ముఖ్య వ్యక్తుల్లో చలం ఒకడని. చలం రచనలు చాలా వరకు స్త్రీల జీవితాలను ఇతివృత్తంగా చేసుకుని ఉంటాయని, ముఖ్యంగా సమాజంలో వారికి ఎదురయ్యే శారీరక, మానసిక హింసలు, వాటిని వారు ఎదుర్కొనే విధానాలను చర్చించాడు. చలం రచనలలో ఇతివృత్తమూ, తాత్వికతా, రచనాశైలీ ఆయనకు ఆధునిక తెలుగు రచనా రంగంలో అనన్యమైన స్థానాన్ని సంపాదించిపెట్టాయని నిర్మలా రెడ్డి కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, వివిధ మహిళా ప్రజా సంఘాల నాయకులు, మహిళా జెఎసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లను సకాలంలో పూర్తిచేయాలి

- కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, మే 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహాదేవపురం "ఏ బ్లాక్" చర్చి పక్కన ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్డు నిర్మాణ పనులను బిజెపి నేత కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గుత్తే దారుకు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి, ప్రభాకర్, సిద్దార్థ్,నాయుడు, రవి, గౌతమ్, వెంకటేశ్వరావు, డాక్టర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణుల ఆరోగ్యం బాగుండాలన్నదే ఉప్పల వెంకటేష్ లక్ష్యం

- బిఆర్ఎస్ యువ నాయకుడు తగుల్ల కొండల్ యాదవ్



**మహేశ్వరం, మే 27 (నినాదం న్యూస్):** వెల్దండ మండలం పోతే పల్లి గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను బిఆర్ఎస్ యువ నాయకుడు తగుల కొండల్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే ముఖ్యమని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ క్షేమంగా ఉంటుందన్నారు. హాలో వెంకటేష్ సేవలు మరువలేమన్నారు. ఉమ్మడి పోతేపల్లి గ్రామపంచాయతీలో మెడికల్ కిట్లను ఇతను గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాయి యాదవ్ ,కొమ్ము చిన్నవెంకటయ్య ,తాంద్ర శీను, పిరపాక లింగమయ్య ఎర్రోళ్ల సైదులు. ఒగ్గు మార్కండేయ ఉడుత బాలస్వామి . ఎగిరిశెట్టి శివ కొమ్ము వెంకటయ్య.గర్భిణీ స్త్రీలు ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**మహేశ్వరం, మే 27( నినాదం న్యూస్) :** హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సైదాబాద్ కాలనీకు చెందిన రాష్ట్ర నాయకులు రస్తాపురం లక్ష్మీ బాయి దయానంద్ కుమార్తె రజిత యశ్వంత్ వివాహ వేడుకలు హైదరాబాద్ జిల్లా చంపాపేట్ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారిపై మంద రాంరెడ్డి కన్వెన్షన్ హాల్ హాల్ లో అత్యంత వైభవంగా వివాహ వేడుకలు జరిగినయి. నూతన వధూ వరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దయానంద్, శ్రీధర్ రాజ్ కుట్టి, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, మహమ్మద్ ముస్తాక్, శ్రీను కుటుంబ సభ్యులు .అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు నాయకులు, తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఐజి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



**నాచారం, మే 27 (నినాదం న్యూస్):** చర్లపల్లి డివిజన్ ఐజి కాలనీలో విస్తృతంగా పర్యటించి సమస్యలు నివృత్తి చేసిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఇందిరమ్మ గృహకల్పలో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ టీం తోటి కాలనీలోని నీళ్ల సమస్యలు యూజీడి ప్రాబ్లమ్స్ లో ప్రెషర్ సమస్యలు కాలనీ వాసులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాళ్లతో కలిసి ప్రతి బ్లాక్ లో పర్యటించి తిరిగి వెంటనే చర్యలు చేపట్టిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

- కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్



**అల్వాల్, మే 278( నినాదం న్యూస్):** వెంకటాపురం డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ అన్నారు.వెంకటాపురం గ్రామంలో 14 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో స్థానికులు విజయ, శేఖర్, ప్రకాష్ గౌడ్, సయ్యద్ మోసిన్, రాజేందర్ జిపి నర్సింగ్, సాయిబాబా, ఫరీద్ ,మురళి గౌడ్, ముత్యాలు, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పరచాలి

- సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కొంపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కొంపల్లి మున్సిపాలిటీ లోని ట్రాఫిక్ సమస్య, నత్తనడకన కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అభివృద్ధి పనులు, శానిటేషన్ సమస్యలతో పాటు పలు సమస్యలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో గ్రేటర్ హైదరాబాద్ నగరానికి దీటుగా శివారు మున్సిపాలిటీలైన కొంపల్లి, దుండిగల్, నిజాంపేట్ కార్పొరేషన్ ప్రాంతాలు గణనీయంగా అభివృద్ధి చెందాయన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళికాబద్ధంగా మరింత అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్ రెడ్డి, కమిషనర్ కృష్ణారెడ్డి, మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి, అల్వాల్ ట్రాఫిక్ ఇంచార్జ్ సిఐ హనుమాన్ గౌడ్, ఇంజనీరింగ్, ఇరిగేషన్‌లతో పాటు పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మేధస్సుకు క్విజ్ పోటీలు దోహదం




- కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని, వారి మేధస్సును గుర్తించేందుకు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఇలాంటి క్విజ్ పోటీలు ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మంజుల రఘునాథ్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. యువత ప్రస్తుత విషయాలపై అవగాహన పెంచుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవానీనగర్‌లో అస్తవ్యస్తంగా రోడ్లు, డ్రైనేజి

- పాదయాత్రలో పరిస్థితులను పరిశీలించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, మే 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ భవానీనగర్ కాలనీలో ఉన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని కాలనీ అసోసియేషన్ కమిటీ వారు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ని కలిసి వినతి పత్రం అందజేశారు. భవాని నగర్ లో నెలకొన్న పరిస్థితులపై మంగళవారం కార్పొరేటర్ రావుల శేషగిరి అసోసియేషన్ సభ్యులతో కలిసి పాదయాత్ర చేసి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భవాని నగర్ లో నెలకున్న మౌలిక వసతులపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేస్తానని అసోసియేషన్ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం కాలుకి ఆపరేషన్ చేయించుకున్న వెంకటేష్ ను, సాయిని కార్పొరేటర్ వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. వై పాండు భార్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ప్రతాప రెడ్డి, సుబ్రహ్మణ్యం, మణికుమార్, చంద్రశేఖర్, జగదీష్, ఖలీల్, నర్సింగ్ రావు, నాగరాజు, ఆదిశేషు, సాబీర్, ఖలీల్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

**మహేశ్వరం, మే 27 ( నినాదం న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డి తెలిపారు. ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు మహేశ్వరం నియోజకవర్గం సీఐ,డీఐ డివిజన్ పలు నాయకులు, పోలీస్ సిబ్బందులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇక్కడ పనిచేసిన లక్ష్మి కాంతారెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో హెచ్ఎండిఏ లో డిఎస్పీగా ఉన్న 1998 బ్యాచ్ కు చెందిన జానకి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏసిపి గా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు పోలీస్ ఇబ్బందులు స్నేహితులు మిత్రులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**పటాన్‌చెరు, మే 27 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని జిన్నారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాల్ రాజు గౌడ్ పేర్కొన్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధి మాదారం గ్రామంలో మంగళవారం ఉదయం అంబేద్కర్ కాలనీ , కోరిపల్లి బస్తి లో సిఆర్ఆర్ ఫండ్ రూ.10 లక్షలతో తలపెట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ముఖ్య అతిగా రాజు గౌడ్ హాజరై, నాయకులతో కలిసి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ జిన్నారం వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్ మాట్లాడుతూ .. సీఎం రేవంత్ రెడ్డి పట్టణాలకు దీటుగా గ్రామాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రతి గ్రామంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.ఈ రాజేందర్ సింగ్, సీతారాం యాదవ్, రామకృష్ణ, నరసింహ, ప్రభాకర్, అశోక్ , దేవేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు



**కుత్బుల్లాపూర్, మే 27 (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి కి సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్రాంరెడ్డి లు వినతిపత్రం అందజేశారు. జూన్ 9, 10 వ తేదీలలో శిక్షణ తరగతులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 50 మంది జర్నలిస్టులకు నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెండు రోజులపాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు ప్రొఫెసర్లతో, సీనియర్ జర్నలిస్టులతో తరగతులు జరుగుతాయని అన్నారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనాలను మీడియా అకాడమీ ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజులు శిక్షణ పొందిన వారికి మీడియాకాడమీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అధ్యక్షులు ఎంఎ కరీం, ఉప్పల్ నియోజకవర్గం యూనియన్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు తిరుపతి రెడ్డి, నరోత్తం రెడ్డిలు పాల్గొన్నారు.

## రోడ్లపై శబ్ద కాలుష్యం అరికట్టాలని వినతి

- మైనర్‌లు వాహనాలు నడపకుండా చూడాలి
- కాంగ్రెస్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి



**పటాన్‌చెరు, మే 27 (నినాదం న్యూస్):** రోడ్లపై వాహనాల శబ్ద కాలుష్యం అరికట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి పోలీసులకు వినతి అందించారు. ట్రాఫిక్ పర్యవేక్షణ చేస్తున్న అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని, ముఖ్యంగా మైనర్ పిల్లలు వాహనాలు నడుపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. బైక్‌ల ద్వారా వస్తున్న పెద్ద పెద్ద శబ్దాలను గుర్తించి బైక్ లను సీజ్ చేయాలని ఆయన ఆ విజ్ఞప్తి లో కోరారు.మహిళలు జనాలున్న చోటే పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ ఉన్నారని, బొల్లారంలో బైక్‌ల కారణంగా శబ్ద కాలుష్యం రోజురోజుకూ పెరుగుతుందని అందులో పేర్కొన్నారు. బైకులను నడిపే యువకులు, ఒకే బైక్‌పై ముగ్గురు, నలుగురు వెళ్తూ పటాకులు పేల్చినట్టుగా పెద్ద శబ్దాలు చేస్తూ ఉన్నారని ఇలాంటి వ్యక్తులకు పోలీస్ కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని. అసలు బైక్ నుండి ఎక్కువ శబ్దాలు, పటాకులు శబ్దాలు ఎలా వస్తున్నాయో గుర్తించాలని,సైలెన్సర్ లో పేలినట్టుగా బైకులు నడుపుతూ రాత్రిపూట వెళుతున్నారు కాబట్టి ఈ శబ్ద కాలుష్యం చేస్తున్న యువకులను, మైనర్ పిల్లలు నడుపుతున్న వాహనాలు గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వారి తల్లిదండ్రులని పిలిపించి మాట్లాడాలని కౌన్సిలింగ్ ఇచ్చి, బైకులు సీజ్ చేయాలని ఆయన పోలీసులను కోరారు.

## డివిజన్లోని ప్రతి కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తా..

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, మే 27 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్లోని ప్రతి కాలనీలకు మౌలిక వసతులు కల్పిస్తానని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు.మచ్చ బొల్లారం డివిజన్ సత్యం కాలనీలో 26 లక్షల వ్యయంతో కూడిన సిసి రోడ్డు పనులకు కు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని మౌలిక వసతులను కల్పించుట తన కర్తవ్యం అని అన్నారు. మైనంపల్లి హనుమంతరావు ఆశీస్సులతో తను డివిజన్ అభివృద్ధికి పాటుపడతానని విన్నవించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, స్వామి, దేవేందర్, వెంకటేష్, కాలనీ వాసులు విజయ్ కృష్ణ ,శ్రీకాంత్, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, తిరుమలయ్య ఆనంద్, రాజిరెడ్డి, అనిల్ రెడ్డి, లావణ్య, విజయలక్ష్మి, వెన్నెల, యమునా ,సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీగణేష్ కృషితో స్పోర్ట్స్ కాంప్లెక్స్

- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారులు, నాయకులు



**మేడ్చల్ మల్కాజిగిరి, మే27,(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ పరిధి ధోబిఘాట్ గ్రౌండ్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 23.5 కోట్ల రూపాయలు కేటాయించింది. అందుకు ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవతోనే ఇది సాధ్యమైందని కంటోన్మెంట్ పరిధి క్రీడాకారులు కాంగ్రెస్ నాయకులు సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువా కప్పి పూల మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి అధికారులతో పలుమార్లు సమన్వయం చేయడం వలన నిధులు సాధించుకోగలిగామని, రాష్ట్ర ప్రభుత్వానికి, కంటోన్మెంట్ బోర్డు కు మధ్య స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎంవోయు కూడా కుదిరిందని ఎమ్మెల్యే తెలిపారు. సిఎం కంటోన్మెంట్ అభివృద్ధి పట్ల ప్రత్యే క శ్రద్ధ చూపుతున్నారని ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం

- కలెక్టర్ పమేలా సత్పతి



.కరీంనగర్, మే 27(నినాదం న్యూస్): జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాల పాటు 269 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణను ఇస్తున్నామని అన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో ప్రభుత్వ అవసరాల సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే ,ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు క్రమం తప్పకుండా హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో రైతులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందిన వారికి సర్వే పనులు లభిస్తాయని తెలిపారు. గత రికార్డులను పరిశీలిస్తూ క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి సర్వే విధానాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణ పొందుతున్న సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## వినతి పత్రం "బండి" కి కాదు సీఎంకు ఇవ్వండి

- కేంద్ర మంత్రిని విమర్శిస్తే సహించేది లేదు
- బిజెపి నాయకులు గట్టు సాయిరాం



.జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్) : కేంద్ర మంత్రి బండి సంజయ్ జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధి విషయంలో ఎప్పుడు ముందు వరుసలో ఉన్నారని రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు ఢిల్లీ స్థాయిలో పోరాటం చేస్తున్నాడని సామాజిక కార్యకర్త బిజెపి నేత గట్టు సాయిరాం అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సోమవారం కొంతమంది యూత్ కాంగ్రెస్ నాయకులు రైల్వే స్టేషన్ అభివృద్ధి విషయం పై బండి సంజయ్ చిత్రపటానికి వినతి పత్రం అందించి నిరసన తెలిపామని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు అభివృద్ధిని గాలికి వదిలేసి పార్టీ పదవుల కోసం కొట్టుకుంటున్నారని నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడానికి సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందించి నిరసన వ్యక్తం చేయాలని వారికి సూచించారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు ఎక్కువ నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని అలాగే జమ్మికుంటలో కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ ఒక్కరు కూడా ఇవ్వని నిధులు నేడు కేంద్ర మంత్రి బండి సంజయ్ అందిస్తున్నాడని అన్నారు. గతంలో ఇక్కడ ఆగని ఎక్స్ప్రెస్ రైళ్లను కూడా బండి సంజయ్ చొరవతో హాల్టింగ్ చేయడం జరుగుతుందని భవిష్యత్తులో మరిన్ని ఎక్స్ప్రెస్ రైళ్లను ఆపడానికి కేంద్రమంత్రి ప్రయత్నం చేస్తున్నాడని అలాగే రైల్వే స్టేషన్ అభివృద్ధి విషయంలో కూడా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త గణపతి రెడ్డి దేవులపల్లి నవీన్ వంశీ రమేష్ గణేష్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకులపై దాడి చేయడాన్ని ఖండించిన జివి రామకృష్ణా రావు



.కరీంనగర్, మే 27(నినాదం న్యూస్ ): కాంగ్రెస్ నాయకులు సిరిసిల్ల లో కేటీర్ క్యాంప్ కార్యాలయం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టుకోవాలని దాడి చేయడని తీవ్రంగా ఖండించిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణా రావు మంగళవారం రోజున క్యాంపు కార్యాలయం లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేపై దాడి ఏమిటనీ కేసీఆర్ పాలనలో,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ క్యాంప్ ఆఫీసులలో కేసీఆర్ ఫోటోలను పెట్టుకున్నారా బిఆర్ఎస్ నాయకులు ఎప్పుడైనా తమ క్యాంప్ ఆఫీసులలో కేసీఆర్ ఫోటోలను ఉంచమని బలవంతం చేశారా 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు, 7 మంది ఎంఐఎం ఎమ్మెల్యేలు తమ క్యాంప్ ఆఫీసులలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలను పెట్టుకున్నారా అని ప్రశ్నించారు.మీ కాంగ్రెస్ లో సగం మంది ఎమ్మెల్యేలు తమ క్యాంప్ ఆఫీసులలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలను పెట్టలేదు, ఏ మంత్రి కూడా తమ క్యాంప్ ఆఫీసులలో రేవంత్ రెడ్డి ఫోటోను పెట్టడానికి ఇష్టంగా లేరు కేటీఆర్ రేవంత్ రెడ్డి ఫోటోను తన ఆఫీసులో ఎందుకు పెట్టుకోవాలని మండి పడ్డారు. అతను దేవుడా, గురువా, స్వామీజా, స్వాతంత్ర్య సమరయోధుడా, లేక ప్రముఖ ప్రజా నాయకుడా నిజానికి రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ క్రిమినల్ అన్నారు. సోనియా, రాహుల్‌తో కలిసి హెరాల్డ్ ??న్యూస్ పేపర్ స్కాం ఛార్జ్ షీట్‌లో నిందితుడు .కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడి చేయడానికి బదులుగా ఇతర ప్రజల సమస్యల పై దృష్టి పెట్టండి.వరి కొనుగోలు కేంద్రాలలో చాలా వరి నిల్వ చేయబడింది వర్షం కారణంగా వరి తడిసి రైతులు నష్టపోతున్నారు .తెలంగాణలో శాంతి లేదు, ప్రతిరోజూ హింసలు జరుగుతున్నాయి, ప్రభుత్వంపై నిరసనలు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొంతు వినిపించే వారిపై తప్పుడు కేసులు మోపడం, కాంగ్రెస్ ఈ రాష్ట్రాన్ని బీహార్‌లో ఒకప్పుడు లాగా మారుస్తోందన్నారు.సీఎం రేవంత్ ప్రభుత్వం ప్రపంచ అందాల పోటీని నిర్వహించడంలో పూర్తిగా విఫలమై చెడ్డ పేరు తెచ్చుకుంది.సీఎం రేవంత్ రాష్ట్రంలో ప్రధాని మోడీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఢిల్లీలో మోడీతో స్నేహంగా ఉన్నదీ ఆంధ్ర ప్రదేశ్ కి కేంద్రం 80,000 కోట్ల రూపాయలు బిజీ లింక్ ప్రాజెక్ట్ ద్వారా 200 టీఎంసీ గోదావరి నీళ్లు ఆంధ్రప్రదేశ్ కి మళ్లించడానికా సీఎం రేవంత్ కి ఢిల్లీ లో రాహుల్ అప్పోయింట్మెంట్ ఇవ్వలేదంటే ఎంత అవమానం జిల్లా కాంగ్రెస్ మంత్రి పొన్నం, బండి సంజయ్ ప్రతి చిన్న విషయానికి బిఆర్ఎస్ కి వ్యతిరేకంగా గొంతులేవనెత్తుతున్నారు , ఇప్పుడు వారిద్దరూ సిరిసిల్ల క్యాంప్ ఆఫీస్‌పై దాడిపై స్పందించాలి బిఆర్ఎస్ పార్టీ దాడి చేయాలని అనుకుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రారన్నారు. కేటీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశం లో మాజీ జెడ్పీటీసి శేఖర్ గౌడ్, శతరాజు యాదగిరి పాల్గొన్నారు.

## నీటి అవసరాల కోసం బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి

- బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెలిపిన కమిటీ బాధ్యులు, కాలనీ ప్రజలు



కరీంనగర్, మే 27(నినాదం న్యూస్): తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయము, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ వేయిం చారు. పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి గుడి , స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం దేవాలయ, కాలనీ చౌరస్తాలో బోర్ వేయించాలని వినతిపత్రం. సమర్పించారు. ఆ సమయంలో తప్పకుండా బోరు వేయిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బోర్ వెల్ వేసినందుకు దేవాలయ, కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర లు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు దేవాలయ కమిటీ , కాలనీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

## ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

- బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్



కరీంనగర్, మే 27 (నినాదం న్యూస్): పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ పాలకుల తరహాలోనే విద్యార్థులకు కాంగ్రెస్ అన్యాయం చేయాలని చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపులు నిలిపివేసి ముందుగా పేద బడుగు బలహీన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఇంటర్ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కోర్సుల సంబంధించిన రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల మంది విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు చెల్లింపులు నిలిచిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు.. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలో విద్యార్థులు పరీక్షలు రాయక, మరి కొంతమంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ కొరకు కళాశాలల చుట్టూ తిరుగుతూ, మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేటు యూనివర్సిటీలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలని. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి



జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్): అన్నదాతలకు విత్తనాలను విక్రయించేటప్పుడు తప్పకుండా రసీదులు (బిల్లు) ఇవ్వాలని జమ్మికుంట సీఐ ఎస్. రామకృష్ణ గౌడ్, ఏవో ఖాదర్ హుస్సేన్ విత్తనాల విక్రయదారులకు సూచించారు. జమ్మికుంట పట్టణం లోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ (ఎరువుల) దుకాణాలను మంగళవారం మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందంతో కలిసి తనిఖీలు చేశారు. ఆయా ఎరువుల దుకాణాలలోని స్టాక్ వివరాలు, నాణ్యత ప్రమాణాల విషయంలో దుకాణదారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ...రైతులకు విత్తనాలను ఎంఆర్పి ధరలోనే విక్రయించాలన్నారు. స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డును ప్రతిరోజూ నవీకరించాలని, రైతుల కోసం అవుట్‌లెట్ ముందు స్టాక్ బోర్డును ప్రదర్శించాలని అన్నారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని అన్నారు. రైతులకు విత్తనాలను విక్రయించే సమయంలో ప్రతి బిల్లుపై రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తనాల లాట్ నంబర్ బిల్లులో పొందుపరచాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు

## 31న చిన్నపిల్లలకు స్వర్ణామృత ప్రాసన

- కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి
- వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా



.జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్): శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజా చిన్నజీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో సమాజ సేవలో భాగంగా వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాసన నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అధ్యక్షులు ముక్కా జితేందర్ గుప్తా తెలిపారు. ఈనెల 31 శనివారం రోజున ఉదయం 10గంటలకు జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆరు నెలల నుండి 16 సంవత్సరాల పిల్లలకు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున (ఉచితంగా డోసు )స్వర్ణమృత ప్రాసన హ్యుమినిటీ డెవలప్మెంట్, జ్ఞాపక శక్తిని, మాటలు సరిగా రావడానికి, జీర్ణక్రియను, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి కొరకు డోస్ ఇవ్వబడుతుందని ఈ సదావకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జమ్మికుంట పరిసరాలలో ఉన్న చిన్నపిల్లల తల్లిదండ్రులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు అండగా నిలవాలని జమ్మికుంట వికాస తరంగిణి శాఖ తరపున కోరారు. ఈ కార్యక్రమం లో డింగరి హరికృష్ణ ఆచార్యులు, అంతం రాజిరెడ్డి, ముక్క జితేందర్ గుప్తా, శీలం శ్రీనివాస్, పుల్లూరి ప్రభాకర్ రావు, ముస్కే వీరరాజ్, తిరునహరి సురేష్ బాబు, నాగపురి విజయ్, రామిని శ్రీనివాస్, పాల్గొన్నారు.

## నెహ్రూ పంచవర్ష ప్రణాళికలతో దూసుకుపోతున్న భారత్

- కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్



కరీంనగర్, మే 27(నినాదం న్యూస్): దేశ తొలి మాజీ ప్రధాని స్వర్గీయ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయం తో పాటు నగరంలోని సవరణ్ స్ట్రీట్ నెహ్రూ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, ఇతర నేతలు హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నగరంలోని సవరణ్ స్ట్రీట్ నెహ్రూ చౌక్ వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, మాజీ కార్పొరేటర్లు సరళ ప్రసాద్, నడిపెల్లి అశోక్ రావు ఇతర ముఖ్య నేతలు హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిడంతోపాటు, పాత నెహ్రూ విగ్రహం ఉన్న స్థానంలో త్వరలో సుడా నిధులతో ఏర్పాటు చేయనున్న నూతన కాంస్య విగ్రహ స్థల పరిశీలన చేయడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి, ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర సమరంలో ముఖ్య భూమిక పోషించడంతోపాటు జైలు జీవితం గడిపిన పండిత్ జవహర్లాల్ నెహ్రూ ఈ దేశ తొలి ప్రధానిగా నాడు పది శాతం అక్షరాస్యత లేని కాలంలో దేశాన్ని ముందుకు నడిపించిన తీరు చిరస్మరణీయం, స్వాతంత్రానంతరం ఆర్థిక లోటుతో చిన్నాభిన్నమవుతున్న వ్యవస్థను పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టి ఈ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి పునాదులు వేసిన గొప్ప నేత జవహర్ లాల్ నెహ్రూ,అన్నారు.నాయకులు ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి పడిశెట్టి భూమయ్య నిహాల్ అహ్మద్ ఎలగందుల మల్లేశం బొబ్బిలి విక్టర్ వంగల విద్యాసాగర్ చింతల్ కిషన్ దన్నా సింగ్ రామిడి రాజిరెడ్డి మూల జయపాల్ దండి రవీందర్ మాదాసు శ్రీనివాస్ కంకణాల అనిల్ కుమార్ గుప్తా కుంభాల రాజకుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు




జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారతదేశ మొదటి ప్రధానమంత్రి దివంగత జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తదుపరి మొట్టమొదటి ప్రధానమంత్రిగా జవహర్లాల్ నెహ్రూ బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా విప్లవాత్మకమైన మార్పులను తీసుకొని రావడమే కాకుండా బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అనేకమైన ప్రణాళికలు చేసి వాటిని అమలు చేసిన ఘనత జవహర్లాల్ నెహ్రూ అని కొనియాడారు. ఆయన చేసిన కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ఇందిరా గాంధీ ,రాజీవ్ గాంధీ, ప్రస్తుతం సోనియా గాంధీ రాహుల్ గాంధీ వాటిని అమలుపరుస్తున్నారని వారి హయాంలో ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరుష రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు సారంగపాణి, సజ్జు, స్వప్న, సాయిని రవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పెటా నూతన కమిటీని సన్మానించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



.కరీంనగర్, మే 27(నినాదం న్యూస్): వ్యాయామ ఉపాధ్యాయులు సమాజంలో చాలా కీలకమని వారి ద్వారానే విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు విజయం సాధించే మార్గాలు తెలుస్తాయని అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో నూతనంగా ఏర్పడిన కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులను ఘనంగా సన్మానించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, వ్యాయామ విద్య ద్వారా విద్యార్థులకు అనేక లాభాలు జరుగుతాయని విద్యను అత్యుత్తమ మార్గంలో బోధించేది వ్యాయామ విద్య ఉపాధ్యాయులు మాత్రమేనని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ ప్రతి ఒక్కరు వ్యాయామ ఉపాధ్యాయుల మాటలను అనుసరించి అమలుపరిచి విజయం వైపు పయనించాలని సూచించారు.అదేవిధంగా పెటా వారికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల తరపున అన్నివేళలో అందుబాటులో ఉంటామని వారు చేపట్టే కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పాటైన కరీంనగర్ జిల్లా న్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం కార్యవర్గాన్ని వారు సన్మానించారు. అధ్యక్షులుగా ఎన్నికైన శంకరయ్య , ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సిహెచ్ శ్రీనివాస్, సంఘ అధ్యక్షులు ఎస్.సారయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. జ్యోతి లను సన్మానించారు.

## సొంత ఖర్చులతో కాంగ్రెస్ పార్టీ జెండా, గద్దె నిర్మాణం చేపడతా



.జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గం లోని ఏ గ్రామంలోనైనా కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె నిర్మాణము లేకపోయినట్లయితే అట్టి గ్రామంలో సొంత ఖర్చులతో నిర్మిస్తానని టిపిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గం లో చాలా గ్రామాల్లో , పట్టణం లోని వార్డులలో కాంగ్రెస్ పార్టీ జండా గద్దెలు లేవని ఆయన తెలిపారు.గ్రామాల్లో జండాలు లేని పక్షంలో వెంటనే జండా గద్దెలు ఏర్పాటు చేయవలసి ఉందన్నారు.ఏదేని గ్రామానికి జండా గద్దే నిర్మాణం అవసరమైతే అవసరనిమిత్తం అయ్యే ఖర్చు నేను భరించగలనని ఆయన తెలిపారు.జండా గద్దె ల కోసం,పైపు రంగుల కోసం స్వంతగా డబ్బు ఇవ్వ గలనని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల అధ్యక్షులు వార్డు అధ్యక్షులు పార్టీ జెండా కొరకు గద్దె నిర్మాణ కొరకు తనను సంప్రదించాలని ప్రతి గ్రామంలో పార్టీ జెండా గద్దె ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన వారికి సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని దాని కొరకు ఇప్పటినుండే పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టి కృషితో పనిచేసి ముందుకు పోవాలన్నారు.

## తిమ్మాపూర్‌లో నేర సమీక్ష నిర్వహించిన సీపీ గౌష్ ఆలం



కరీంనగర్, మే 27(నినాదం న్యూస్): కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మంగళవారం నాడు తిమ్మాపూర్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ స్థాయి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను సమర్థ వంతంగా అమలు చేయాలని, సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సీపీ ఆదేశించారు.స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తమ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచుగా సందర్శిస్తూ, ఎస్సైల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి నెలా పోలీస్ స్టేషన్ వారీగా సర్కిల్ స్థాయిలో నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు.ఆకస్మిక శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కోవడానికి లాఠీ, హెల్మెట్ వంటి రైట్ గేర్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ఎస్‌హెచ్‌ఓలు గా విధులు నిర్వహిస్తున్న ఎస్సై స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. రికార్డుల నిర్వహణ, కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలన్నారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేసి, వేలం వేయడానికి పై అధికారులకు తెలపాలని సూచించారు.డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌లను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించా లని, సెక్టార్లను సబ్-సెక్టార్‌లుగా విభజించి కానిస్టేబుల్‌లను కేటాయించడం ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని సీపీ పేర్కొన్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రూరల్ ఏసిపి ఏఎస్పీ శుభం ప్రకాష్, తిమ్మాపూర్ ఇన్‌స్పెక్టర్ జి సదన్ కుమార్, ఎస్సైలు వివేక్ ఎల్.ఎం.డి., శ్రీనివాస్ చిగురుమామిడి, నరేష్ గన్నేరువరం ప్రొబేషనరీ ఎస్సైలు అరుణ్, క్రాంతి, జగదీశ్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంగోని కుంట భూ కబ్జాలపై ఇరిగేషన్ అధికారుల విచారణ



.జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్): హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున గల గంగోని కుంట భూ కబ్జాలపై ఇరిగేషన్ శాఖ అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. విచారణ చేపట్టిన అధికారులు కబ్జాలు వాస్తవమే అని పై అధికారులకు నివేదిక ఇస్తామన్న ఇరిగేషన్ ఏ ఈ లు..కబ్జాదారులను గుర్తించి నాన్ బెలెబుల్ కేసులు పెట్టాలని ముదిరాజ్ మహాసభ నాయకుడు కొలిపాక సమ్మయ్య డిమాండ్...గత 15 సంవత్సరాలుగా హుజురాబాద్ నడి బొడ్డులోవున్న గంగోని కుంట శిఖం భూమిని పక్కనే సొంత భూమి కల అసాములు వారి సర్వే నంబర్లు వేసి రిజిస్ట్రేషన్ చేస్తు కుంట భూమిని ఇష్ట రీతిన కబ్జాలు చేస్తూ అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ముదిరాజ్ మహాసభ వేదికగా జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసిన క్రమం లో మంగళవారం నాడు ఇరిగేషన్ అధికారులు మొక పై విచారణ జరిపి కబ్జాలు జరిగింది వాస్తవమేనని నిర్దారణకు వచ్చినట్లు ఈ కబ్జాలపై ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తామని ఇరిగేషన్ ఏ ఇ లు సునీత ప్రీతి తెలిపారని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ తెలిపారు..సర్వే నంబర్ 2477 లో 12 ఎకరాల 16 గుంటలు ఉండవలసిన గంగోని కంట శిఖం భూమి ఇపుడు కనీసం 6 ఎకరాలు కూడ లేదని అలాగే వరంగల్ రోడ్డు పక్కన చిలుకావాగును .జమ్మికుంట రోడ్డు పక్కన చెరువుల కట్టుకాలువలను కబ్జాచేసిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిపై నాన్బెలెబుల్ కేసుల నమోదుచేయించి కబ్జాలు అయిన శిఖం భూములు కాలువలను రికవరీ చేయించి వాటికి శాశ్వత హద్దులు ఏర్పాటు చేయించాలని ఈ సందర్భంగా కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ డిమాండ్ చేసారు.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఎక్కడ జరుగని విదంగా జలవనరుల లో భూకబ్జాలు హుజురాబాద్ లోనే జరుగుతున్నాయని ఇవి అరికట్టడానికి సంబంధిత శాఖల అధికారులు ఎవరికి వారు విచారణ జరిపి చేతులు దులుపుకోవడం కాకుండా రెవెన్యూ..ఇరిగేషన్.మున్సిపాలిటీ. గ్రామపంచాయతీ అధికారులు ఏకకాలంలో సమన్మయంతో పనిచేసే విదంగా జిల్లా కలెక్టర్ గారు చొరవ చూపాలని అలా చేస్తేనే కబ్జాలు అరికట్టడం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా సమ్మయ్య ముదిరాజ్ విజ్ఞప్తి చేసారు..ఈ విచారణలో ఇరిగేషన్ ఏ ఈ లు సునీత గారు ప్రీతి గారితోపాటు వర్క్ ఇన్స్పెక్టర్ సందీప్.లష్కర్లు భాస్కర్.మొగిలి. రవి పాల్గొన్నారు...

# తొక్కే కదా !

## ఎన్ని ప్రయోజనాలో తెలిస్తే..




అద్భుతమైన పండు ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, కేవలం పండు మాత్రమే కాదు..కివీ తొక్కలు కూడా బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

కివీ ఫ్రూట్స్.. వీటినే చైనీస్ గూస్బెర్రీస్ అని కూడా అంటారు..ఈ పండు పోషకాల గని.. కివీలో విటమిన్లు A, E, C, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కాపర్, ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 సమృద్ధిగా నిండివున్నాయి.

ఇది శరీరంలో కణజాల పెరుగుదల, మరమ్మత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కివీలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఈ

కివి తొక్కల్లో పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కొవ్వును కరిగించడానికి పనిచేస్తుంది. దీంతో ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అనవసరంగా తినకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. కివి తొక్క శరీరంలో ఇన్సులిన్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, వాపు కూడా తగ్గుతుంది. కివీ పండు తొక్కలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి కూడా పనిచేస్తుంది. అయితే, కివి తొక్కను ఉపయోగించే ముందు పండును



శుభ్రంగా కడగాలని నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత దాన్ని జ్యూస్‌లా చేసుకుని తీసుకోవచ్చునని అంటున్నారు. లేదంటే తొక్కను ఎండబెట్టి మెత్తగా చేసుకుని కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు నిపుణులు.

# ఖరీదైన బాదం, పిస్తా కాదు..

## రోజూ గుప్పెడు పల్లీలు తింటే చాలు..లెక్కకు మించి లాభాలు..!

**కరోనా అనంతరం ప్రజల్లో ఆహారం, ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. దీంతో చాలా మంది ఆరోగ్యానికి అవసరమైన ఆహారాలపై ఎక్కువగా దృష్టిపెడుతున్నారు. ఇందులో భాగంగా పండ్లు, కూరగాయలతో పాటు నట్స్, సీడ్స్, డ్రైఫ్రూట్స్‌ని కూడా ఎక్కువగా తీసుకుంటున్నారు. బాదం, పిస్తా వంటి ఖరీదైన డ్రై ఫ్రూట్స్‌కి బదులుగా తక్కువ ధరకు లభించే పల్లీలు తింటే అంతే ప్రయోజనం అంటున్నారు నిపుణులు.**

సరైన మోతాదులో ప్రతినిత్యం పల్లీలు తినటం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని చెబుతున్నారు. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ని కరిగించడంలో పల్లీలు అద్భుతంగా సహాయపడతాయి. గుండె ఆరోగ్యంగా పని చేయడానికి, ముఖ్యంగా గుండె ధమనుల్లో కొవ్వు పేరుకుపోకుండా నిరోధించడంలో పల్లీలు సహాయం చేస్తాయి. ఫలితంగా గుండె పోటు ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

పల్లీలు తినటం వల్ల ట్రిప్టోఫాన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది తరచుగా హ్యాపీ హార్మోన్ అని పిలువబడే సెరోటోనిన్ స్థాయిలను పెంచుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. నిరాశను తగ్గిస్తుంది. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. జింక్ పుష్కలంగా ఉండే వేరుశెనగలు తినటం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వ్యాధిని నివారిస్తుంది.

పల్లీలల్లో విటమిన్ ఈ పుష్కలంగా లభిస్తుంది. దీన్ని వల్ల మెదడు చురుగ్గా ఆరోగ్యంగా



ఉంటుంది. కాబట్టి చిన్నపిల్లలు, పెద్దలు పల్లీలను తినడం వల్ల మెదడును చురుగ్గా ఉంటుంది. గర్భిణులు నిత్యం పల్లీలు తీసుకుంటే అవసరమైన పోషకాలు అందుతాయని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి పల్లీలను ఆహారంలో భాగం చేసుకోండి.

కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, మెడ నొప్పి వంటి సమస్యలతో బాధపడే వారు పల్లీలు తినడం వల్ల ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం, ఎముకలను దృఢంగా తయారు చేస్తాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యల బారిన పడకుండా ఉంటాము. అయితే, పల్లీలు ఆరోగ్యకరమైన ఆహారం కావచ్చు.. కానీ వీటిని అతిగా తీసుకోవడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు .

## ప్రతిరోజూ పరగడుపున

# వేపాకులు తింటే..

## ఈ అద్భుతాలు జరుగుతాయ్..!



**పరగడుపున వేపాకులు తినడం వల్ల లివర్ డీటాక్స్ అవుతుంది. ఆర్థరైటిస్ సమస్య నుంచి విముక్తి పొందేందుకు వేపాకులు చాలా బాగా ఉపయోగపడతాయి. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.వేపాకులు నమిలి తినడం వల్ల శరీరం మెటబోలిజం మెరుగుపడుతుంది. ఆకలి క్రమబద్ధీకరణ అవుతుంది. బరువు నియంత్రణకు దోహదపడుతుంది.**

వేప ఆకుల సారాన్ని ప్రతిరోజూ తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనివల్ల ఎన్నో రకాల అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ఉంటాయి. వేపాకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే వీటిలో యాంటీ మైక్రో బయల్ లక్షణాలు కూడా ఎక్కువ. వివిధ ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తిని ఈ వేపాకుల రసం శరీరానికి అందిస్తుంది.

డయాబెటిస్ రోగులకు వేపాకులు చాలా మంచివి. బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గుతాయి. వేపాకులు తినడం వల్ల గ్యాస్, మలబద్ధకం, బ్లోటింగ్ వంటి సమస్యలు క్రమంగా దూరమవుతాయి. రోజూ పరగడుపున వేపాకులు తినడం వల్ల ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సంక్రమణ వ్యాధుల ముప్పు తొలగిస్తుంది.

వేపాకుల్లో ఉండే పోషకాలతో నాడీ వ్యవస్థ రిలాక్స్ అవుతుంది. మెదడుకు ఉపశమనం కలుగుతుంది. వేపాకులను ప్రతిరోజూ నమలడం వల్ల నోరు పరిశు భ్రంగా మారుతుంది. పరగడుపున వేపాకులు



తినడం వల్ల సెలైవా ఉత్పత్తి పెరుగుతుంది. దాంతో నోట్లో బ్యాక్టీరియా ఉండదు. కేవిటీ సమస్య పోతుంది.

వేపాకుల్లో చేదు సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రక్తంలోని టాక్సిన్స్, మలినాలను బయటకు పంపేందుకు సహాయపడతాయి. రక్తాన్ని శు ద్ధి చేస్తాయి. వేపాకులు తినడం వల్ల శరీరంలోపల ఉండే విష పదార్థాలు శు భ్రమౌతాయి. వేపాకులు తినడం వల్ల కొన్ని రోజుల్లోనే చర్మం నిగారింపు వస్తుంది. పింపుల్స్ సమస్య ఎక్కువగా ఉన్నవారికి ఇది చాలా మంచిది.



# ఈ జ్యూస్ తాగితే బోలెడన్నీ బెనిఫిట్స్.. తెలిస్తే..

బీట్‌రూట్‌లో నైట్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తనాళాలను విశాలం చేసి, రక్తపోటును తగ్గించడానికి సహాయపడతాయి. ఇది గుండె జబ్బులను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బీటాసైనిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, క్యాన్సర్ కణాల పెరుగుదలను తొలగిస్తుంది.

బీట్‌రూట్‌లో ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది చర్మాన్ని మృదువుగా, మెరిసిపోయేలా చేస్తుంది. ఇందులో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. బీట్‌రూట్‌లో ఉండే పోషకాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.

బీట్‌రూట్‌లో బీటైన్ అనే పోషకం ఉంటుంది. ఇది కాలేయం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో



సహాయపడుతుంది. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రక్తహీనత, జీర్ణ సమస్యలు, గుండె జబ్బులు వంటి అనేక ఆరోగ్య సమస్యల నివారణలో సహాయపడుతుంది.


బీట్‌రూట్‌లో నైట్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తనాళాలను వెడల్పు చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. తద్వారా రక్తపోటు తగ్గుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇందులో ఉండే సహజ చక్కెరలు రోజంతా ఉత్సాహంగా ఉంచుతాయి.

బీట్‌రూట్ జ్యూస్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. బీట్‌రూట్‌లో ఐరన్ ఉంటుంది. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడానికి



# లాభాల బాటలో బీఎస్ఎన్ఎల్..

## ల18 ఏళ్ల తర్వాత వరుసగా రెండోసారి..




ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ లాభాల బాటలో కొనసాగుతోంది. మార్చి 31, 2025 తో ముగిసిన నాల్గవ త్రైమాసికంలో రూ. 280 కోట్ల లాభాన్ని నమోదు చేసిందని, ఇది వరుసగా రెండవ త్రైమాసిక లాభాన్ని నమోదు చేసిందని కంపెనీ మంగళవారం తెలిపింది.

ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ట్వీట్ చేశారు.
గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ రూ. 849 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది . '18 సంవత్సరాలలో మొదటిసారిగా, వరుసగా త్రైమాసిక లాభాలు, నికర లాభాలు, నిర్వహణ లాభం మాత్రమే కాదు, సానుకూల మార్జిన్ కూడా కాదు, కానీ 2007 తర్వాత వరుసగా రెండవసారి త్రైమాసిక ప్రాతిపదికన నికర లాభం' అని కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మీడియాతో తెలిపారు.

మూడవ త్రైమాసికంలో కంపెనీ పన్ను తర్వాత రూ. 262 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. వరుసగా లాభాలను నమోదు చేయడంతో 2025 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ నష్టం 2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 5,370 కోట్ల నుండి రూ.2,247 కోట్లకు తగ్గిందని %దీూచీూ% తెలిపింది. 2025 ఆర్థిక

నినాదం మార్కెట్

సంవత్సరానికి %దీూచీూ% నిర్వహణ ఆదాయం 7.8 శాతం పెరిగి రూ. 20,841 కోట్లకు చేరుకుందని బీఎస్ఎన్ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఏ. రాబదర్ట్ జె రవి అన్నారు. ఇది %ఖీ%24లో రూ. 19,330 కోట్లుగా ఉందన్నారు.

క్రమశిక్షణతో కూడిన వ్యయ నియంత్రణ, వేగవంతమైన 4%+/5+% విస్తరణతో బీఎస్ఎన్ఎల్ ఈ వృద్ధి పథాన్ని నిలబెట్టుకోవడంలో, ప్రతి భారతీయుడికి సరసమైన, అధిక-నాణ్యత కనెక్టివిటీని అందించడంలో నమ్మకంగా ఉందని రవి అన్నారు. లాభాలను మా అంతిమ లక్ష్యంగా వెంబడించడం లేదు. ప్రజా సేవలో టెలికాం శ్రేష్ఠతను మేము పునర్నిర్వచించుకుంటాము. మనం నిరంతరం సరైన పనులు చేసినప్పుడు - అద్భుతమైన సేవలను అందించడం వల్ల అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చున్నారు.

# రెండ్రోజుల లాభాలకు బ్రేక్..

## 600 పాయింట్లకు పైగా కోల్పోయిన సెన్సెక్స్




అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల ప్రభావం రెండ్రోజుల లాభాలకు బ్రేక్ వేసింది. హెవీ వెయిట్ షేర్లలో అమ్మకాలతో పాటు ఆటో, ఎఫ్ఎమ్‌సీజీ, ఐటీ రంగాల నష్టాలు సూచీలను కిందకు లాగాయి. ప్రస్తుతం వెలువడుతున్న త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి.

గత రెండు సెషన్లలో భారీగా లాభపడిన దేశీయ సూచీలు కిందకు దిగి వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల ప్రభావం రెండ్రోజుల లాభాలకు బ్రేక్ వేసింది. హెవీ వెయిట్ షేర్లలో అమ్మకాలతో పాటు ఆటో, ఎఫ్ఎమ్‌సీజీ, ఐటీ రంగాల నష్టాలు సూచీలను కిందకు లాగాయి. ప్రస్తుతం వెలువడుతున్న త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ మంగళవారం నష్టాల బాట పట్టాయి

సోమవారం ముగింపు (82, 176)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 150 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. ఒక దశలో 1000 పాయింట్లకు పైగా కోల్పోయి 81, 121 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. చివరకు 624 పాయింట్ల నష్టంతో 81, 551 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 174 పాయింట్ల నష్టంతో 24, 826 వద్ద రోజును ముగించింది. మళ్లీ 25 వేల మార్క్ దిగువకు పడిపోయింది.

సెన్సెక్స్‌లో సుప్రీమ్ ఇండస్ట్రీస్, కంటైనర్ కార్పొరేషన్, జియో ఫైనాన్షియల్స్, టిటాగర్ షేర్లు లాభాల్లో ముగిశాయి. అల్ట్రాటెక్, ఐటీసీ, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బీఎస్ఈ లిమిటెడ్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 87 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 219 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.33గా ఉంది.

# పసిడి ప్రియులకు అలర్ట్..

## తగ్గిన బంగారం, పెరిగిన వెండి



**దేశంలో బంగారం వెండి ధరలు మార్కెట్‌లో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. 24 క్యారెట్ పసిడి ధర సగటున 95 వేల స్థాయి నుంచి తగ్గడం లేదు. ఈ క్రమంలోనే మే 27, 2025న ఉదయం నాటికి బంగారం రేటు స్వల్పంగా తగ్గగా, వెండి ధరలు మాత్రం పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలోనే గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు ఉదయం 6.30 గంటల సమయానికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 400 తగ్గిపోయి రూ. 97,630కి చేరింది. 22 క్యారెట్ పసిడి ధర కూడా 10 గ్రాములకు రూ. 400 తగ్గి రూ. 89,500కి చేరుకుంది. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాముల రూ. 97,780 స్థాయికి చేరగా, 22 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 89,640గా ఉంది.**

ఈ బంగారం ధరల్లో కూడా..

మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో కూడా బంగారం ధరలు రూ. 700 తగ్గి 10 గ్రాములకు రూ. 95,650 వద్ద స్థిరపడ్డాయి. జూన్ 2025 గడువుతో ఉన్న బంగారం ధర రూ. 486 తగ్గి రూ. 95,935కి చేరింది. ఇది 0.5% పతనాన్ని సూచిస్తుంది. ఈ క్రమంలో వ్యాపారంలో బంగారం ధర రూ. 95,507 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. ఈ తగ్గుదలకు కారణం కామెక్స్ బంగారం ధరల్లో బలహీనత, రూపాయి విలువలో అస్థిరత అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన వీపీ రీసెర్చ్ అనలిస్ట్ జతీన్ త్రివేది అన్నారు.

వెండి ధరల్లో పెరుగుదల

బంగారం ధరలు తగ్గినప్పటికీ, వెండి ధరలు మాత్రం స్వల్పంగా పెరగడం విశేషం. ఈ క్రమంలో ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 100 పెరిగి రూ. 1,00,100 మార్కును తాకింది. ఇక హైదరాబాద్, వరంగల్, తిరుపతి, విజయవాడలో కిలో వెండి ధర రూ. 100 పెరిగి రూ.111,100 స్థాయికి చేరుకుంది. ఇదే సమయంలో చెన్నై, కేరళ, భువనేశ్వర్, త్రివేండ్రం ప్రాంతాల్లో వెండి ధరలు రూ.111,100గా ఉన్నాయి. వారణాసి, గోవా, నోయిడా, రాజ్ కోట్, మైసూర్, సూరత్, ముంబై, పాట్నా ప్రాంతాల్లో కేజీ వెండి రేట్లు రూ. 100100గా కలవు. MCXలో వెండి ధరలు రూ. 42 లేదా 0.04% పెరిగి కిలోకు రూ. 98,045 వద్ద ముగిశాయి.

ధరల పతనానికి కారణాలు

బంగారం ధరల తగ్గుదలకు అంతర్జాతీయ మార్కెట్‌లోని కొన్ని అనేక అంశాలు కారణమయ్యాయి. అమెరికా యూరోపియన్ యూనియన్ వస్తువులపై సుంకాల అమలును జూన్ 1 నుంచి జూలై 6 వరకు వాయిదా వేయడంతో ఆయా దేశాల్లో ఉద్రిక్తతలు తాత్కాలికంగా తగ్గాయి. దీంతో బంగారంపై ఆకర్షణ క్రమంగా తగ్గిపోయింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆపిల్ ఇంక్‌కు ఐఫోన్‌లను అమెరికాలో తయారు చేయకపోతే 25% సుంకాలు విధిస్తామని హెచ్చరించడం కూడా మార్కెట్‌లో అనిశ్చితిని పెంచింది. గత వారం బంగారం ధరలు దాదాపు 5% పెరిగాయి. ఇది సుంకాల అనిశ్చితి, అమెరికా ఆందోళనల వల్ల సంభవించింది.

## రామగుండాన్ని సుందరంగా తీర్చి దిద్దడమే నా లక్ష్యం..!

### -ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్



.గోదావరిఖని మే 27 (నినాదం న్యూస్): రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్యమైన అభివృద్ధి పనులను కళ్యాణ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజలతో కొబ్బరికాయ కొట్టించి ప్రారంభించారు. ఎన్టీఆర్ నగర్ నుండి 2 ఇన్ క్లెయిన్ ఎస్ టి పి వరకు అమృత్-2 పథకం కింద 2 కిలోమీటర్ల పొడవైన క్లోజ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.20 కోట్లుఈ కార్యక్రమం కళ్యాణ్ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేయబడింది. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తరువాత వర్షపు నీటి నిల్వలు, డ్రెయినేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ, “రామగుండం నగర అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నాం. ప్రజల సమస్యలపై సత్వర స్పందన, నిర్మాణాత్మక పరిష్కారమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు రామగుండం పట్టణ ప్రగతిలో మరో మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ ఈ రామన్,డి ఈ నాయక్, సంబంధిత మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ



.గోదావరిఖని మే 27 (నినాదం న్యూస్): గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేద రోగులకు, గర్భవతులైన మహిళలకు మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొని సహాయ సహకారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా. రాజు, సూపర్వైజర్ శివ, తాజ్, ఇతర హాస్పిటల్ సిబ్బంది మరియు మక్కాన్ సింగ్ సేవా సమితి సభ్యులు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. సేవా కార్యక్రమాల ద్వారా మానవీయతను ప్రతిబింబించే విధంగా సమాజానికి తోడ్పడతామని ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి



మంథని మే 27 (నినాదం న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. జూన్ 2 నాడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావంలో ప్రముఖ పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమం ఫోరం నాయకుల హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులను గుర్తించడానికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు 20% శాతం కోట కేటాయించాలని, సంస్కృత విభాగంలో ఉద్యోగ కల్పన కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి కి లేఖ రాశారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

### -ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల నాంపల్లి



సుల్తానాబాద్, మే 27 (నినాదం న్యూస్):ప్రభుత్వం పోలీసులు చేస్తున్న అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఆటోయూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల నాంపల్లి అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండలంలోని ఆటో డ్రైవర్లు,ఓనర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, మోస పూరిత వైఖరిని అవలంబించడానికి నిరసిస్తూ హైదరాబాద్లోని ఇంద్ర పార్క్ లో జరిగే ఆటో డ్రైవర్ల ఆకలి కేకలు బహిరంగ స భకు హాజరు కాకుండా పోలీసుల ముందస్తు అ రెస్టు కు భయపడేది లేదని అన్నారు. జిల్లా ఉ పాధ్యక్షులు ఎనగందుల నాంపల్లి తో పాటు శ్రీ నివాస్, దీపక్, హైమద్ తదితరులు ఉన్నారు.

## జవహర్ లాల్ నెహ్రూకి ఘనంగా నివాళులర్పించిన నేతలు



ఖమ్మం,మే 27(నినాదం): భారత తొలి ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు దేశాన్ని ప్రపంచ దేశాలకు తెలియపరిచిన గొప్ప నాయకుడు పండిత్ జీ జవహర్ లాల్ నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ఈ. సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి లు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు. పండిత్జీ గా, చాచా నెహ్రూ గా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత, పండితుడు, చరిత్రకారుడు కూడా. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడు. అని అదేవిధంగా భారత ఆర్థిక రంగానికి అనువుగా సవరించిన రాజ్య ప్రణాళిక, నియంత్రణ విధానానికి నెహ్రూ అధ్యక్షుడిగా ఉన్నారు. నెహ్రూ, భారత ప్రణాళికా సంఘంన్ని నెలకొల్పి, 1951 లో మొదటి పంచ-వర్ష ప్రణాళికను రచించి, అందులో పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులను పొందుపరిచారు. వ్యాపార, ఆదాయ పన్ను పెరుగుదలతో, నెహ్రూ ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో కీలక పరిశ్రమలైన మైనింగ్, విద్యుత్, భారీ పరిశ్రమలు, పౌర సేవలతో ప్రైవేటు రంగాన్ని అదుపులో వుంచే మిశ్రమ ఆర్థిక విధానాన్ని యోచించారు. నెహ్రూ భూ పునఃపంపిణి విధానాన్ని అనుసరించడంతో పాటు నీటిపారుదలకు కాలువలు త్రవ్వించడం, ఆనకట్టలు కట్టించడం, వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలకు ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. కమ్యూనిటీ అభివృద్ధి పథకాలకు దారి తీసే లక్ష్యంతో గ్రామీణ భారత సామర్థ్యాన్ని ఇనుమడించే వివిధ కుటీర పరిశ్రమలను విస్తరింపచేసారు. భారీ ఆనకట్టలను,బహుళార్థ సార్థక ప్రాజెక్ట్ లు (‘నెహ్రూ వీటిని భారత దేశ ఆధునిక దేవాలయాలు’ అనేవారు ) ప్రోత్సహించడం, నీటిపారుదల సౌకర్యాల కల్పన, జలవిద్యుత్ ఉత్పత్తితో పాటు, నెహ్రూ భారతదేశ అణుశక్తి కార్యక్రమాలను కూడా ప్రవేశ పెట్టారు. భారత దేశ బాలలు, యువకులు విద్యను అభ్యసించాలనే తీవ్రమయిన కోరికగల నెహ్రూ, భారతదేశ భవిష్యత్ అభివృద్ధికి అది అత్యవసరమని భావించారు. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్, ది ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మానేజ్మెంట్ వంటి అనేక ఉన్నత విద్యా సంస్థలను ఆయన ప్రభుత్వం నెలకొల్పింది. భారత దేశ బాలలందరికీ నిర్బంధ, ఉచిత ప్రాథమిక విద్య అందించాలనే సంకల్పాన్ని నెహ్రూ తన పంచ-వర్ష ప్రణాళికలలో ప్రతిపాదించారు. దీని కోసం నెహ్రూ మూకుమ్మడి గ్రామ భర్తీ కార్యక్రమాలను, వేలాది పాఠశాలల నిర్మాణాన్ని పర్యవేక్షించారు. అంతేకాక బాలలలో పోషకాహార లోప నివారణకై ఉచిత పాలు, ఆహార సరఫరా ప్రారంభిం చడానికి చొరవ తీసుకున్నారు. వయోజనుల కొరకు, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల వారికోసం, వయోజన విద్యా కేంద్రాలు, వృత్తి, సాంకేతిక విద్యా పాఠశాలలు కూడా నిర్వహించారు. కుల వివక్షను శిక్షార్హమైన నేరంగా పరిగణించుటకూ, స్త్రీల న్యాయపరమైన హక్కుల కోసమూ, సాంఘిక స్వతంత్రతకూ, హిందూ చట్టంలో పలు మార్పులను నెహ్రూ ఆధ్వర్యంలోని భారత పార్లమెంటు చేసింది. షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రజలు ఎదుర్కొంటున్న సాంఘిక అసమానతలను, అననుకూలతలను రూపుమాపడానికి ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థలలో రిజర్వేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసారు. నెహ్రూ లౌకికవాదానికి, మత సామరస్యానికి, ప్రభుత్వంలో అల్ప సంఖ్యాక వర్గాల ప్రాతినిధ్యానికి పూనుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయికుమార్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

# మణుగూరులో పోడు భూముల రాజకీయం

- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకుల సవాల్ పర్వం
- పోడు భూముల ఆక్రమణను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు





.మణుగూరు మే 27 (నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో పోడు భూముల రాజకీయం తారస్థాయికి చేరింది. మండల పరిధిలో కట్టు మల్లారం గ్రామంలో రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో స్థానిక గిరిజనులు పోడు కొట్టి వ్యవసాయ భూములుగా మార్చుకున్నారు. ఆ భూముల విషయంలో గత ప్రభుత్వంలోని ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా సందిగ్ధంలో పడేసింది. అప్పుడు ఫారెస్ట్ అధికారులు అప్పటి స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు పోడు భూములపై సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో వివాదం రాసుకుంది. అదే భూముల్లో మరల గిరిజనులు పోడు భూమినిదున్ని సాగు చేసుకుంటుండగా అటవీశాఖ అధికారులు నిలుపుదల చేశారు. దీంతో స్థానిక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావునిఆశ్రయించారు. ఆయన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి, అటవీ శాఖ అధికారుల మ్యాపులను పరిశీలించారు. అడవి శాఖ అధికారులు వివరణ ప్రకారం గతంలో కేటాయించిన భూముల్లో కాకుండా రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లోకి వచ్చి భూములను చట్ట విరుద్ధంగా సాగు చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. అందుకే ఆక్రమ భూములలో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఎవరిని కూడా సాగు చేసుకో కుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంఘటన స్థలానికి చేరుకొని రేగా కాంతారావు తో వాగ్వాదానికి దిగారు. నువ్వంటే నువ్వు తప్పు చేశావని ఒకరినొకరు నిందించుకుంటూ సవాల్ విసురుకున్నారు. పోడు భూముల వ్యవహారము గత ప్రభుత్వంలోని జరిగిందని మీ ప్రభుత్వమే నిర్లక్ష్యంగా వ్యవహరించి గిరిజనులకు అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధ్వజమెత్తారు. దీంతో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆగ్రహంతో ఊగిపోతూ మీ ఎమ్మెల్యేను రమ్మను అధికారులను రమ్మను రెవెన్యూ అధికారులను రమ్మను సమస్య పరిష్కరించమని సవాల్ విసిరారు. సమస్యను పరిష్కరించలేని కాంగ్రెస్ ప్రభుత్వము మాటలతో స్థానిక గిరిజనులు మోసం చేస్తున్నట్లుగా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పోడు భూముల వ్యవహారము మా ప్రభుత్వంలోని సర్వే చేయడం జరిగిందని ఈ సర్వేలో అప్పటి అధికారులు లోప భూయిష్టంగా చేయటం వలన సమస్య మళ్ళీ తీవ్రతమైంది నీ కాంతారావు పేర్కొన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వము దమ్ముంటే ప్రభుత్వ అధికారులతో మాట్లాడి మీ స్థానిక ఎమ్మెల్యే గిరిజనులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే పోడు భూములను పరిష్కరిస్తే ముక్కు నేలకు రాస్తానని మాజీ ఎమ్మెల్యే కాంతారావు సవాల్ విసిరారు. కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తూ గత ప్రభుత్వం వైఫల్యాలను ఆమోదిస్తూ జరిగిన నష్టాన్ని గిరిజనులకు ఆస్వాదిస్తూ అధికార పార్టీపై లేనిపోని ఆరోపణలు చేయటం సమంజసం కాదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆరోపించారు. దీంతో ఫారెస్ట్ స్థానిక ఉన్నతాధికారులు సంఘటన ప్రదేశంలోకి వచ్చి మ్యాఫ్ ను పరిశీలించి ప్రభుత్వ రికార్డులు ఉన్న దాని ప్రకారమే మీ ముందుకు వెళ్తామని అడ్డొచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ నాయకుల మధ్య మాటల యుద్ధం సవాళ్లు పర్వం కొనసాగింది. దీంతో స్థానిక పోలీసులు సంఘటన స్థలంలో రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాల వారిని శాంతియుతంగా పరిష్కరించుకోమని అక్కడి నుంచి పంపించేశారు.

## కల సాకరమవ్వటంతో ఎమ్మెల్యే వెంకటస్వామికి అభినందనలు



.చెన్నూర్ మే 27 (నినాదం న్యూస్): చెన్నూరు పట్టణంలోని పాత బస్టాండ్ కబ్రిస్తాన్ గోరిల దగ్గర గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్య తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టణ ప్రజలకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చొరవతో తాగునీటి కష్టాలు తీరాయి చెన్నూర్ యువ నాయకులు ఇబ్రహీం షరీఫ్ ఆధ్వర్యంలో బోరు వెయ్యడం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా కానీ నీటి సమస్య పనిని తన సొంత పని లాగా పెట్టుకొని స్వయంగా ఇబ్రహీం షరీఫ్ ఎమ్మెల్యే గారి దగ్గరకి వెళ్లి సమస్యను చెప్పడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వివేక్ ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజల కొరకు బోరు వేసి కష్టాలు తీర్చారాణి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇబ్రహీం షరీఫ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకు వెళ్ళంగానే ఇచ్చిన మాట ప్రకారం వెంటనే స్పందించి బోరు వేయించి నందుకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారికీ ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజులలో పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే వివేక్ కు కాలనీ వాసులు పట్టణ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీం షరీఫ్ జక్రియ భాయ్ సలీం ముంతు జైనుల్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు అప్పగించాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- జూన్ 10లోపు మంత్రి చేతుల మీదుగా ప్రారంభం



.పెద్దపల్లి, మే27(నినాదం న్యూస్): ఎంపిక చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే లబ్ధిదారులకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి,రాంపల్లిలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డు, త్రాగునీటి సరఫరా,విద్యుత్ సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేశామని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేసి ఎంపిక చేసుకున్న లబ్దిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు అప్పగించాలని కలెక్టర్ తెలిపారు. ఎంపిక చేసిన లబ్దిదారులకు ఇంటి తాళాలు అప్పగించి, ఇండ్లు శుభ్రం చేయించాలని,ప్రతి ఒక్కరికి ఓనర్ పేరు మీద విద్యుత్ మీటర్ మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు.జూన్ 10 లోపు మంత్రి సమయం తీసుకుని వారి చేతులమీదుగా లబ్ధిదారుల గృహ ప్రవేశం చేయించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, అధికారులు పాల్గొన్నారు.

## మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు దుస్తులు ఇవ్వాలి



.మంచిర్యాల ప్రతినిధి మే 27(నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు దుస్తులు ఇవ్వాలని ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకలదాసు పేర్కొన్నారు. మంగళవారం ఆసుపత్రి సూపరింటెండ్ హరిశ్చంద్ర రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ కన్స్ట్రక్షన్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మికులకు విధినిర్వహణలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సంవత్సరానికి రెండు జతల (దుస్తులు) బట్టలు ఇవ్వడం లేదని, ఇస్తున్నట్లు రికార్డులు మాత్రం అధికారులకు చూపిస్తున్నారని పేర్కొన్నారు. సదరు కాంట్రాక్టర్ వెంటనే మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు దుస్తులు అందియాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులను శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ అందరికీ సరిపడా దుస్తులు ఇతర సామాగ్రి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు రాయమళ్ళు నరసయ్య, సువర్ణ,లక్ష్మి,పద్మ లు పాల్గొన్నారు.

## నెహ్రూ స్టేడియం అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే, జిఎం



గోదావరిఖని మే 27 (నినాదం న్యూస్): గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం అభివృద్ధి సింథటిక్ ట్రాక్, గ్రౌండ్ ఎక్స్టెన్షన్ పనులపై సింగరేణి జీఎం, ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువతకు క్రీడా ప్రోత్సాహం అందించే దిశగా స్టేడియాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి ప్రాక్టీస్ సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం నిబద్ధంగా పని చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.

## అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడేది బీసీ హక్కుల సాధన సమితి



.నిజామాబాద్ ప్రతినిధి, మే 27 (నినాదం న్యూస్) : అణగారిన వర్గాలైన ఉత్పత్తి కులాల అభ్యున్నతికి పోరాడేది బీసీ హక్కుల సాధన సమితి అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఉద్ఘాటించారు. నిజామాబాద్ లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా మహాసభ బీసీ నాయకులు వై. ఓమయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తరతరాలుగా చేతి వృత్తి దారులు, ఉత్పత్తి కులాల వారు అణచివేతకు గురవుతున్నారని వారి హక్కులను సాధించడం కోసం మడమ తిప్పని పోరాటం చేస్తామని, అందు కొరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో అన్ని మండల కేంద్రాలలో నూతన కమిటీల ఎంపిక చేస్తున్నామని ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీసీ ఉద్యమాలలో భాగంగా బీసీ హక్కుల సాధన సమితిని బలోపేతం చేసి మా హక్కుల సాధన కై ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన తెలిపారు. గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్ కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉన్న బీసీ ఉద్యమాలు ఐక్య చేసి బీసీ జేఏసి నిర్మాణమే తమ ముందున్న లక్ష్యం అని ఇవాళ దేశవ్యాప్తంగా బీసీలు ఐక్యమవుతున్నారని గతంతోపోల్చుకుంటే ఇది ఎంతో మార్పు అని ఇది హర్షించ తగ్గ పరిణామమన్నారు.

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న వ్యక్తి పై కేసు



భీమదేవరపల్లి మే 27 (నినాదం న్యూస్):
హనుమకొండ జిల్లా భీమదేవపల్లి మండలం లోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలం లోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన ఎలగందుల కృష్ణమూర్తి కిరాణా షాపు లో 12,500 రూపాయల విలువ గల పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇకపై ప్రభుత్వం నిషేధించబడిన పొగ ఉత్పత్తులను అమ్మినా లేదా సరఫరా చేసిన వారిపై చట్టరిత్యా చర్యలు తప్పవని ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## అల్లనేరేడు చెట్టు ఎక్కి ప్రాణాలు కోల్పోయిన యువకుడు

### -అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కనాజీగూడలో ఘటన



అల్వాల్, మే 27 (నినాదం న్యూస్):
అల్లనేరేడు పండ్ల కోసం చెట్టెక్కి పండ్లు కోస్తుండగా అకస్మాత్తుగా కాలు జారి కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అల్వాల్ పట్టణ పరిధిలోని కణజిగూడ ప్రాంతంలో అల్లనేరేడు పండ్ల కోసం గుర్తుతెలియని యువకుడు చెట్టు పైకి ఎక్కి పండ్లు కోస్తుండగా ఆకస్మాత్తుగా కాలుజారి కిందపడ్డాడు. స్థానికుల సమాచారంతోఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు యువకుడ్ని పరిశీలించగా అప్పటికే మృతి చెంది నట్లుగా గమనించారు. మృతి దృహాన్ని ఉంది మార్చరికి తరలించారు. చనిపోయిన వ్యక్తి కోసం ఎవరు రాకపోవడంతో గుర్తు తెలియని వృత్తిదేహంగా వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నార

## కరెంట్ షాక్‌తో మహిళ మృతి



కీసర ప్రతినిధి, మే 27, (నినాదం న్యూస్):
మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధిలో మహిళ విద్యుత్ షాక్ కి గురై మృతి చెందడం జరిగింది. కీసర పోలీస్ స్టేషన్ సీఐ కాస్పరాజ్ శ్రీనివాస్ వివరాల ప్రకారం... శనివారం రాత్రి నాగారం బాపురెడ్డి కాలనీలో నివసించే సురేష్ తన భార్య మౌనిక, కొడుకు శ్రీమాన్షుతో బైక్ పై వెళ్తుండగా ఈదురు గాలులకు కరెంటు తీగ తెగి మౌనిక మీద పడింది. కరెంటు షాక్ కు తీవ్రంగా గాయపడిన మౌనిక చికిత్స పొందుతూ మరణించిందని తెలిపారు.

## అన్నదానం మహాదానం అది కోటిజన్మల పుణ్యఫలం

### -బాలాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్

.జవహర్ నగర్ మే 27 ( నినాదం న్యూస్): అమావాస్య రోజున అన్నదానం చేయడం ద్వారా కోటి జన్మల పుణ్యఫలం దక్కుతుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బాలాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం అమావాస్యను పురస్కరించుకొని నోబుల్ పాఠశాల సమీపంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణలో బాలాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. బాటసారులకు కాలనీవాసులకు దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రతినెల అమావాస్య రోజున అన్నదానం వడ్డించే ప్రతి భోజనం ప్రార్థన ప్రేమ సమర్పణ దైవిక సంబంధానికి వారధి అని అందరం కలిసి అన్నదానం ప్రాముఖ్యత గురించి అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని గౌరవిద్దాం మని ఈ పవిత్ర కార్యానికి అందరికీ నిజమైన పరివర్తన కలిగించే అనుభూతి ని అందజేయాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యనిర్వాహక అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ గుప్త, పోలాస కిరణ్ కుమార్, బాల మహేష్ గుప్తా, పెద్ది మురళి గుప్తా, మూల సోమయ్య గౌడ్ , చాగంటి వెంకటేష్, కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొని అన్నప్రసాద వితరణ చేపట్టారు.

## నేటి తరం యువతకు ఆదర్శం రమేష్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- కంటి చూపు లేకపోయినా డిగ్రీ ఉత్తీర్ణత కంప్యూటర్ కోర్సులు పూర్తి
- దివ్యాంగుడి కోటాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లుతోపాటు
- పెన్షన్ అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు మే 27 (నినాదం న్యూస్) :** కంటి చూపు లేకపోయినా.. అనుకున్న లక్ష్యాన్ని సాధించడమే ధ్యేయంగా.. మొక్కవోని దీక్షతో గ్రాడ్యుయేషన్ తో పాటు మూడు కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసిన దివ్యాంగుడు రమేష్ జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పట్టణానికి చెందిన రమేష్ తొమ్మిదవ తరగతి చదివే సమయంలో కంటి చూపు కోల్పోయాడు. ఉన్నది చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న లక్ష్యం నీరుగారిపోవడంతో తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. ఈ నేపథ్యంలో స్థానిక రైల్వే ఉద్యోగి.. మైత్రి క్రికెట్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి రమేష్ పరిస్థితిని తెలుసుకొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో వెన్నంటి నిలిచారు. పదవ తరగతితో పాటు పటాన్ పట్టణంలోని డాక్టర్ అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాలలో ఓపెన్ డిగ్రీ చదివేల ప్రోత్సహించి.. ఉత్తీర్ణత అయ్యేలా సహకరించారు. రైల్వే డిపార్ట్మెంట్లోని అంద ఉద్యోగుల సహకారంతో వివిధ కంప్యూటర్ కోర్సులు పూర్తిచేసేలా కృషి చేశారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో.. దివ్యాంగుల కోటాలో. ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు.. ప్రభుత్వ పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు రమేష్. తన ఉన్నతికి వెన్నంటి నిలుస్తూ సంపూర్ణ సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. జీవితంలో ఒక లక్ష్యం నిర్దేశించుకోవడం అంటే, మనం సాధించాలనుకున్నది ఏమిటో స్పష్టంగా తెలుసుకోవడమణి.. ఈ అంశంలో రమేష్ కంటి చూపు లేకపోయినా లక్ష్యాన్ని నిర్దేశించుకుని అకుంఠిత దీక్షతో పూర్తి చేశారని అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించేలా శిక్షణ ఇప్పించడంతోపాటు.. తాత్కాలికంగా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రమేష్ విజయంలో శిక్షకుడిగా సహకారమందించిన మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డిని అభినందించారు.

## నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ
- 7.30 కోట్లతో మినీ ట్యాంక్ బండగా రామాంజనేయ కుంట, చెరువుల మరమ్మతుల పరిశీలన





**దమ్మపేట, మే 27(నినాదం న్యూస్):** మండలంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం పర్యటించారు. ఈ క్రమంలో లంకాలపల్లి గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువపై నిర్మించనున్న పనులకు శంకుస్థాపన చేశారు. త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తిచేయాలని దీని ద్వారా స్థానిక రైతులు రాకపోకలకు, పంట రవాణాకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని పేరంటాల చెరువును పరిశీలించి అక్కడ జరుగుతున్న మరమ్మత్తులను గురించి అధికారులతో కలిసి సమీక్షించారు. చెరువు మరమ్మత్తులు త్వరగా పూర్తయితే నిలువ సామర్థ్యం పెరుగుతుందని, అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకొని అలుగు కాలువలను అదృష్టంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలోనే కోమాల చెరువు అలుగు కాలువ మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ రైతుల సంక్షేమం కోసమేనని, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పన వ్యవసాయానికి సమృద్ధిగా నీరు అందించడం, పంట పొలాలకు రహదారుల సౌకర్యం వంటి ఉపయోగకర పనులు నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు.

**మినీ ట్యాంక్ బండగా రామాంజనేయకుంట...**

అనంతరం మీడియాతో మాట్లాడుతూ మండల కేంద్రాన్ని అభివృద్ధి బాటలో ముందు ఉంచుతానని, త్వరలోనే మండలంలో 7.30 కోట్లతో రామాంజనేయకుంటను మినీ ట్యాంక్ బండగా మార్చునున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావు గంగాధర్ రావు, కక్కిరాల రమేష్, చిన్నంశెట్టి యుగంధర్, వాసం శ్రీనివాసరావు, దిశా కమిటీ సభ్యురాలు సొంగ ఏసుమని, సోయం ప్రసాద్, పగడాల రాంబాబు, చిన్నంశెట్టి చిట్టిబాబు, పర్వాతనేని ప్రసాద్, కొయ్యల అచ్యుతరావు, సాయిల నర్సీ, రొయ్యల కుమార్, ఇరిగేషన్ డీఈ కృష్ణ, ఏఈ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వడ్లు వర్షానికి తడవకుండా జాగ్రత్తలు తీసుకోండి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**

**వనపర్తి ప్రతినిధి, మే 27(నినాదం న్యూస్) :** కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లు వర్షానికి తడిచిపోకుండా జాగ్రతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాల్ పేట మండలం లోని ఏదుట్ల గ్రామ ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.అకస్మాత్తుగా వర్షాలు పడుతున్నందున కొనుగోలు కేంద్రంలో వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్ లు కప్పి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తేమ శాతం సరిపోయిన వడ్లు త్వరగా తూకం చేసి లారీల్లో ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లారీలు ఎక్కువగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, హమాలీల సంఖ్య పెంచి ధాన్యం త్వరగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. మండలంలో ఇంకా వరి కోతలు జరుగుతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ గోపాల్ పేట మండలంలోని ఆధునిక వ్యవసాయ గోదాములను సందర్శించారు. ధాన్యాన్ని త్వరగా తరలించడం, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో మాట్లాడి జాప్యం లేకుండా చూడాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, గోపాల్ పేట తహసిల్దార్ పాండు నాయక్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

## బీసీ విద్యార్థులు ఉపకార వేతనాల కై దరఖాస్తులను సమర్పించాలి

**- జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి**

**ఖమ్మం, మే27(నినాదం):** 2024-25 సంవత్సరంలో ప్రభుత్వ ఎయిడెడ్ స్కూల్స్ నందు చదువుతున్న 9వ, 10వ తరగతి బీసీ విద్యార్థులు ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులను సమర్పించాలని జిల్లా బీసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా యాభై వేలు, పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు మించి ఉండకూడదని, మీసేవ ద్వారా తహసిల్దార్ చే జారీ చేయబడిన ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బీసీ కుల ధృవీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్ కాపీ లతో విద్యార్థులు ఆన్ లైన్ లో వెబ్ సైట్ http:// telananaepass.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు తమ ఆన్ లైన్ దరఖాస్తు ప్రింట్ తీసుకొని, జిరాక్స్ సర్టిఫికెట్లను జతపరిచి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా బిసి సంక్షేమ అధికారి కార్యాలయం కార్యాలయం, రెండవ అంతస్తు, రూమ్ నెంబర్ ఎస్-30, వెంకటాయపాలెం నందు సమర్పించాలని బీసి సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



NINADAM CINEMA

## ఛాంబర్ ద్వారానే టిక్కెట్ల పెంపు అభ్యర్థనలు

- నా సినిమా అయినా సరే.. వ్యక్తిగతంగా రావద్దు
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



థియేటర్ల మూసివేత అంశంపై పెద్ద రగడ జరుగుతోంది. ఇప్పటికే ఈ అంశంపై పవన్ కళ్యాణ్ సీరియస్ గా స్పందించారు. దానిపై ఇప్పటికే అల్లు అరవింద్, దిల్ రాజు కూడా తమకు సంబంధం లేదని క్లారిటీ- ఇచ్చుకున్నారు. పవన్ కళ్యాణ్ కే మద్దతు పలికారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ మరోసారి ఘాటు-గా స్పందించారు. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తాజాగా పవన్ కళ్యాణ్ తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కీలక విషయాలను చర్చించారు. అనంతరం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు, వ్యాఖ్యలు చేశారు. ఇక నుంచి సినిమా టికెట్ల ధరల పెంపుకోసం వ్యక్తిగతం రావొద్దని తేల్చి చెప్పారు. 'నా సినిమా టికెట్ ధరల పెంపుకోసం అయినా సరే ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలి. ఇక నుంచి ఎవరూ వ్యక్తిగతంగా రావొద్దు. అలా వస్తేనే సినిమా ఇండస్ట్రీలో ఐక్యత పెరుగుతుంది. హరిహరి వీరమల్లు సినిమాకు అయినా సరే నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలి. మండలి ద్వారానే వచ్చి అర్జీ పెట్టి సంప్రదింపులు జరపాలి. అంతే గానీ తనమన అనే బేధాలు పాటించొద్దు. ఇక నుంచి ఫిల్మ్ ఇండస్ట్రీలో మనకు అందరూ సమా నమే. నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర మండలి ద్వారా వస్తేనే అందరికీ సమాన న్యాయం జరుగుతుంది. ఇందులో ఎలాంటి తారతమ్యాలు లేవు. అందరూ మనకు సమానమే. ఇప్పటి వరకు ఎవరికి ఎలాంటి బేధాలు మేము చూపించలేదు. కాబట్టి ప్రభుత్వంతో అందరూ అలాగే బిహేవ్ చేస్తే బెటర్. టికెట్ల ధరల పెంపుపై కూడా పునరాలోచనలు చేస్తాం. ఎలా పడితే అలా పెంచకుండా నిర్దిష్ట స్థాయిలోనే ధరలు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తాం అని పవన్ కళ్యాణ్ తెలిపారు.



## ఇలాంటి ట్రోల్స్ నా విజయాన్ని ఆపలేవు

**- నెటిజన్లకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన ఊర్వశి..**

ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బాలీవుడ్ సినీ తారలు స్పెషల్ దుస్తులు ధరించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. అయితే ఈ వేడుకల్లో బాలయ్య బ్యూటీ ఊర్వశి రౌటేలా కూడా పాల్గొని సందడి చేసింది. ఇక ఆమె ఇందులో మెట్లపై నిల్చొని ఫొటోలకు పోజులిచ్చింది. ఇక ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఊర్వశి కేన్స్ వేడుకల్లో పాల్గొన్న వారికి ఇబ్బంది కలిగించిందని దారుణంగా ట్రోల్స్ చేస్తున్నారు. కామన్ సెన్స్ ఉపయోగించకుండా అక్కడ ఫొటోలు దిగడం అవసరమా అని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా, ఈ విషయంపై ఊర్వశి క్లారిటీ ఇస్తూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ సంచలన పోస్ట్ పెట్టింది. "నెటిజన్లు కొంతమంది నేను మెట్లపై దారిని బ్లాక్ చేశానంటూ తప్పుగా ప్రచారం చేస్తున్నారు. అక్కడ ఫొటోలు దిగడానికి నేను అనుమతి తీసుకున్నాను. కేన్స్ వేడకలో ప్రతి నియమాన్ని పాటించాను. ఎంతో గౌరవంగా ఆ వేడుకలకు హాజరయ్యాను. ఈ విమర్శలకు ప్రధాన కారణం అసూయ మాత్రమే. ఇలాంటి ట్రోల్స్‌ను నేను పట్టించుకోను. ఇలాంటివి నా విజయాన్ని ఆపలేవు. మీరు నన్ను ఎంత ట్రోల్ చేసినా ఇతరుల లాగా డబ్బులు చెల్లించను. నేను ఐశ్వర్య రాయ్ అవ్వడానికి ప్రయత్నిస్తున్నాఅనుకుంటున్నారా. ఒకరిలా ఉండటానికి నేను ఇండస్ట్రీకి రాలేదు. కేన్స్ నన్ను కలిసిపోవడానికి ఆహ్వానించలేదు.




## ఈ పోస్ట్‌ను లైక్ చేసిన వాళ్లు ఒక శుభవార్త వింటారు

నీతోడు కావాలి అనే తెలుగు సినిమా ద్వారా టాలీవుడ్ సినీ పరిశ్రమకు ఎంట్రీ ఇచ్చింది హీరోయిన్ చార్మీ కౌర్. తొలిసారిగా తను నటించిన ఈ మూవీ బాక్సాఫీసు వద్ద అంతగా విజయం సాధించలేదు. కానీ వెంటనే కాదల్ కిసు కిసు అనే తమిళ సినిమాలో నటించే అవకాశం వచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టడంతో ఈ బ్యూటీకి వరుస అవకాశాలు లభించాయి. దర్శకుడు కృష్ణవంశీ తన శ్రీ ఆంజనేయం చిత్రం ద్వారా ఛార్మిని తెలుగు తెరకు తిరిగి పరిచయం చేశాడు. తర్వాత నీకే మనసిచ్చానులో నటించి ప్రేక్షకుల్ని మెప్పించింది. పలు సినిమాలు పరాజయం పొందినప్పటికీ ఛార్మికి తెలుగులో మంచి గుర్తింపు లభించింది. చార్మీ కౌర్ పుట్టుకతో పంజాబీ అయినప్పటికీ బొద్దుగా, అచ్చ తెలుగు పిల్లలాగా ఉండటం వల్ల అప్పటి నుండి ఆమెకు తెలుగులో విరివిగా అవకాశాలు వచ్చిపడ్డాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటూ అనతి కాలంలోనే ఆమె తెలుగులో అగ్ర నాయికగా ఎదిగింది. 2007 డిసెంబరులో విడుదలయిన మంత్ర ఊహించని విజయం సాధించి తెలుగు కథానాయికలలో ఛార్మికి ప్రత్యేక స్థానం కట్టబెట్టింది. సస్పెన్స్, హారర్ ప్రధానాంశాలుగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఛార్మి నటనకు ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అయితే ఈ బ్యూటీ తాజాగా సోషల్ మీడియాలో ఓ క్రేజీ పోస్ట్ పెట్టింది. క్యూట్ పిక్స్ పంచుకుని...""ఈ పోస్ట్‌ను లైక్ చేసిన వాళ్లు త్వరలోనే ఒక శుభవార్త వింటారు" అనే క్యాప్షన్ రాసుకొచ్చింది. ఈ పోస్ట్ వీక్షించిన నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తున్నారు.


## కన్నప్ప హార్డ్ డిస్క్ చోరీ : అందులోనే ప్రభాస్ యాక్షన్ సీన్లు

మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న 'కన్నప్ప' సినిమాకు సంబంధించి ఓ కీలక పరిణామం చోటు-చేసుకున్న విషయం తెలిసిందే. కన్నప్ప చిత్రానికి సంబంధించిన ముఖ్యమైన దృశ్యాలు, డేటా ఉన్న హార్డ్ డ్రైవ్ మాయం అయినట్లు చిత్రబృందం తాజాగా వెల్లడించింది. ఇప్పటికే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీపై నిర్మాణ సంస్థ నమ్మక ద్రోహం కేసు కూడా నమోదు చేసింది. సినిమా ఎగ్జిక్యూటివ్ నిర్మాత రెడ్డి విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలావుంటే మిస్ అయిన హార్డ్ డిస్క్‌కి సంబంధించి కీలక సమాచారం బయటపడింది. ఈ హార్డ్ డిస్క్‌లో సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ యాక్షన్ సీన్లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. దీనిపై చిత్రబృందం ఇప్పటివరకు ఎటు-వంటి అధికారిక ప్రకటన చేయలేదు. 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ దాదాపు 30 నిమిషాల పాటు- కనిపించనున్నారని మంచు విష్ణు ఇటీ-వల వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్ 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారని, సినిమా కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది.



## పుష్ప పాత్రను మిస్ చేసుకున్నా: నారా రోహిత్

నారా రోహిత్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామమూర్తి నాయుడు కుమారుడైన రోహిత్ సినిమాల మీద ఆసక్తితో ఎప్పుడో బాణం అనే సినిమాతో హీరోగా లాంచ్ అయ్యాడు. ఆ తర్వాత చేసిన సోలో ఇలాంటి సినిమా ఆయనకు మంచి హిట్ వచ్చింది. ఆ తర్వాత చేస్తున్న సినిమాలన్నీ వైవిధ్యంగా ఉన్నా ఎందుకో హిట్స్ అందుకోలేకపోయాడు. అయితే ఆయన తాజాగా భైరవం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో ఆయన మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. మే 30వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో నారా రోహిత్ మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా అనేక విషయాలు పంచుకున్న ఆయన తాను పుష్ప లాంటి సినిమాను మిస్ చేసుకున్నట్లు- వెల్లడించాడు. తనను పుష్ప సినిమాలోని ఫహద్ ఫాజిల్ క్యారెక్టర్ కోసం ముందు అడిగారని, అయితే మాటలు జరుగుతున్న సమయంలోనే ఆ సినిమాను పాన్ ఇండియా సినిమాగా చేయాలని భావించి ఆ సమయంలో ఫహద్ ఫాజిల్‌ను సంప్రదించారని చెప్పుకొచ్చాడు. ఇక భైరవం సినిమా బాగా కుదిరిందని, తమిళంలో శశి కుమార్ చేసిన పాత్ర తాను ఇక్కడ పోషించానని చెప్పుకొచ్చాడు. కచ్చితంగా భైరవం హిట్ అవుతుందని నమ్మకం ఆయన వ్యక్తం చేశాడు. నెల రోజుల్లో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు వెల్లడించాడు.




s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741